5 ఏళ్లలో రూ.2.71 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలు డీబీటీ ద్వారా పేదలకు పంపిణీ
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..
ఇది పేదల పార్టీ... బడుగులతో దోస్తీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

5 ఏళ్లలో రూ.2.71 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలు డీబీటీ ద్వారా పేదలకు పంపిణీ
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..
ఇది పేదల పార్టీ... బడుగులతో దోస్తీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 101 పేజీలు: 8+8 వెల: 6.50


# పేదల నోటికాడ ముద్ద లాగేసినోడు రేపు పేదలకు మేలుచేస్తాడంటే నమ్ముదామా?

## పేదలకు అందుతున్న పథకాలను నిస్సిగ్గుగా అడ్డుకున్న చంద్రబాబుకు రేపు పొరపాటున ఓటు వేస్తే..? ఇంకెంత అరాచకం సృష్టిస్తాడో..

### అవ్వాతాతల ఉసురు పోసుకున్న బాబు
66.34 లక్షల మంది
అవ్వాతాతలకు ఒకటో తేదీనే ఠంచనుగా అందే పింఛను అందకుండా వాళ్ల ఉసురు తీసిన దుర్మార్గం చంద్రబాబుది

### రైతు ద్రోహి బాబు
34.41 లక్షల మంది
రైతులకు క్రమం తప్పకుండా ఇస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ పథకాన్ని అడ్డుకున్న రైతు ద్రోహి చంద్రబాబు

### విద్యార్థులనూ వదలని బాబు
9.44 లక్షల మంది
విద్యార్థులకు విద్యా దీవెనను అందకుండా అడ్డుకున్న నీచం చంద్రబాబుది

### అక్కచెల్లెమ్మలకు కూటమి ద్రోహం
78.94 లక్షల మందికి
వైయస్సార్ ఆసరా
4.95 లక్షల మందికి
వైయస్సార్ ఈబీసీ నేస్తం
31 లక్షల మందికి
వైయస్సార్ చేయూత
పథకాలు అందకుండా అడ్డుకున్న రాక్షసత్వం చంద్రబాబుది

### వాలంటీర్లకూ వెన్నుపోటు
5 కోట్ల మంది
సామాన్యులకు నిస్వార్థంగా, అవినీతికి తావులేకుండా ఇంటింటికీ వెళ్లి అందిస్తున్న వాలంటీర్ల సేవలను అడ్డుకున్న దుర్మార్గం చంద్రబాబుది



### పేదలకు ఇంగ్లీష్ మీడియం వద్దన్న బాబు
84 లక్షల మంది
పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం చదువులు వద్దని కోర్టుకెక్కి అడ్డుకున్న పాపం చంద్రబాబుది

### ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామనే వారితో దోస్తీ
30 లక్షల మంది
పేదరికం ప్రాతిపదికన ముస్లింలకు అందుతున్న 4% రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తున్నవారితో జతకట్టిన బాబు

### దళితులూ దూరం దూరం... ఇదీ బాబు నైజం
అమరావతిలో పేదలు, దళితులకు ఇళ్ల పట్టాలిస్తుంటే కోర్టుకెళ్లి అడ్డుకున్న కులదురహంకారం చంద్రబాబుది

ఇంతమందికి ద్రోహం చేసి రేపు అన్నీ ఉచితంగా ఇస్తానంటున్న ఆల్‌ఫ్రీ బాబు అబద్ధాలను నమ్మేద్దామా?

## మనకెందుకీ మోసాల బాబు... మనకెందుకీ దుర్మార్గ కూటమి

# చెప్పాడంటే.. చేస్తాడంతే...
# జగనన్నకే మన ఓటు

ADVT ISSUED BY YSR CONGRESS PARTY

# నేటి నుంచి హిందూపురం ప్యాసింజర్ దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మే 10 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా హిందూపురం నుంచి గుంతకల్లు వెళ్లే పాసింజర్ రైలును దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు రైల్వే స్టేషన్ యార్డ్‌లో రైలు మార్గం సాంకేతిక పనులను చేపట్టినందున హిందూపురం నుంచి

గుంతకల్లు వెళ్లే నెంబర్ 07694 డెమోప్రత్యేక పాసింజర్ రైలును నేటి నుంచి ఈ నెల 23 వరకు ఖాదర్ పేట్, ఇమామ్ పురం, వెంకటాంపల్లి, గూళ్లపాలేం, హనుమాన్ సర్కిల్‌ల మీదుగా మళ్లించా మన్నారు.

# భీమవరం అమిత్‌షా పర్యటన రద్దు

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి కీలక నేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన రద్దయింది. నిజానికి నేడు అమిత్‌షా భీమవరం రావాల్సి ఉంది. ఆయన మహా కూటమిలో ప్రసంగించాల్సి ఉంది. నర్సా పురం పార్లమెంటు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి వర్మకు అనుకూలరీతిలోను. కైకలూరులో అసెంబ్లీ సిగ్మెంట్ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, భీమవరం జనసేన అభ్యర్థి అంజిబాబు, ఉండి టీడీపీ అభ్యర్థి రామకష్ణంరాజులు టీడీపీ అభ్యర్థుల గురించి అమిత్‌షా బహిరంగ సభలో ఆయన మాట్లాడి, వారి విజయానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తారని కూటమి అభ్యర్థులు భావించారు. అయితే చివరి క్షణంలో వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఇతర కారణాలతో ఆయన పర్యటన రద్దయింది. ఉభయగోదావరి జిల్లాలో కూటమికి అమిత్‌షా ప్రసంగాలు జోష్ ఇస్తారనే ఆశపడ్డ కూటమి కార్యకర్తలకు ఆయన పర్యటన రద్దు కావడం నిరాశను మిగిల్చింది.

# పిఎస్ఎల్‌వి రాకెట్ తయారీలో సరికొత్త ఇంజన్ పరీక్ష విజయవంతం



**శ్రీహరికోట (తడ), మే 10 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు తమకు ఎంతో కలిసి వచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో సరికొత్త ఇంజన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. నాలుగు దశల ఈ రాకెట్ నాలుగో దశలో ఇంజన్‌ను ప్రస్తుతం రూపొందించారు. ఇంతవరకు ఉన్న సాంప్రదాయ విధానంలో కాకుండా ఇప్పుడు సంకలన (ఆడిటివ్) విధానంతో ఇంజన్ తయారు చేసి దానికి సంబంధించిన భూస్థిర పరీక్షను కూడా నిర్వహించారు. ఇస్రో ప్రధాన కేంద్రాలలో ఒకటైన తిరువనంతపురంలోని ఎల్‌పిఎస్‌సి కేంద్రంలో ఈ కొత్త విధానాన్ని రూపొందించి నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మహేంద్రగిరిలోని ఐపిఆర్‌సి కేంద్రంలో దీనికి సంబంధించిన పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఇంజన్‌ను 665 సెకన్ల పాటు మండించి పరీక్షించినట్లు ఇస్రో ప్రకటించింది. ఈ సరికొత్త విధానం వల్ల ఇంజన్‌లోని బరువు మరియు తయారీ విధానం కూడా సులభతరం అవుతుందని చెప్తున్నారు. ఈ సరికొత్త ఇంజన్‌ను త్వరలోనే పిఎస్ఎల్‌వి రాకెట్లలో వినియోగించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. శ్రీహరికోట నుంచి ఇప్పటికి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఎన్నో ప్రయోగాలు విజయవంతం కావడం కాకుండా స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తూ కమర్షియల్ లాభాలను కూడా ఇస్రో ఆర్జించింది. ఎప్పటికప్పుడు రాకెట్ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేసుకుంటూ ఈ సిరీస్‌ను విజయ అశ్వంగా ఇస్రో ముందుకు దూసుకుపోతోంది.



# ప్రజలను మోసగించడంలో జగన్, చంద్రబాబు ఒక్కటే

## - సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలను నమ్మించి మోసగించడంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, విపక్షనేత చంద్రబాబు ఒక్కటేనని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీరాఘవులు విమర్శించారు. ఏపీలో ఇండియా కూటమి ప్రచారంలో ఉన్న బివి రాఘవులు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి జగన్ చేసిన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు జగనే కారణమన్నారు. ఆయన సహకారంతోనే ప్రైవేటీకరణ ప్రారంభమ యిందన్నారు. స్టీల్ ప్లాంట్‌ను రక్షిస్తానని జగన్ చెప్పడం, ప్లాంట్ కార్మికులను ప్రజలను ఎగతాళి చేయడమేనన్నారు. రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగుల ఉద్యమాన్ని జగన్ కిరాతకం అణచివేసారన్నారు. ఉద్యమాలు చేస్తున్న వారిని హౌస్ అరెస్ట్ చేయడం, జైలుకు పంపడం వంటివి చేసారని రాఘవులు మండిపడ్డారు. కపట నాటకాలు ఆడుతున్న జగన్‌ను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమయిందని చెప్పారు. గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటా అమ్మి, అదానికి అప్పజెప్పింది జగన్ కాదా ? అని ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో అదానీ ఆస్తులు రూ.60వేలు నుంచి రూ.16లక్షల కోట్లుకు పెరిగాయన్నారు. ఇదంతా ప్రజలను కొల్లగొట్టి సంపాదించిందునని ఆరోపించారు. చంద్రబాబు మోడీతో జతగట్టి ప్రజలను మోసం చేసారన్నారు, మోడీ నిరంకుశ పాలన ఎన్నికల తరువాత అంతమవుతుందన్నారు.

# వైభవంగా సింహాచలేశుని చందనోత్సవం

## భారీగా తరలివచ్చిన భక్తులు - ఫలించిన అధికారుల వ్యూహం

**విశాఖపట్నం,మే 10 ప్రభాతవార్త** భక్తులంతా వేయికళ్లతో ఎదురుచేసిన సింహాద్రి అప్పన్న స్వామి నిజరూప దర్శినం సాక్షాత్కామైంది. వైశాఖ శుద్ధ తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని సిహాచలంలో చందనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేకువజామున ఒంటి గంటకు సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి విగ్రహం పై ఉన్న చందనాన్ని తొలగించి నిజరూపంలోకి తీసుకొచ్చారు. అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు తొలి దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత వేకువజామున 2.30 గంటల నుంచి సాధారణ భక్తుల ప్రగఢ విశ్వాసం వేకువజాము నుంచే సింహగిరిపై భక్తులు బారులు తీరారు. గోవిందనామాలతో సింహచల పుణ్యక్షేత్రం మారుమోగిపోయింది. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున మాట్లాడుతూ సాంప్రదాయంగా స్వామివారి చందనోత్సవం



అనంతరం ముందుగా తొలి దర్శనం కూడా అశోక్‌గజపతిరోజు ఆయన కుటుంబం స్వామివారి దర్శినం చేసుకున్నారు. అనంతరం భక్తులకు దర్శినం ఎర్పాటు చేసారు. ఎక్కడా కూడా ఎటువంటి అఘాంగిక సంఘటనలు జరగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. కొండ క్రిందనుండి భక్తులు కొండపైకి వెళ్ళేందుకు అధికారులు 90 బస్సులు ఏర్పాట్లు చేసి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఎండ బారిన పడకుండా షామినాలు , మజ్జిగ, మంచినీరు ఏర్పాట్లు చేయగా స్వచ్ఛంద సంస్థలు ప్రసాదములు కూడా పంచిపెట్టారు. రెండు వందలకు పైగా సీసీ కెమెరాల్లో మొత్తం ఉత్సవం పర్యవేక్షణ చేశారు కలెక్టర్, జీవిఎంసీ కమిషనర్, పోలీసుకమిషనర్ లు ఉత్సవాన్ని దగ్గరుండి ఉత్సవాన్ని పర్యవేక్షించారు. దేవాదాయ అదనపు కమిషనర్ రామచంద్ర మోహన్ ,దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి క్షేత్రస్థాయిలో క్యూలలో తిరిగి సిబ్బందిని సమాయత్తం చేయసారు. ముందుగా ప్రకటించిన విధంగానే మహా ద్వారమార్గాన్ని నియంత్రించడంలో అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించింది. దీంతో క్యూలో వచ్చ భక్తులకు ఇబ్బందిలేకుండా సౌకర్యవంతంగా దర్శనం జరిగింది.

# కుప్పం,మంగళగిరిలను అడ్డగోలుగా దోచుకున్న జగన్

## - మంగళగిరి నియోజకవర్గ రచ్చబండ సభలో లోకేష్

**మంగళగిరి,మే 10,ప్రభాతవార్త :** ఇసుక, మద్యం గంజాయి ద్వారా అడ్డగోలుగా దోచుకున్న జగన్ కుప్పం, మంగళగిరి నియోజకవర్గాలకు రూ.300కోట్ల చొప్పున దోపిడి సొమ్ము పంపించారని యువనేత నారా లోకేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరులో జరిగిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ ఈ రెండు నియోజకవర్గాల్లో ఓటుకు రూ.10వేలు ఇవ్వాలని నిర్ణయించారని సమాచారం ఉంది. గత ఐదేళ్ళుగా ఒక్కో



ఓటరు వద్దనుంచి జగన్ లక్షరూపాయాలు దోచుకున్న జగన్....ఇప్పుడు ఖర్చుచేస్తుంది పదోవంతే, ఆ డబ్బు మీదే..తీసుకొని ఓటుమాత్రం నిరంతరం ప్రజలకోసం శ్రమిస్తున్న తమకు వేయాలని కోరారు. మంగళగిరికి కంపెనీలు వచ్చే అవకాశం లేదని ఎమ్మెల్యే ఆరే ౘ చెబుతున్నారు, నేను మంత్రిగా ఉండగా మంగళగిరి ఆటోనగర్‌లో తెచ్చిన పైకేర్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఈరోజు 580మంది పనిచేస్తున్నారు. అధికారంతోపాటు అభివృద్ధి చేయాలనే సంకల్పం కూడా ఉంటేనే ఇది సాధ్యం, ప్రజాప్రభుత్వం వచ్చిన వెంటనే రాజధాని పనులు ప్రారంభించి యువతకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తా, ప్రతిఏటా సింగిల్ జాబ్ నోటిపికేషన్ తో ఫ్యూన్ నుంచి గ్రూప్-1వరకు ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీచేస్తామని లోకేష్ చెప్పారు.

# నాగార్జున విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ ర్యాంక్



**ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం,మే 10,ప్రభాతవార్త :** లండన్ సంస్థ ది టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ప్రకటించి ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2024లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా బ్యాండ్ 501-600ర్యాంక్‌ను ,రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంక్ ను సొంతం చేసుకుంది. పనితీరు సూచికలు బోధన (అభ్యాస వాతావరణం), వరిశోధన వాతావరణం (పరిమాణం, ఆదాయం, కీర్తి), పరిశోధన నాణ్యత (సైటేషన్ ప్రభావం, పరిశోధన బలం, పరిశోధన శ్రేష్ఠత మరియు పరిశోధన ప్రభావం), అంతర్జాతీయ దృక్పథం (సిబ్బంది, విద్యార్థులు మరియు పరిశోధన), మరియు పరిశ్రమలు (ఇన్‌కమ్ అండ్ పేటెంట్స్)లను పరిశీలించి ర్యాంకులను విడుదల చేసింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ర్యాంకింగ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ పి.వరప్రసాద్‌మూర్తి రిజిస్ట్రార్ బి.కరుణ తదితరులు పాల్గొన్నారు.

## 20 నుంచి టూరిజం సదస్సు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త :** సినిమా, వెడ్డింగ్, హాస్పిటాలిటీ రంగాలకు సంబంధించి ఇన్నోవేటివ్ కన్వర్జెన్స్‌తో కూడిన ఎక్స్ పీరియంటల్ టూరిజం కాంక్లేవ్ 2024 హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరుగనుంది. ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు జరుగనున్న ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతినిధులు హాజరవుతారు.

ఈ కాంక్లేవ్‌ను రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర పర్యాటక శాఖ, తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా నిర్వ హిస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## భగవంతుడు అందరివాడు

### - చిన్నజీయర్‌స్వామి అనుగ్రహాభాషణం



**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతుడు అందరివాడని భగవద్ రామానుజులు ఉద్బోదించారని , ప్రస్తుత సమాజంలో అందరూ దీన్ని పాటించాలని టిటిడి తిరుమల చిన్నజీయర్‌స్వామి ఉద్ఘాటించారు. ఆదిశేషుని అవతారమైన భగవద్ రామానుజులు శరణాగతి భక్తిని విశేషంగా ప్రచారం చేశారన్నారు. శరణాగతి భక్తితో భగవంతుని కొలిస్తే దివ్యత్వం కలుగుతుందన్నారు. అన్నమాచార్య కళా మందిరంలో రామానుజుల అవతారమహోత్సవాల్లో శుక్రవారం సాయంత్రం చిన్నజీయర్‌స్వామి పాల్గొని అనుగ్రహభాషణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య చక్రవర్తి రంగరాజన్, అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు రేవతి బృందం, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం పాల్గొన్నారు.

## వెంకన్న దర్శనంతో మనసు ఉత్సాహం

### - రాజస్థాన్ సిఎం భజన్‌లాల్‌శర్మ



**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో విశిష్టమైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సుప్రభాతసేవలో పాల్గొని దర్శించుకోవడంతో మనసు ఎంతో ఉత్సాహంగా ఉందని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ అన్నారు. శుక్రవారం వేకువజామున కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవారికి ఆలయ అర్చకులు పవిత్రంగా, భక్తితో నిర్వహించిన అభిషేకసేవదర్శనంలో కుటుంబ సభ్యులతో, అనుచరులతో కలసి పాల్గొన్నారు. దర్శనానంతరం కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 18,19తేదీల్లో మొగలిచెర్ల దత్తాత్రేయ ఆరాధన మహోత్సవాలు



**తిరుపతి,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో కొలువైన అవధూత దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవాలు రెండురోజులు వేడుకగా జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ ఆరాధన మహోత్సవాల్లో మేనెల 18వతేదీ శనివారం సాయంత్రం కలశ ఉత్సవం, రాత్రికి అభిషేకాలు, 19వతేదీ ఆదివారం దత్తదీక్షాపరులచే పండరీ భజనలు, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం ఉంటుందన్నారు. ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటుచేయబడుతుందని తెలిపారు. భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరాధన మహోత్సవాలకు సంబంధించి 9908973699నంబర్‌కు సంప్రదించాలని ప్రసాద్ కోరారు. అదేరోజు దత్తదీక్ష భక్తులు దీక్షలను విరమింపజేస్తారని చెప్పారు.

# ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న వారితో జతకట్టిన చంద్రబాబు

## - బాబుకు ఓటేస్తే ముగింపు! జగన్‌కు ఓటేస్తే కొనసాగింపు!

## - కడప ఎన్నికల సభలో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, మే 10, ప్రభాతవార్త:** ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందేనని, దీని కోసం ఎందాకైనా పోరాడతానని ఏపీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీతో చంద్రబాబు కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ముస్లిం రిజర్వేషన్లు కొనసాగాల్సిందే అని ప్రధాని మోదీ సమక్షంలో ధైర్యంగా చెప్పగలవా అని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును సీఎం జగన్ ప్రశ్నించారు. 4 శాతం రిజర్వేషన్ల విషయం అయినా, ఎన్ఆర్సీ అయినా, సీఏఏ అయినా, ఇజ్జత్ ఔర్ ఇమాన్‌కు అండగా ఉంటానని ముస్లింలకు భరోసా ఇచ్చారు. డిప్యూటీ సీఎంగా అంజాద్‌బాషాకు, శాసన మండలి వైస్ ఛైర్మన్‌గా ముస్లిం సోదరికి అవకాశం కల్పించాలని గుర్తు చేశారు. ఎన్నికల్లో 7 ఎమ్మెల్యే స్థానాలు మైనార్టీలకేఇవ్వడంతో రాజకీయంగాను 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్లు అయిందని తెలిపారు. శుక్రవారం ప్రత్యేక హెలీకాప్టర్‌లో కడప పర్యటనకు సీఎం జగన్ విచ్చేశారు. మున్సిపల్ మైదానం నుంచి కృష్ణా సర్కిల్, గోకుల్ లాడ్జీ సర్కిల్ మీదుగా సభాస్థలికి చేరుకున్నారు. వైసీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా, కడప ఎంపీ అవినాష్‌రెడ్డిలతో కలిసి సాయంత్రం 4 గంటలకు కడపలో సీఎం జగన్ ఎన్నికల సభలో ప్రసంగించారు. మరో మూడు రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరుగనుంది. రాబోయే ఐదేళ్లపాటు మీ ఇంటింటికి భవిష్యత్తు పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు ఇవి అని అన్నారు. మీ జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు, అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు.. మళ్లీ మోసపోకండని ఇది చరిత్ర చెబుతున్న సత్యం చంద్రబాబును నమ్మితే మళ్లీ చంద్రముఖి నిద్రలేస్తుందని ఐదేళ్లపాటు మీ రక్తం తాగుతుందని ఎద్దేవా చేశారు. 59 నెలల పాలనలో 130 సార్లు బటన్ నొక్కి అక్కా చెల్లెమ్మల కుటుంబాల ఖాతాలకు రూ.2.70లక్షల కోట్లు నేరుగా జమ చేశామన్నారు. 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చానని తెలిపారు. మేనిఫెస్టోలోని హామీల్లో 99 శాతం నెరవేర్చి చిత్తశుద్ధి చాటుకున్నట్లు తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా పని చేసిన తరువాత కూడా ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేక పొత్తులతో జత కట్టాడని ఎద్దేవా చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ నన్ను ఇబ్బందులకు గురి చేసిందని బాధను వ్యక్తం చేశారు. బై ఎలక్షన్లలో ఎంపీగా పోటీ చేసిన సమయంలో అత్యధిక మెజార్టీతో ఇచ్చారని కడప ప్రజలు ఆదరించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గురుతుకు ఓటు వేయాలని కడప ఎమ్మెల్యేగా అంజాద్‌బాషాను, ఎంపీ అభ్యర్థిగా వైఎస్.అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. 2019లో జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం, కడప జిల్లాతో పాటుగా కడప నగరం పూర్తిగా అభివృద్ధి చెందిందని సంతోషం వ్యక్తం చేశారు. కడప నగరం అభివృద్ధికి సరిపడా నిధులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారని కీర్తించారు. జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌రెడ్డిని ఎదుర్కోవడానికి ప్రతిపక్షాలన్నీ మూకుమ్మడిగా ఏకమై కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని ఆరోపించారు. ముచ్చటగా మూడో సారి నన్ను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాల్సిందిగా కడప ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, కడప మేయర్ కె.సురేష్‌బాబు, వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భైంసాలో కెటిఆర్‌పై టమాటాలు విసిరిన ఘటన

## 23 మంది అరెస్ట్ : నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 10:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గురువారం రాత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ రోడ్‌షోలో ఉద్రిక్త చోటు చేసుకున్న ఘటనలో 23 మందిని అరెస్ట్ చేసినట్లు నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు. కెటిఆర్ ఘటనపై భైంసా పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువారం రాత్రి కెటిఆర్ ఎన్నికల ప్రచార సమయంలో ఉద్రిక్తతకు దారి తీసిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. కారకులైన వ్యక్తులను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి, అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. పట్టణంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిందితులందరినీ నిర్మల్ న్యాయస్థానానికి పంపించి, అక్కడి నుంచి ఆదిలాబాద్ కారాగారానికి తరలించినట్లు తెలిపారు. అసలు జరిగింది ఏమిటంటే.. కెటిఆర్ గురువారం సాయంత్రం నిర్మల్ జిల్లా భైంసాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పట్టణంలోని పాత చెక్‌పోస్ట్ కార్యాలయం కూడలి వద్ద కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఆ సమయంలో కొందరు కెటిఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఆయన వాహనంపై వెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని నిలువరించడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కెటిఆర్ ప్రసంగిస్తుండగా.. కొందరు విసిరిన ఉల్లిగడ్డలు, టమాటాలు.. ప్రచారవాహనం సమీపంలో కిందపడ్డాయి. పోలీసుల తీరుపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీటింగ్ పూర్తయిన తర్వాత ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు.

# టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన డ్రగ్స్‌స్మగ్లర్లు

## కొకైన్, ఎండిఎంఎ జప్తు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** జల్సా జీవితాలకు అలవాటు పడ్డ ముగ్గురు యువకులు డ్రగ్స్ స్మగ్లర్లుగా మారి జైలు పాలైన ఉదంతమిది. ముగ్గురు స్మగ్లర్లలో ఇద్దరు సొంత అన్నదమ్ములు కాగా మరో యువకుడు స్నేహితుడు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కొకైన్‌తో పాటు ఎండిఎంఎ మాత్రలను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాలను టాస్క్ ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నిజామాబాద్‌కు చెందిన అబ్బుల సాయి శరత్ (25), ఇతని తమ్ముడు అబ్బుల శ్రవణ్ (23) కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి బేగంపేట్‌లో వుంటూ బంజారాహిల్స్‌లో లిటిల్ ఇడ్లి పేరిట ఒక రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని సాయి కిరణ్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. కాగా శరత్ ప్రేమలో విఫలమై మద్యానికి, డ్రగ్స్‌కు బానిసగా మారి, చివరకు మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా అవతారం ఎత్తాడు.

ఈ క్రమంలో ఇతని సోదరుడు శ్రవణ్‌తో పాటు యూసుఫ్‌గూడకు చెందిన శ్రీనివాస్ రిషబ్ (27) అనే యువకుడి సహాయం కూడా తీసుకున్నాడు. కాగా శరత్ ముంబాయిలో తనకు తెలిసిన మరో స్మగ్లర్ నుంచి కొకైన్‌తో పాటు ఎంఎండిఎ సహా ఇంకొన్ని రకాల మాదకద్రవ్యాలను కొరియర్ ద్వారా తెప్పించి వాటిని హైదరాబాద్ కు తరలించి ఇక్కడ డ్రగ్స్ బానిసలకు ఎక్కువ ధరకు అమ్ముతు దండిగా సంపాదించసాగాడు. కొరియర్‌లో వచ్చే డ్రగ్స్ ఎవరికి అనుమానం రాకుండా శరత్ జాగ్రత్త పడేవాడు. శరత్‌కు అతని సోదరుడు శ్రవణ్‌తో పాటు రిషబ్ సహకరించసాగారు. ఈ ముగ్గురు మాదకద్రవ్యాలను జలవిహార్ వద్ద అమ్ముతున్నారు. కాగా వీరి గోల్‌మాల్ పై పక్కా సమాచారం అందుకున్న తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి జల విహార్ వద్ద నిఘా వుంచగా ముగ్గురు స్మగ్లర్లు 11.34 గ్రాముల కొకైన్, 3.66 గ్రాముల ఎండిఎం ఎతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. పట్టుబడ్డ నిందితులను, డ్రగ్స్‌తో పాటు తదుపరి విచారణ నిమిత్తం లేక్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ కేసులో నిందితుడుగా వున్న రిషబ్ గతంలో ఒకసారి ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో డ్రగ్స్ కేసులో అరెస్టయ్యాడు.

11-5Pg-I-3exHMNWJQEBPRCK.qxd:11-5Pg-I-3exHMNWJQEBPRCK.qxd 11/05/24 12:50 AM Page 1



5 ఏళ్లలో రూ.2.71 లక్షల కోట్ల
సంక్షేమ ఫలాలు డీబీటీ ద్వారా
పేదలకు పంపిణీ
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..
ఇది పేదల పార్టీ... బడుగులతో దోస్తీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




5 ఏళ్లలో రూ.2.71 లక్షల కోట్ల
సంక్షేమ ఫలాలు డీబీటీ ద్వారా
పేదలకు పంపిణీ
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..
ఇది పేదల పార్టీ... బడుగులతో దోస్తీ



అనంతపురం fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 101 పేజీలు: 8+8 వెల: 6.50


నవరత్నాలు +



## నమ్మకం

2019 మేనిఫెస్టోలో

## 99%

హామీలు అమలు

### విద్య
- ✓ జగనన్న అమ్మ ఒడి
- ✓ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్
- ✓ జగనన్న విద్యాకానుక
- ✓ జగనన్న గోరుముద్ద
- ✓ ఇంగ్లీష్ మీడియం చదువులు
- ✓ డిజిటల్ బోధన

### వైద్యం
- ✓ వైయస్సార్ ఆరోగ్య శ్రీ
- ✓ వైయస్సార్ ఆరోగ్య ఆసరా
- ✓ విలేజ్ క్లినిక్‌లు
- ✓ ఫ్యామిలీ డాక్టర్
- ✓ 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు
- ✓ జగనన్న ఆరోగ్య సురక్ష

### వ్యవసాయం
- ✓ వైయస్సార్ రైతు భరోసా
- ✓ రైతు భరోసా కేంద్రాలు
- ✓ వైయస్సార్ ఉచిత పంటల బీమా
- ✓ '0' వడ్డీ పంట రుణాలు,
- ✓ పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్తు
- ✓ సమయానికి ఇన్‌పుట్ సబ్సిడీ

### ఉన్నత విద్య
- ✓ జగనన్న విద్యా దీవెన,
- ✓ జగనన్న వసతి దీవెన
- ✓ జాబ్ ఓరియెంటెడ్‌గా కరిక్యులమ్

### నాడు-నేడు
- ✓ నాడు-నేడుతో బాగుపడ్డ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు

### పేదలందరికీ ఇళ్లు
- ✓ అక్కచెల్లెమ్మల పేరిట
- ✓ పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు

### మహిళా సాధికారత
- ✓ వైయస్సార్ చేయూత
- ✓ వైయస్సార్ కాపు నేస్తం
- ✓ వైయస్సార్ ఈబీసీ నేస్తం
- ✓ వైయస్సార్ సున్నా వడ్డీ

### సామాజిక భద్రత
- ✓ వైయస్సార్ పింఛన్ కానుక (రెండు విడతల్లో రూ.3,500కు పెంపు)
- ✓ ఎప్పటిలాగే ఇంటి వద్దే వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ

### అభివృద్ధి
- ✓ మౌలిక వసతులు, సుపరిపాలన
- ✓ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు,
- ✓ ఎయిర్‌పోర్టులు,
- ✓ ఇండస్ట్రియల్ కారిడార్లు, నోడ్స్
- ✓ జలయజ్ఞం, సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కోసం
ఈ QR కోడ్‌ని స్కాన్ చేయండి

VS

"సూపర్" మోసం



## నయవంచన

## మేనిఫెస్టో కాదది పచ్చి దగా

2014 మేనిఫెస్టోను
చెత్త బుట్టలో వేసి మోసం

2024లో అసాధ్యమైన హామీలతో "సూపర్" మోసం


2014లో ఇదే చంద్రబాబు, మోడీ, దత్తపుత్రుడు
కూటమిగా ఏర్పడి ఇంటింటికీ పంపిన పాంప్లెట్‌లో

### ఒక్క హామీనైనా బాబు నెరవేర్చాడా?

- ✗ రూ.87,612 కోట్ల రైతు రుణాలు మాఫీ చేశాడా?
- ✗ రూ.14,205 కోట్ల పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల రుణాలు రద్దు చేశాడా?
- ✗ ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ.25,000 డిపాజిట్ చేశాడా?
- ✗ ఇంటింటికీ ఉద్యోగం ఇచ్చాడా?
- ✗ ప్రతి నెలా రూ.2,000 చొప్పున 5 ఏళ్లకు రూ.1.20 లక్షల నిరుద్యోగ భృతి ఇచ్చాడా?
- ✗ అర్హులైన వాళ్లందరికీ 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు ఇళ్లు ఇచ్చాడా?
- ✗ రూ.10,000 కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అమలు చేశాడా?
- ✗ చేనేత, పవర్ లూమ్స్ రుణాలన్నీ మాఫీ చేశాడా?
- ✗ మహిళల రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేశాడా?
- ✗ రాష్ట్రాన్ని సింగపూర్‌కు మించి అభివృద్ధి చేశాడా?
- ✗ ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ నిర్మించాడా?
- ✗ ప్రత్యేక హోదా ఇచ్చారా?

ISSUED BY YSR CONGRESS PARTY

ADVT



## ఫ్యాన్ గుర్తుకే మన ఓటు వేద్దాం

ఇచ్చిన మాటను నిలబెట్టుకునే జగనన్నను గెలిపించుకుందాం




వార్త

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.

-వివేకానంద

# కనుమరుగైన మద్యనిషేధ నినాదం

'కరంచంద్ నేడుండీనా ఈ నిషాబంద్ కాకుండేనా' ఎంతో ఆవేదనతో అన్నాడో ఓ కవి. వాస్తవానికి మద్యపాన నిషేధానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీయే కాదు స్వాతంత్య్రోద్యమంలో పాల్గొన్న ప్రజాస్వామ్యవాదులెందరో మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలని నినదించారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీతో సహా అన్నిపార్టీలు తమ మేనిఫెస్టోల్లో ఈ మద్యపాన నిషేధం గురించి ప్రస్తావించేవారు. ఆ తర్వాత కూడా జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఏదో రూపంలో మద్యపాన నిషేధాన్ని ఎన్నికల నినాదంగా వాడుకునేవారు. గత ఎన్నికల్లో కూడా కొన్ని పార్టీలు దశలవారీగా మద్యపానాన్ని నిషేధిస్తామని ప్రకటించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు మద్యనిషేధం నినాదంగా ఎన్నికల బరిలో దిగి లక్ష్యాన్ని సాధించారు. మరొకసారి పాక్షిక నిషేధమంటూ గట్టెక్కారు. అంతెందుకు ఎన్టీరామారావు కూడా సంపూర్ణ మద్యనిషేధమే ఏకైక పరిష్కారమంటూ అధికారాన్ని కైవసం చేసుకున్నారు.ఇచ్చిన మాట ప్రకారం లాల్‌బహాదూర్ స్టేడియంలో వేలాది మంది ప్రజల మధ్య సంపూర్ణ మద్యనిషేధంపై మొదటి సంతకం చేశారు. ఆ తర్వాత ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మద్యనిషేధాన్ని నాయకులు ప్రస్తావిస్తూ వస్తున్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాలు మద్యనిషేధాన్ని అమలు చేస్తున్నాయి. కానీ మొట్టమొదటిసారిగా ఈసారి జరుగుతున్న ఎన్నికల్లో మద్యపాన నిషేధం గురించి ప్రస్తావన చేయడం లేదు. దాని గురించి ఏ పార్టీ నేతలు ప్రస్తావించడం లేదు. వాస్తవంగా అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలో మొట్టమొదటిసారిగా అమలు చేసింది. అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ఆనాడు తాగుబోతులంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండేవి కాదు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుబోతుల విషయంలో అప్పటి ప్రభుత్వాలు కూడా ఎంతో కఠినంగా వ్యవహరించేవి. దొంగసారా, మద్యం అమ్మకందారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. మద్యం సేవించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఎంతవరకు వెళ్లిందంటే చివరకు వివాహాది కార్యక్రమాల్లో భోజనానికి ముందు మద్యం సరఫరా చేయడం గౌరవంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రభుత్వాలు కూడా ఆదాయం కోసం దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండంటూ బతిమాలి భంగపడి తాగించే రోజులు వచ్చాయి. క్రమేపీ మద్య ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. యేడాదియేడాదికి పెరుగుతున్న మద్యం ఆదాయాన్ని చూస్తే ఏ స్థాయిలో వినియోగం అవుతుందో అర్థం అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి.గుక్కెడు మంచినీళ్లకోసం మైళ్ల కొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి ఇప్పటికీ బయట పడని పల్లెలు కోకొల్లలు. బెల్టుషాపుల విధానం ఎవరి ఆలోచన విధానమోకానీ గ్రామగ్రామానికి మద్యాన్ని చేర్చింది.రికార్డు ప్రకారంగా సారాను నిషేధించారు.కానీ అమలుచేసే త్రికరణశుద్ధి,సామర్థ్యం పాలకులకు లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో నాటుసారా, గుడుంబా తయారీ ఒక కటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలు పగులకొట్టి కేసులు పెడుతున్నారు. అసలు అక్రమంగా మద్యం అమ్ముకునేవారికి కానీ, నాటుసారా తయారీదారులకు కానీ పోలీసు అధికారులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. కొందరు వ్యాపారులు మద్యంపేరుతో చీప్ లిక్కర్ తయారు చేసి నాటుసారా తాగేవారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రంగు కలిపి నాటుసారా రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్ల కలిపి రంగుపొడి చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిణామంలో నీళ్ల కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా ఖాళీసీసాలు సరిగ్గా శుభ్రం చేయకపోయినా చీప్‌లిక్కర్ కాస్త విషతుల్యంగా మారి ప్రాణాలను హరిస్తుంది. దీనికితోడు కిక్ బాగా ఎక్కించాలని కొందరు వ్యాపారులు రసాయనాల పెస్టిసైడ్స్ కలుపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి.వ్యాపారులకు ఆదాయం తెచ్చిపెట్టే ఈచీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ చీప్ లిక్కర్‌తాగి లక్షలాది మంది నిరుపేదలు అనేక రోగాలబారిన పడి ఆస్పత్రిపాలవుతున్నారు. అందులో కొందరి ప్రాణాలుగాలిలో కలిసిపోతున్నాయి. ఇంకొందరు కేన్సర్‌లాంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇక మహిళలపై జరుగుతున్న అనేక నేరాలకు మద్యం కూడా ఒక కారణం అవుతున్నది.ప్రధానంగా అత్యాచారాల విషయంలో చాలా కేసులు నిందితులు మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో నిర్భయకేసు నుంచి హైదరాబాద్ శివారులో జరిగిన దిశ కేసు విషయంలో కానీనిందితులు పూర్తిగా మద్యంమత్తులో ఉన్నవారే. ఇవేకాదు రోడ్డుప్రమాదాలకుకూడా మద్యం ప్రధానకారణం అవుతున్నది.యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు.దాదాపు డెబ్బైశాతంపైగా ప్రమాదాలు వాహనచోదకులు మద్యంమత్తులో ఉండడంవల్లనే జరిగినట్లు అనేక దర్యాప్తుల్లో బయటపడింది. మొత్తంమీద అనేకరూపాల్లో మద్యం ప్రజాజీవనంపైదుష్ప్రభావం చూపుతున్నది. మద్యాన్ని మట్టుపెట్టడమే అసలైన ప్రజాసంక్షేమమన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.



ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.

సోక్రటీస్



ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణుకువతో మెలగాలి.

రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీవిపరీతంగా పెరిగిపోతూఉన్నది. ముఖ్యంగా హోటల్స్,బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లలో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణవస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్లు,కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతున్నారు. సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలుతయారు చేసి విక్రయిస్తున్నారు.ముఖ్యంగా యువత, విద్యార్థులు వీటి బారినపడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించాలి

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ అరాచకాలు అధికమవుతున్నాయి. ఓటర్ల బలహీనతలను ఆసరాగా చేసుకుని కులం,ధనం మద్యపానం దానబేధ దండోపాయాలతో కుదిరితే బుజ్జగింతలులేకుంటే హెచ్చరికలతో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఫిర్యాదు చేసినా స్పందించడంలేదనే మీమాంసలో ఎవరు సాహసించడం లేదు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సంఘం చేస్తున్నటువంటి ప్రకటనలకు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌పై సంపూర్ణదృష్టి సారించకపోతే గాంధీజీకలలుగన్న స్వరాజ్యం,అంబేద్కర్ రాజ్యాంగం రాష్ట్రంలో అబాసుపాలై ప్రజాసేవ చేయగల అభ్యర్థులు చట్టసభల గడపతొక్కని పరిస్థితి ఎదురుకానుంది.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

రాష్ట్రంలో అనేక నీటి ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. వాటిని పూర్తి చేసి, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించగలిగే అనుభవంఉన్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి. కొత్త ప్రాజెక్టులు, భారీ పరిశ్రమలు తేవాలి. దీని వల్ల ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తుంది. పేదల సంక్షేమానికి మంచి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## ప్రత్యక్ష దైవం!

జన్మనిచ్చి జీవితాన్ని పంచిన తొలి దైవం, కళ్లముందు ఉండే మరో బ్రాహ్మ అమ్మ. నవమాసాలు మోసి జన్మనిచ్చి అనురాగ ఆత్మీయాలను పంచే మరుపురాని మరువలేని త్యాగమూర్తి అమ్మ. కన్నబిడ్డలకు ఉగ్గుపాలతో స్పర్శనిచ్చి వాళ్ల భవిష్యత్తుకు పునాదివేసే అమృత వర్షిని. అందుకే అమ్మతో పోల్చడానికి ఈ ప్రపంచంలో ఏదీ సాటి రాదు. ఎన్ని జన్మలెత్తినా అమ్మ రుణం తీర్చుకోలేం. బిడ్డల శ్రేయస్సే తన జీవితాశయంగా భావించే అమ్మ ప్రేమకు ప్రతిరూపం. మమతల మకరందం. దేవుడున్నాడో లేదో తెలియదుకాని మనకు జన్మనిచ్చిన తల్లే ప్రత్యక్ష దైవం. అందుకే ప్రతిఒక్కరూ అమ్మను గౌరవిస్తూ కంటికి రెప్పలా చూసుకోవాలి. అమ్మను దైవ సమానులుగా భావించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## అనర్హుల గుర్తింపు ఎప్పుడు?

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రకరకాల ఆసరా పింఛన్ల పథకాలలో లెక్కకు మంచి అనర్హులు ఉన్నారు. దారిద్య్రరేఖకు దిగువన ఉన్నవారికి అందాల్సిన ఉచితాలను నేడు ఎందరో ధనవంతులు కూడా పొందుతున్నారు. అనర్హులను ఏరివేయడానికి రెవెన్యూ యంత్రాంగానికి పూర్తి అధికార మిచ్చి, అందులో రాజకీయ జోక్యాన్ని నిరోధిస్తే వందల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా కాకుండా మిగులుతుంది. ఆ డబ్బుతో ఎన్నో ప్రజోపయోగ పథకాలు ప్రవేశపెట్టొచ్చు. ఈ దిశగా దేశంలోని అన్ని పార్టీలు ఆలోచించాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి జరుగుతుంది.

-ముదిగంటి విష్ణువర్ధన్ రెడ్డి, జగిత్యాలజిల్లా

## సంకీర్ణంలోనే అభివృద్ధి

దేశంలో స్థిరమైన, సంకీర్ణ ప్రభుత్వాల గురించి విపరీతమైన చర్చ జరగడం మంచిదే. అయితే స్థిరమైన ప్రభుత్వాల కాలంలో జరిగిన వృద్ధి కంటే సంకీర్ణంలోనే ఎక్కువ వృద్ధి జరిగింది అనేదికాదనలేని వాస్తవం. ఇందిరానే ఇండియాగా ప్రజ్వరిల్లిన కాలంలో కంటే పివికాలంలోనే బహుముఖ మార్పులు సంభవించాయి.అంతమాత్రమే కాదు 2004 నాటి కాంగ్రెస్ పాలనలోనే మహాత్మాగాంధీ ఉపాధి హామీ లాంటి పథకం రూపొందించి చట్టరూపం ధరించి కరోనా కాలంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకుండా కాపాడింది అని గుర్తు పెట్టుకోవాలి. సంకీర్ణ ప్రభుత్వాలే ఆర్థిక వృద్ధిరేటు 6.5 శాతానికి చేరింది.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నేర చరితులను తిరస్కరించలేమా?

**ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. రానురాను డబ్బున్న నేరచరితుల గుత్తసొత్తుగా రూపుదాలుస్తున్నాయి. నైతిక విలువలు, నీతి నియమాలు అదృశ్యమైపోతున్నాయి. ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థకంగా మారిపోతున్నది. ఈ పరిస్థితుల్లో మార్పురావాలంటే ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. ఓటు వేసే ముందు మనసుపెట్టి ఆలోచించాలి. మద్యం, డబ్బు లాంటి ప్రలోభాలకు ఆశపడి రౌడీలు, మోసగాళ్ల లాంటి నేరచరితులను ఎన్నుకొంటే ప్రజలు బాధితులేకాదు భాగస్వాములవుతారు.**

దామెర్ల సాయిబాబ

'రాజ్యం వీరభోజ్యం అన్న రాజుల కాలం నాటి క్షాత్ర ధర్మాన్ని నేటికీ కొందరు నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తోంది. డబ్బు వెదజల్లో, మద్యం ఏరులా పారించి రిగ్గింగ్‌చేసి గజకర్ణ, గోకర్ణ టక్కుటమార లాంటి విద్యలు ఎన్నయినా ప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంతో చాలామంది నేతలు, పార్టీలు వ్యవహరిస్తుండటంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడి పతనావస్థకు చేరుకుంటున్నాయి. ఇది ఇప్పటికిప్పుడుపుట్టిన సాంప్రదాయం కాకపోయినా రానురాను పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే అంశం. రాత్రికి రాత్రే పార్టీలు మారడానికి వెనుకాడటంలేదు. ప్రజలు ఏమనుకుంటారో? వారికి ఏం సమాధానాలు చెప్పుకోవాలో? తదితర అంశాలేమీ పట్టించుకోవడంలేదు. ఎవరేమనుకున్నా, ఎన్ని చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కనిపించడంలేదు. ఈ పోరాట ఆరాటాల్లో చట్టనిబంధనలు కూడా ఖాతరు చేయడంలేదు. చట్టమన్నా, అది అమలుచేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. నేరచరితులు రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి ఈ దుస్సంస్కృతి అదుపు తప్పుతున్నదేమోననిపిస్తున్నది. నేర చరితులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఏనాటి నుంచో నినదిస్తున్నా, పార్టీలు ప్రకటిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి రాజకీయ పార్టీలు ఏమాత్రం పట్టించుకోలేదు. ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక ధ్యేయంగా అడుగులేస్తున్నారే తప్ప మిగిలిన విషయాల జోలికి వెళ్లడంలేదు. మరొక పక్క నేరచరితుల ప్రవేశంతో రాజకీయాల్లో సచ్ఛీలురు తగ్గిపోతున్నారు. క్రమేపీ నేరచరితుల రాజకీయ ప్రవేశాలు పెరిగి ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన చట్టసభల్లోకి కూడా చొచ్చుకువస్తున్నారు. తలపట్టే సందిస్తే గుడారాన్నంతా ఆక్రమించుకొనే ఒంటెద్దులాగా ఒకనాడు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ నిపుణులకు నెలవైన చట్టసభల్లో నేడు నేరచరితుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. 14వ లోక్‌సభలో 24 శాతం నేరచరితులు ఉండగా 15వ లోక్‌సభకు వచ్చేసరికి 30శాతంవరకూ పెరిగింది. 16వ లోక్‌సభకు ఆ సంఖ్య 34శాతానికి పెరగ్గా ఇటీవల ముగిసిన 17వ లోక్‌సభకు 44శాతానికి చేరుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న 18వ లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక అవుతారో జూన్ నాలుగవతేది తరువాత వెల్లడవుతుంది. ఇలాగే వీరి సంఖ్య పెరుగుతూపోతే ఏదో ఒకనాటికి దేశంలోని చట్టసభల్లో అన్ని ఇలాంటి వారితో నిండిపోతాయేమోననే అనుమానాలే కాదు భయాందోళనలు వ్యక్తమౌతున్నాయి. దేశంలో వివిధ కోర్టుల్లో నేరపూరితకేసులు ఎదుర్కొంటున్న ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు (ఎంపీలు, ఎమ్మెల్యేలు) మొత్తం నాలుగు వేల 474 మందికిపైగా ఉన్నట్లు మొన్నామధ్య సుప్రీంకోర్టుకు అధికారికంగానే సమాచారం అందింది. అందులో ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిలు, ఎమ్మెల్యేల పేర్లమీద 2వేల 566కిపైగా కేసులు నడుస్తున్నాయి. దాదాపు 413 మందిపై నమోదయిన కేసులు యావజ్జీవ శిక్షలు పడేంత నేరమైనవి. తెలుగురాష్ట్రాలకు సంబంధించి మాజీ ఎంపిలు ఎమ్మెల్యేలపై 260కిపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ 145, తెలంగాణలో 118 కేసులు నడుస్తున్నాయి. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులు ఏడాదిలోపల పూర్తిచేయాలని 2015లో దేశసర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలు అమలు కావడంలేదంటూ అశ్వినీ కుమార్ అనే వ్యక్తి దాఖలుచేసిన కేసులో సుప్రీంకోర్టు సహాయకుడిగా అమికస్‌క్యూరీ విజయ్ అన్సారీ నియమితులయ్యారు. దేశంలోని రాష్ట్రాల హైకోర్టుల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయన కొన్ని వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించారు. అందులో కొందరు ప్రజాప్రతినిధులు తీవ్రమైన నేర అభియోగాలను ఎదుర్కొంటున్నారు. వేధింపులు, హత్య లాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వాస్తవంగా చూస్తే ప్రభుత్వ కార్యాలయాల్లో స్వీపర్ ఉద్యోగానికి, పోలీసు కానిస్టేబుల్‌కు ఎంపికయ్యే అవకాశాలు లేవని అదే వ్యక్తి మంత్రి అవుతున్నారని గతంలో న్యాయస్థానం సూటిగా ప్రశ్నించింది. రానురాను రాజకీయాల్లో నేరచరితులు ప్రవేశం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన ఆందోళన వ్యక్తం అవుతున్నది. 1960 ప్రాంతంలో నేరచరితుల పక్కన కూర్చోడానికి కూడా రాజకీయ నేతలు భయపడేవారు.ప్రజలేమనుకుంటారో అని జంకేవారు.నేరం చేసి శిక్ష అనుభవించి జైలునుంచి తిరిగి వచ్చిన వ్యక్తిని సమాజం కూడా వెలివేసినట్లు చూసేది. అలాంటివారు జనంలోకి రావడానికి వెనుకంజ వేసేవారు. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. జైలుకు వెళ్లిరావడం అదనపు అర్హతగా భావించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగుతున్నారు. ఇది ఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయాల్లో జీవనం సాగిస్తున్న వారికి మనోవేదనగా మారి అప్పుడప్పుడూ కట్టలు తెంచుకుని బయటకువస్తున్నది. గతంలో ఒకసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేరచరితులను దూరంగాపెట్టే విషయంలోదాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు రికార్డులతో సహా నేర చరితుల పేర్లు, కేసుల వివరాలను బయటపెట్టాయి. అయితే వారికి ఆయాపార్టీలు ఎన్నికల్లో టికెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. ఒకరిని చూసి ఒకరు నేరచరితులను రంగం లోకి దింపుతున్నారు. ఇంకొక పక్క నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికే ఉపయోగించుకుంటున్నారే తప్ప రాజకీయాల్లోకి వారిని రాకుండా నిరోధించడానికి త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడంలేదు.చట్టంలో కూడా స్పష్టత లేకపోవడం మరోకారణం. అసలు నేర చరితులంటే ఎవరు?నేరారోపణలకు గురైనవారా? కేసులు నమోదైన వారా? శిక్షలుపడ్డవారా? ఆ శిక్షలు రద్దుచేయాలంటూ అప్పీలు చేసుకున్నవారా? తదితరప్రశ్నలు ఎన్నో ఉదయిస్తున్నాయి. 1951లో అమలులోకి వచ్చిన ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఎనిమిదో సెక్షన్‌ప్రకారం నిర్దేశించిన నేరాల్లో శిక్షపడిన వారు కొంతకాలం పాటు ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హులు. ఇందులో అనేక నేరాలున్నాయి.అవినీతి, ఎన్నికల్లో అక్రమాలు, అత్యాచారాలు,దొంగరవాణా, మాదకద్రవ్యాలు తేవడం వంటి నేరాల్లో శిక్షపడినవారు ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేయడానికి అనర్హులు. నల్లబజారు విక్రయాలు కల్తీలు, వరకట్నం తీసుకోవడం తదితర నేరాల్లో శిక్షపడితే శిక్షాకాలం పూర్తయిన తర్వాత మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీకి నిషేధం వర్తిస్తుంది. ఏనేరానికైనా రెండేళ్లకుపైగా శిక్షపడితే ఆరేళ్లపాటు అనర్హులు. ఎనిమిదవ సెక్షన్(ఎ) ప్రకారం అవినీతికారణంగా ఉద్యోగం నుంచి తొలగించబడినవారు ఐదేళ్లపాటు అంతకుముందు ఎన్నికల్లో ఖర్చుతెలపనివారుమూడేళ్లపాటు పోటీచేయడానికి వీలుండేదికాదు. అయితే ఆ తర్వాత కొన్ని మినహాయింపులు కల్పించారు. ఎవరైనా శాసనసభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు శిక్షపడితే ఆ సభ్యుడు హైకోర్టుకు అప్పీలు చేసుకుంటే అది పరిష్కారం అయ్యేవరకూ నిషేధం వర్తించదు. నాలుగున్నర దశాబ్దాలకుపైగా కొనసాగిన ఈ మినహాయింపు శిక్షపడ్డాక అప్పీలు చేసుకున్నా నిషేధం వర్తిస్తుందని ఎన్నికల కమిషన్ వివరణ ఇవ్వడంతో కొంత మార్పువచ్చింది.నేరారోపణకు గురైనవారు తమపై నమోదైన కేసుల వివరాలు ఎన్నికల్లో పోటీచేస్తున్నప్పుడు నామినేషన్ పత్రంతోపాటు ఎన్నికల అధికారికిలిఖిత పూర్వకంగా ఇవ్వాలని అవి పత్రికల్లో ప్రచురించాలని కూడా నిబంధనలు విధించారు.వీటన్నింటికంటే మించి దర్యాప్తుల్లో జరుగుతున్న జాప్యంతో చాలా కేసులు పెండింగ్‌లో పడి ఐదేళ్లకాల పరిమితి పూర్తయిన తర్వాత తీర్పులు వెలువడటంతో ఫలితం లేకుండాపోతున్నది.దర్యాప్తు అధికారుల్లో కూడా ఈ కేసుల పరిశోధనపట్ల ఉత్సాహం సన్నగిల్లుతున్నది. ఎన్నో వ్యయప్రయాసలతో సాక్ష్యాలు సేకరించి సంకెళ్లు వేసిన వారికి ఆ తర్వాత సెల్యూట్ చేయాల్సిన పరిస్థితి ఎదురవుతుండటంతో కొందరు నిజాయితీపరులైన అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. రానురాను డబ్బున్న నేరచరితుల గుత్తసొత్తుగా రూపుదాలుస్తున్నాయి. నైతికవిలువలు, నీతి నియమాలు అదృశ్యమైపోతున్నాయి. ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థకంగా మారిపోతున్నది. ఈపరిస్థితుల్లో మార్పురావాలంటే ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. ఓటువేసే ముందు మనసుపెట్టి ఆలోచించాలి. మద్యం, డబ్బులాంటి ప్రలోభాలకు ఆశపడి రౌడీలు,మోసగాళ్ల లాంటి నేరచరితులనుఎన్నుకొంటే ప్రజలు బాధితులేకాదు భాగస్వాములవుతారు. ●

## ఒక్క మాట

# కూటమి హామీల అమలు సాధ్యమేనా?

కనుమ ఎల్లారెడ్డి

ఆంధ్రలో కూటమి పలు హామీలు గుప్పించింది. ప్రత్యేకంగా తెలుగుదేశమే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించింది. అందులో ఆడవాళ్లకు రాష్ట్రవ్యాప్తంగాఉచిత బస్ ప్రయాణం ఉపయుక్తమే. అయితే దీని స్థానంలో ఛార్జీలు గణనీయంగా తగ్గించి ఉంటే బాగుండేదేమో.ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఎప్పుడూ నష్టాలతోనే నడుస్తుంది అనే మాట వింటుంటాం. మరి ఈ నష్టం ఎలా పూడుస్తారో, దీనికితోడు సామాజిక పింఛన్లు నాలుగు వేలు ఇవ్వటం సాహసమే. దీనికి వనరులు అవసరం. వలంటీర్లందరికి నెల,నెలా పదివేలు వేతనం ఇవ్వటం కూడా అబ్బురపరచింది. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు ఇవ్వటం ఉద్యోగుల శ్రేణులను ఆనందపరచవచ్చు. తెలుగుదేశం హామీలు అయితే ఇచ్చింది. అమలు చేస్తే ఇక తిరుగు ఉండదు. పాఠశాలకు వెళ్లే వాళ్లు ఇంటిలో ఎంత మందిఉంటే అందరకు డబ్బు ఇవ్వటం మంచిదే. దీనివల్ల చదువుకు ప్రాధాన్యత ఏర్పడుతుంది. ఇంకా వెనుకబడిన వాళ్లకు పింఛన్లు, దివ్యాంగులకు పింఛన్లు, ఆడవాళ్లకు 1,500 ఇవన్నీ ఇవ్వాలి. ఈ డబ్బుఎక్కడ నుంచి తెస్తారో అనే బెంగ ఉంది. ఈ పథకాలకు ఏవైనా కఠిన నిబంధనలు పెడితే మాత్రం ప్రభుత్వం నిలువదు. కూటమిలో కూడా అభిప్రాయ బేధాలు వస్తాయి. అందుకే ఇచ్చిన హామీలు కఠిన నిబంధనలు లేకుండా అమలు జరగాలి. ఇప్పుడు పాలకపక్షానికి సామాజిక పింఛన్లే మంచి పేరు తెచ్చి పెట్టాయి. అదే విధంగా కూటమికూడా తెచ్చుకోవాలి.రాష్ట్రానికి అప్పుల బెడద తప్పదు. డబ్బులు కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిందే. ఇక్కడ కుంటిసాకులు చెప్పరాదు. పోలవరంకాస్త ఆలస్యమైనా ఇబ్బందిలేదు.కాని చెప్పిన సంక్షేమపథకాలు మాత్రం అమలు చేయాల్సిందే. ప్రస్తుత రాష్ట్రపరిస్థితి చూస్తే అగమ్యగోచరంగా ఉంది. దీన్ని కూటమి చక్కదిద్దాలి. రాజధాని నిర్మాణానికే వేలకోట్లు అవసరం అవుతాయి. దీనికి మాత్రం కేంద్రంమీద ఆధారపడవల్సిందే.ఎన్డీయే కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి వస్తే పర్వాలేదు.పొరపాటున కేంద్రంలో ఇండియాకూటమి వచ్చి, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి వస్తే మాత్రం తిప్పలు తప్పవు. ఏ పథకం సక్రమంగా అమలు కాదు. ముఖ్యంగా ఆంధ్రలో తీవ్ర నిరసన ఏర్పడుతుంది. హామీలు ఇవ్వటం కాదుముఖ్యం వాటిని అమలుపరచటమే కష్టం. రైతులకు ఆర్థిక సహాయం చేయడం,ఒకటా రెండా ఎన్నోసంక్షేమ పథకాలు అటు తెలుగుదేశం,ఇటు కూటమి వేర్వేరుగాఅమలు చేస్తాం అని ప్రకటించారు. ఒకవేళ తెలుగుదేశం అధికారంలోకి వస్తే చెప్పిన మాట ప్రకారం సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలి. కొంతమంది ఆరు నెలలపైబడి తీసుకోకపోయినట్లయితే అటువంటివారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. లేకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు రావటం ఖాయం. పింఛన్ తీసుకుంటూ ఆగిపోయిన వాళ్లకు తప్పకుండా ఇవ్వాలి.ఇవన్నీ కొత్త ప్రభుత్వానికి సవాలే. ఒకపక్క రాజధాని,మరోపక్క చెప్పినవన్నీ అమలు చేయాలంటే ఎంతో నైపుణ్యం ఉండాలి.కూలిన రాష్ట్ర ఆర్థికస్థితినిమెరుగుపరచాలి. గత ప్రభుత్వతాలూకు అప్పులు ఉంచి వెళ్లింది. వాటిని భర్తీ చేయాలి.కనుక ఎవరికీ చాన్స్ ఇవ్వక కూటమి రాష్ట్రంలో పథకాలు అమలుచేయాలి. అవి ప్రజలకు చేరాలి. రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ఎన్నిసీట్స్ గెలుస్తుందో, జన సేన ఎన్ని గెలుస్తుందో దాన్నిబట్టి తెలుగుదేశం అడుగేస్తుంది. వీటికి ఏమాత్రం చెప్పుకోదగ్గ సీట్లు రాకపోతే మాత్రం తెలుగుదేశం వాటితో తెగతెంపులు చేసుకుంటుంది. ●

# పురోగామి పథంలో భారత సాంకేతికరంగం

సుంకవల్లి సత్తిరాజు

ఒకప్పుడు సాంకేతిక పరిజ్ఞానం అంటే అంతరిక్షానికో, అణురంగానికో, కమ్యూనికేషన్ వ్యవస్థల మెరుగుదల కోసమో వినియోగించేవారు. రానురాను టెక్నాలజీ సరికొత్త రూపు రేఖలను సంతరించుకుని వివిధ రంగాలను శాసిస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానమంటే యుద్ధాలకో, విధ్వంసానికో కాదు ఉద్యోగ కల్పన కోసం, మెరుగైన జీవన శైలి కోసమనే భావన ఏర్పడింది. టెక్నాలజీ ఉపాధి అవకాశాలను మెరుగుపరచి దేశాభివృద్ధికి ఉపకరిస్తున్నది. టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తేవడంలో అనేక మంది ప్రముఖులు తమవంతు కృషి చేశారు. నేడు అన్ని వ్యవస్థలు టెక్నాలజీతో ముడిపడి ఉన్నాయి.అవని నుండి అంతరిక్షం వరకు వేదాల నుండి వేదాంతం వరకు, పురాణాల నుండి శాస్త్రవిజ్ఞానం వరకు భూగోళమైనా, ఖగోళమైనా, గణితమైనా, వైద్యరంగమైనా అన్ని రంగాలను శాసించగల శక్తి భారతదేశానికుందని భారతదేశ అణ్వస్త్ర, అంతరిక్ష, శాస్త్ర సాంకేతిక ప్రయోగాలు నిరూపించాయి. ఒకప్పుడు భారత ప్రాచీన నాగరికతను, విజ్ఞానాన్ని అవహేళన చేసిన ప్రపంచం నేడు భారతదేశ ప్రతిభను చూసి ఈర్ష్యపడుతున్నది. భారతదేశంతో సత్సంబంధాల కోసం ఉవ్విళ్లూరుతున్నది. శాస్త్ర సాంకేతిక అంతరిక్ష రంగాల్లో భారత్‌తో కలిసి పనిచేయడానికి ప్రపంచ దేశాలు తహతహలాడుతున్నాయి. భారతీయ విజ్ఞానాన్ని భారత ప్రాచీన శాస్త్రవేత్తల ప్రతిభా సామర్థ్యాలను ప్రపంచం సరిగా గుర్తించలేనప్పటికీ, వారి కృషి తర్వాత కాలంలో అనేక పరిశోధనలకు దోహదం చేసిన మాట వాస్తవం. భారతీయ మేధాశక్తి కేవలం ఒక రంగానికే పరిమితం కాలేదు. ఒకప్పుడు అంతరిక్షంలో పరిశోధనలు కేవలం అమెరికా, రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాలకే పరిమితమై ఉండేవి. ఆర్థిక వనరులలేమితో ప్రతిభ ఉన్న పరిశోధనలకు దూరంగా ఉండే దేశాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. భారతదేశం సుదీర్ఘకాలం ఆంగ్లేయుల పీడనలో మగ్గిపోయి, స్వాతంత్య్రం తర్వాత కూడా చాలా కాలం అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రపంచ దేశాలతో పలు అంశాల్లో పోటీకి చాలా దూరంగా ఉంది. అయితే భారతదేశంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల వలన దేశం అనేక రంగాల్లో అభివృద్ధి వైపు పయనించి అగ్రరాజ్యాలతో సమానంగా అనేకరంగాల్లో తన సత్తా నిరూపించుకుంటున్నది. ఒకప్పుడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం వలన కేవలంఒకటి, రెండు అగ్రరాజ్యాలు చెప్పే మాటలకు విలువ నివ్వడం జరిగింది. నేడు అలాంటి పరిస్థితులు లేవు. భారతదేశం అనేక రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. ముఖ్యంగా అంతరిక్షంలో తన సత్తా చాటాలనే భారత దేశ చిరకాల వాంఛ చంద్రయాన్-3 విజయంతో సాకారమైంది. సాంకేతిక పరిజ్ఞానం ప్రజాజీవితాల్లో పెను విప్లవం తీసుకొచ్చిన మాట వాస్తవం. వర్తమాన ప్రపంచంలో టెక్నాలజీ మానవ జీవితాలను శాసిస్తున్నది. పైన ఉదహరించిన ప్రయోజనాలతోపాటు అనేక విపరీత పరిణామాలకు కూడా విజ్ఞాన,




సాంకేతిక పరిజ్ఞానం దోహదం చేయడం బాధాకరం. ఇది కేవలం మానవ తప్పిదం. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో మంచి చెడుల విచక్షణ అవసరం. ఇప్పటికే విస్తరించిన సాంకేతిక పరిజ్ఞానం వలన సాంఘిక మాధ్యమాలు హోరెత్తిపోతున్నాయి. విద్యార్థులు, యువతతోపాటు విద్యాధికులు, పెద్దలు సైతం సోషల్ మీడియా కబంధ హస్తాల్లో చిక్కుకుని, వాటికి దాసోహమై మానవ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. వేగవంతమైన ఇంటర్నెట్ వలన అనేక యూట్యూబ్ ఛానళ్లను ప్రజలు యథేచ్ఛగా చూడగలుగుతున్నారు. మెయిన్ స్ట్రీమ్ ఛానళ్ల కంటే యూట్యూబ్ ఛానళ్ల ప్రభావమే అధికంగా కనిపిస్తుంది. అసభ్యకరమైన కంటెంట్ యువత జీవితాలను నాశనం చేస్తున్నది. ప్రజలకు ఉపయోగపడే మాధ్యమాలను స్వాగతించడంలో తప్పులేదు. కాని ధనార్జనే ధ్యేయంగా భావించి విలువలకు తిలోదకాలిస్తూ, బ్లాక్ మెయిలింగ్ పద్ధతులకు పాల్పడే సాంకేతిక పరిజ్ఞానం వలన సమాజంలో ఆటవిక ప్రవర్తన పెరిగిపోయే అవకాశాలు ఏర్పడ్డాయి. మహిళలను, బాలికలను బెదిరిస్తూ, బాధిస్తూ, మానసిక, లైంగిక హింసలకు గురిచేస్తున్న వారిని శిక్షించడం కష్టసాధ్యంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో సాగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే మోసాలే మానవ నైజంగా మారి, హింసా ప్రవృత్తి పెరిగిపోయే అవకాశముంది.ఆన్‌లైన్‌గేమింగ్ ప్రక్రియలు వ్యసనంగా మారిపోతున్నాయి. కల్పితాలతో కూడిన కంటెంట్‌తో మానవ జీవితాలు అల్లకల్లోలమయ్యే పరిస్థితులకు టెక్నాలజీ కారణం కారాదు. ఎన్ని విజయాలు సాధించినా, ప్రపంచం వైజ్ఞానికంగా ఎంతగా ముందుకు దూసుకుపోతున్నా, శాస్త్రవేత్తల పరిశోధనలు ఆగలేదు.అనేక విషయాలపై నేటికీ విస్తృతంగా పరిశోధనలు ప్రయోగాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో మనిషి మృత్యువును కూడా జయించగలడేమో అనే నమ్మకం కలుగుతున్నది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు ఈ వాదనకు బలం చేకూర్చుతున్నాయి. భారతదేశం సాంకేతిక రంగంలో ముందుకు దూసుకుపోతున్నది. భారతదేశం ప్రతియేటా 11వ తేదీన జాతీయ సాంకేతిక దినోత్సవం జరుపుకోవడం జరుగుతున్నది. భారతదేశం 1974వ సంవత్సరంలో మొదటిసారిగా అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడం జరిగింది. 1998వ సంవత్సరం మే 11 వ తేదీన భారతదేశం ఐదు అణ్వస్త్ర పరీక్షల శ్రేణిలో మొదటిది రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో నిర్వహించడం జరిగింది.అప్పటి ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయి చొరవతో, క్షిపణి పితామహుడు ఎపిజె అబ్బుల్‌కలాం సారథ్యంలో ఈ అదు అణుపరీక్షలుజరిగాయి. ఆపరేషన్ శక్తి లేదా పోఖ్రాన్-2గా పిలవబడే ఈ అణుపరీక్షలు జరిగిన మే 11వ తేదీని భారత ప్రభుత్వం జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో రెండవదశ అణుపరీక్షలు జరగడం, ఐదున్యూక్లియర్ శ్రేణుల ప్రయోగం విజయవంతంగా నిర్వహించడంతో భారతదేశం అణ్వస్త్ర దేశాల సరసనచేరింది.పొరుగుదేశాల వలేకయ్యానికి కాలుదువ్వే సాహసం భారతదేశం ఏనాడూచేయలేదు.విశాల ప్రజాప్రయోజనాల కోసమే సాంకేతికరంగం, అణ్వస్త్ర పాటవం వినియోగపడాలి.టెక్నాలజీ అభివృద్ధికి దోహదం చేయాలి. టెక్నాలజీ సాయంతో విద్య,వైద్యం, ఆరోగ్యరంగాల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచాలి. ప్రజల విస్తృత అవసరాలు తీర్చడానికి సాంకేతికవ్యవస్థ వినియోగపడాలి.టెక్నాలజీకున్న ప్రాధాన్యత అన్నిరంగాలకు విస్తరించిన నేపథ్యంలో కేవలం అణ్వస్త్ర పాటవాన్నిబట్టి సాంకేతిక దినోత్సవం జరపడం సబబుకాదు.భారతదేశం యేటాజరుపుకునే జాతీయ సాంకేతికదినోత్సవాన్ని అణుసాంకేతిక దినోత్సవంగామార్చాలి. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం : fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
11-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 101 పేజీలు: 8+8 వెల: 6.50

తెలంగాణ సిఎం రేవంత్‌కు ఇసి నోటీసులు
తెరచుకున్న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు 6లో




శుక్రవారం మంగళగిరి పాతబస్టాండ్ వద్ద సిద్ధం బహిరంగసభలో మాట్లాడుతున్న సిఎం జగన్,హాజరైన అశేష జనవాహిని

# సంక్షేమం కావాలా! వద్దా?

### పథకాలు మీ ఇంటికి రావాలంటే వైసిపి మళ్లీ గెలవాలి
### మేనిఫెస్టోకు విశ్వసనీయత కలిగించిన పార్టీ వైసిపి
### మంగళగిరి బహిరంగసభలో సిఎం జగన్

**మంగళగిరి,మే 10,ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు మీఇంటికి నేరుగా రావాలంటే వైసీపీ గెలవాలనీ,ఎన్నికలకు రెండు,మూడు నెలల ముందు సంక్షేమ పథకాలను అందించడం లేదని,59నెలలుగా నవరత్నాల పేరుతో అన్ని సంక్షేమ పథకాలను మీ జగన్ మీకు అం దిస్తూ వస్తున్న అని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంగళగిరిలోని పాతబస్టాండ్ వద్ద సీఎం వైఎస్ జగన్ మేమంతా సిద్ధం బహిరంగ సభ నిర్వహిం చారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ నేడు జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ళ మీ ఇంటి అభివృద్ది అని అన్నారు. జగన్‌కు ఓటేస్తే ఇప్పటిలా వాలంటీర్లు వచ్చి ఇంటికే పథకాలు అంది స్తారన్నారు.చంద్రబాబుకు ఓటేయడం అంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమే అని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. గత 59 నెలల పాలనలో 2లక్షల డెభైవేల కోట్లు వివిధ పథకాలకు 130సార్లు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులకు అందజేసినట్లు తెలి పారు.తన పాలనలో అదనంగా 2లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలి పారు.మేనిఫెస్టోకు విశ్వసనీయత కలిగించిన పార్టీ ఏదైనా ఉంటే అది వైసీపీ మాత్రమే అన్నారు.ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియాలతోపాటు 6వ తరగతి నుంచి డిజిటల్ క్లాస్ రూ >>6

# సంక్షేమ నిధుల పంపిణి 13 తరువాతే

### పోలింగ్ అయ్యేదాకా ఆగాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
### పంపిణికి ప్రచారం చేయరాదని కూడా ఆదేశించిన కోర్టు



**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకూ లబ్ధిదారులకు విడుదల చేయొద్దని ఏపీ హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిధుల విడుదలపై ఈసీ గతంలో ఇచ్చిన స్టేను ఈ నెల 10 వరకూ తాత్కాలికంగా నిలిపివేసింది. దీంతో, శుక్రవారం అర్ధరాత్రి వరకూ నిధుల పంపిణీకి ఏపీ ప్రభుత్వానికి అవకాశం చిక్కినట్లైంది. అయితే, నిధుల పంపిణీని ప్రసార మాధ్యమాల్లో ప్రచారం చేయవద్దని, ఈసీ ప్రవర్తన నియమావళికి లోబడి నిధుల పంపిణీ ఉండాలని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ నెల 11నుంచి 13 వరకూ ఎటువంటి నిధులు విడుదల చేయొద్దని న్యాయస్ధానం వెల్లడించింది.గురువారం ఈ వ్యవహారంపై ఫిర్యాదుదారులు,ఎన్నికల సంఘం నడుమ హైకోర్టు అయిదు గంటల సుదీర్ఘకాలం పాటు వాదనలు జరిగాయి. హైకోర్టులో వాదనలు జరిగాయి. ఈసీ తరువు లాయర్ అవినాశ్ దేశాయ్ వాదిస్తూ వివిధ పథకాల కింద లబ్ధిదారులకు రూ.14,165 కోట్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరిందన్నారు. ఎన్నికలకు ముందు అంతపెద్ద మొత్తంలో సొమ్మును జమ చేస్తే ఎన్నికల పోటీ చేసే అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతినకుండా, లబ్దిదారుల >>6

# గిరిజన ప్రాంతాల్లో పోలింగ్ శాతం గణనీయంగా పెంచుతాం

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఉన్న ఓటర్లను తరలించేందుకు రవాణా సౌకర్యాలు కల్పించాలని అధికారుటను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముకేశ్‌కుమార్ మీనా ఆదేశించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఆదివాసి, అప్రమత్తం చేస్తున్నారు.నేడు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో వర్చువల్ విధానంలో ఆయన మాట్లాడుతూ . ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళిక అమలు అంశాల విషయంలో ప్రలోభానికి గురిచేసే కార్యక్రమాలకకు తావు లేకుండా చూడాలి. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ల నుంచి పర్యవేక్షించాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి' అని



### ఓటర్లను తరలించేందుకు రవాణా సౌకర్యాలు కల్పించాలి
### ప్రజలు కచ్చితంగా పోలింగ్‌కు వచ్చేలా చర్యలుండాలి
### సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

గిరజన పౌరులు కచ్చితంగా పోలింగ్‌కకు హాజరయ్యే దిశలో చర్యలుండాలన్నారు.కొన్ని ప్రాంతాల్లో హెలికాప్టర్‌లనూ ఏర్పాటు చేశామని, వాటిని సమర్థంగా వినియోగించుకుని పోలింగ్ శాతాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికో ఓటేసే అవకాశం కల్పించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు మరో మూడు రోజుల్లో జరగుతున్న నేపథ్యంలో జిల్లాల వారిగా అన్ని స్థాయిల అధికారులను ముఖేష్‌కుమార్‌మీనా నిర్లక్ష్యం తగదని స్పష్టం చేసారు. 'పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే ఓటర్లకు ఆటంకాలు సృష్టించొద్దు. ఈవీఎంలను తరలించే వాహనాలపై జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా నిఘా పెట్టాలి. పోలింగ్ 48 గంటల ముందు అంటే 11తేదీ సాయంత్రం 6 గంటలకు డ్రై డే ప్రారంభమవుతుంది. దానిని పక్కాగా అమలు చేయాలి. రానున్న మూడు రోజులూ ఎంతో కీలకం. ఎంతో అప్రమత్తతతో ఉండాలి. అవాంఛనీయ ఘటనలు, ఓటర్లను మీనా ఆదేశించారు.పోలీసులు నిరంతరం నిఘా పెట్టి హింసాత్మక ఘటనల్ని అడ్డుకోవాలన్నారు. 'శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విస్తరణ ప్రణాళికల్ని క్షేత్రస్థాయిలో పోలీసులు పటిష్ఠంగా అమలు చేయాలి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సకాలంలో స్పందిస్తూ తగు చర్యలు చేపట్టాలి. అనకాపల్లి, కృష్ణా, పల్నాడు, చిత్తూరు జిల్లాల్లో పలు హింసాత్కక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. భవిష్యత్తులో >>6

# చంద్రబాబు మాటలకు మోసపోకండి

పుత్తూరు బహిరంగ సభలో సిఎం జగన్ 6లో

# అక్రమ ఇసుక తవ్వకాలను ఆపండి

### సుప్రీంకోర్టు ఆదేశం



**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు కీలకంగా ఆదేశించింది. వెంటనే తమ ఆదేశాలను అమలు చేయాలని సూచించింది. అక్రమ తవ్వకాలు జరుగుతున్న ఫిర్యాదులపై స్పందించారా ?.క్షేత్ర స్థాయిలో అభియోగాలు నిజం కాదా అనే దిశలో పరిశీలించారా? అని సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.ఫిర్యాదులను స్వీకరించడం,ఆపై పరిశీలన లేకుండా నిర్ణయాలు కాగితాలకే పరిమితం చేయడం సరికాదని స్పష్టం చేసింది. అక్రమ ఇసుక తవ్వకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగి చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే గుర్తించినందున తవ్వకాలు నిలిపివేశారా?.లేదా!.అనేది తనిఖీ చేయాలని సూచించింది. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. మీ చర్యలు అన్నీ కాగితాలపైనే ఉన్నాయని.. క్షేత్రస్థాయిలో కనిపించవని న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్రమ తవ్వకాలు వెంటనే ఆపాలని అనుమతి ఉన్న చోట కూడా యంత్రాలను ఉపయోగించవద్దని గత నెల 29న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత కూడా తవ్వకాలు జరిగాయంటూ తేదీ, సమయం, ఇసుక రవాణా చేస్తున్న వాహనాల ఫోటోలను ఎన్జీవో నేత నాగేంద్రకుమార్ సుప్రీం కోర్టు ముందుంచారు. ఇది వాస్తవమేనని, అధికారులు సైతం వీటిని స్వయంగా వెళ్ళి ధృవీకరించుకోవాలని సూచించింది. న్యాయస్థానం ఉత్తర్వులను సైతం పట్టించుకొని అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు.

# కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిలు



### 21 రోజులు మంజూరు చేసిన సుప్రీంకోర్టు
### వ్యతిరేకించిన ఇడి

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి నెలన్నరకు పైగా తీహాడ్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు పార్లమెంట్ ఎన్నికల వేళ భారీ ఊరట లభించింది. కేజ్రీవాల్‌కు 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ శుక్రవారం నాడు సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఈడీ అధికారులు అభ్యంతరం తెలపగా సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.

పార్లమెంట్ ఎన్నికల సమయంలో గత మార్చినెల 21వ తేదీన అరెస్టయిన ఆప్ అధినేత,ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తమ పార్టీ తరపున ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు ఎట్టకేలకు అవకాశం దక్కింది. పార్లమెంట్ ఎన్నికల్లో తన పార్టీ తరపున ప్రచారం చేసేందుకు వీలుగా తనకు కొన్ని రోజులు మధ్యంతర బెయిల్ ఇవ్వాల >>6

# రాష్ట్రానికి తరలివస్తున్న ఎన్ఆర్ఐలు

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న తరుణంలో విదేశాల్లో ఉన్న ఆంధ్రులు భారీగా రాష్ట్రానికి తరలివస్తున్నారు.ఈ పర్యాయం రాష్ట్రంలో అధికార వైకాంగ్రెస్ పార్టీ, టీడీపీ.జనసేన,బిజెపి కూటమి నడుమ తీవ్రస్థాయిలో పోటీ జరుగుతుంది. ఈ నేపథ్యంలో విదేశాల్లో ఉన్న ఆయా పక్షాల అభిమానులు ఎన్నికలపట్ల ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో విదేశాల నుంచి నేరుగా విజయవాడ, విశాఖ విమానాశ్రయాలకు ఎన్ఆర్ఐలు చేరుకుంటున్నారు.ఇక్కడనుంచి డోమెస్టిక్ విమాన సదుపాయం ఉన్న కడప, రాజ >>6

# ప్రచారానికి నేటితో తెర

### 13న ఉద్యోగులకు వేతనంతో సెలవు

**విజయవాడ.మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారంతో ముగుస్తుంది.దీంతో ఎన్నికల కమిషన్ మద్యం దుకాణాలను ఆ రోజు సాయంత్రం నుంచి పోలింగ్ ముగిసే వరకు ముసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ నిర్దేశిత గడువును మించి ప్రచారం మైకుల రూపేణగాని,ఇతర రీతుల్లోగాని చేయకూడదని ఎన్నికల కమిషన్ హెచ్చరించింది.ఈ నెల13న ప్రభుత్వ ఉద్యోగులకు.ఉపాధ్యాయులకు, కార్మికులకు వేతనంతో కూడిన శెలవుదినంగా పరిగణించాలని ఆదేశించింది.దీంతో రాజకీయ పక్షాలు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ప్రచారాన్ని ముమ్మరం చేసారు.రాష్ట్రమంతటా సీఎం జగన్,మాజీ సీఎం చంద్రబాబు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల.సీపీఐ నేతలు కె.రామకృష్ణ,కె నారాయణ,సీపీఎం జాతీ యకార్యదర్శి సీతారామ్ ఏచూరి, బివి రాఘవులు, బిజెపి >>6

# ప్రజలను బెదిరిస్తున్న బాబు



### ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో అవాకులు, చవాకులు
### విషప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు: సజ్జల

**విజయవాడ,మే 10,ప్రభాతవార్తప్రతినిధి:** ల్యాండ్ టైటిల్ యాక్ట్ అంటూ జనాన్ని చంద్రబాబు భయపెడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు కావాలంటే ముందు భూమి సర్వే పూర్తి కావాలన్నారు. మోడీ ప్రభుత్వంలోని నీతి అయోగ్ సిఫారసుతోనే ల్యాండ్ టైటిల్ యాక్ట్ వచ్చిందన్నారు. చంద్రబాబు దివాళా తీశారని అందుకే విష ప్రచారం చేస్తున్నారని మండపడ్డారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ చెత్త అని మోడీ, అమిత్ షాతో చెప్పించాలని ఆయన సవాల్ విసిరారు. అప్పుడు ఎందుకు ఆమోదం తెలిపారు. ఇప్పుడు అడ్డగోలుగా ప్రచారానికి చంద్రబాబు ఎందుకు దిగారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పుడు అధికారంలోకి వస్తే మద్దతు ఇచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తా అంటున్నారని ఆయన చెప్పుకొచ్చారు. రిజిస్ట్రేషన్‌లపై కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందమూరి బాలకృష్ణ వైజాగ్‌లో స్థలం కొన్నారు. చంద్ర బాబు చెప్పే ప్రకారం అది ఆయన ఆస్తి కాదన్నారు. పవన్ కళ్యాణ్ ఫిబ్రవరి నెలలో ఆస్తి కొన్నారు. మరి ఆ ఆస్తికి ఏం అయ్యిందంటూ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ స్టాంప్ కలెక్షన్ 2016-2017 నుంచి మొదలు అయ్యిందని అప్పుడు అధికారంలోకి ఉన్నది చంద్ర బాబు నాయుడు అని ఆయన తెలిపారు. ఈ స్టాంపింగ్ విధానం 24 రాష్ట్రాల్లో కొనసాగుతుందన్నారు.

ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వ్యవస్థల మీద నమ్మకం లేని ఉగ్రవాదుల చర్యలా చంద్రబాబు తీరు ఉందని వివరిం చారు. చంద్రబాబు ఇచ్చిన ఆరు హామీల అమలు చేయలేనని ఆయనకు తెలుసని అం దుకే ప్రజల్లో అపోహాలు భయాందోళనలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. భూ సమగ్ర సర్వే పూర్తి అయి..గైడ్ లైన్స్ వచ్చిన తర్వాత ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు లోకి వస్తుందని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ బిల్లు సమయంలో అసెంబ్లీలో టీడీపీ ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారిని విమర్శించారు.

2019జులైలో అసెంబ్లీలో టీడీపీ పయ్యావుల కేశవ్ మద్దతుగా మాట్లాడారన్నారు. ఈ బిల్లు వచ్చినప్పుడు అసెంబ్లీలో టీడీపీ సభ్యులు 13మంది ఉన్నారన్నారు. ఈ బిల్లు సమయంలో కౌన్సిల్‌లో నారా లోకేష్ ఉన్నారన్నారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్ వచ్చిన తరవాత ప్రభుత్వమే ఈ ప్రాపర్టీకి గ్యారెంటీ అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.

సాధారణ ఎన్నికలు - 2024
లోక్‌సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు 2024
మీ ఓటరు సమాచార స్లిప్ అందినదా?
లేనిచో బిఎల్ఒ ని సంప్రదించండి
ఎన్నికల తేది : 13 మే, 2024
మీ పోలింగ్ స్టేషన్ లొకేషన్ మరియు బిఎల్ఒ వివరాలు తెలుసుకోండి
VHA App\electoralsearch.eci.gov.in
కాల్ 1950 టోల్ ఫ్రీ
QR కోడ్‌ను స్కాన్ చేయండి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

11-5pg6exHMNWJQE.qxd:11-5pg6exHMNWJQE.qxd 11/05/24 12:21 AM Page 1






శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బిస్టేడియంలో జరిగిన సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న పిఎం మోడీ

# పవన్ ప్రచారానికి చిరంజీవి వెళ్లడం లేదు

## అటువంటి ఆలోచన లేదన్న చిరంజీవి, భారతరత్నకి ఎన్‌టిఆర్ అర్హుడన్న చిరు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తరపున ప్రచారం చేయడానికి మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవి వెళ్లడంలేదు. తాను రాజకీయాలకు అతీతుడనని పద్మవిభూషణ్ చిరంజీవి అన్నారు. గురువారం రాత్రి భారత రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ స్వీకరించిన చిరంజీవి శుక్రవారం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడారు. తాను రాజకీయాలకు అతీతంగా ఉంటానని తెలిపారు. తన తమ్ముడు పవన్ కళ్యాణ్‌కి మద్ధతుగా పిఠాపురం వెళుతున్నాననే ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పిఠాపురంలో ప్రచారానికి తాను రావాలని కళ్యాణ్ కోరుకోడన్నారు. తన సోదరుడు రాజకీయంగా ఎదగాలని వారి కుటుంబం మనస్ఫూర్తిగా కోరుకుంటుందన్నారు. కుటుంబ సభ్యుడిగా పవన్ కళ్యాణ్‌కి మద్ధతుగా తాను వీడియో విడుదల చేశానని.. అతను గెలిచి ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. స్వర్గీయ ఎన్‌టీ రామారావు భారతరత్నకి అర్హులని ఏపీలో కూటమి ప్రభుత్వం వస్తే ఎన్‌టీఆర్‌కి భారతరత్నపై ఆలోచన చేయాలన్నారు చిరంజీవి.

# ప్రచారానికి నేటితో తెర

>> నేతలు విస్తృత ప్రచారం చేసారు. ఎన్నికల కమీషన్, పోలీసులు పెట్టిన నిఘాకు పలు ప్రాంతాల్లో తగినఆధారాలు లేకుండా తీసుకునివెళ్తున్న రూ.100కోట్లుపైగా నగదు, రూ.32కోట్లు విలువైన మద్యం, ఇతర ప్రలోభ బహుమతులను సీజ్ చేసారు. ఎన్నికల మరో 72గంటల తరువాత జరుగనున్న నేపథ్యం రాష్ట్ర, కేంద్ర పోలీసు బలగాలు, సాయుధదళాలు పల్లెలనుంచి నగరాల వరకు మోహరించి ఉన్నాయి. రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలకు. 25 పార్లమెంటు స్థానాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది.

# రాష్ట్రానికి తరలివస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

>> మంగ్రి, తిరుపతిలకు చేరుకుంటున్నారు. దీంతో విమానాశ్రయాలు రద్దీగా ఉండటమే కాకుండా క్యాబ్‌లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది, జాతీయ రహదారులు ఎన్‌ఐఆర్‌లు ప్రయాణిస్తున్న వాహనాలతో రద్దీగా ఉన్నాయి.

## గిరిజన ప్రాంతాల్లో పోలింగ్ శాతం గణనీయంగా పెంచుతాం

>> అలాంటివి పునరావృతం కాకుండా చూడాలి' అని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సూచించారు.

# చంద్రబాబు మాటలకు మోసపోకండి

## పుత్తూరు బహిరంగ సభలో సిఎం జగన్

**పుత్తూరు, మే 10 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు హయాంలో అమలు కాని పలు సంక్షేమ పథకాలు తన 59 నెలల పాలనలో అమలయ్యాయని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు ఆచరణ సాధ్యం కాని హామీలతో అబద్దాలు చెబుతారని, వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నగరి నియోజకవర్గంలోని పుత్తూరు పట్టణంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జగన్‌కు ఓటేస్తే ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయన్నారు. టిడిపికి ఓటేసి మోసపోవద్దన్నారు. చంద్రబాబు గత చరిత్ర చూస్తే ఈ విషయం అర్ధమవుతుందన్నారు. ప్రస్తుతం కూడా చంద్రబాబు సాధ్యం కాని హామీలతో మ్యానిఫెస్టో ప్రకటించారని తెలిపారు. చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తల పెట్టడమేనన్నారు. రాష్ట్ర చరిత్రలో మొదటి సారిగా మహిళలకు వివిధ పథకాల ద్వారా రూ. 2,70,000 వేల కోట్ల రూపాయలు అందించానని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాల ద్వారా మహిళల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేశామని తెలిపారు. మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ అవడం గతంలో ఎప్పుడైనా జరిగిందా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం వచ్చే వరకూ రాష్ట్రంలో 4 లక్షల ఉద్యోగాలున్నాయి. గత 59 నెలల కాలంలో తాను మరో 2,31,000 ఉద్యోగాలిచ్చానని తెలిపారు. ఎన్నికల ముందు రంగు రంగుల కాగితాల్లో మ్యానిఫెస్టోలు ముద్రించి, ఎన్నికలనంతరం చెత్తబుట్టలో మ్యానిఫెస్టోలు పడేసే రోజుల నుంచి తాను మ్యానిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావిస్తూ మ్యానిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలలో మ్యానిఫెస్టోకు విశ్వసనీయత తీసుకువచ్చిందని తాను మాత్రమేనని తెలిపారు.

**పేదవాడికి గుర్తుండే పథకం ఒక్కటైనా టిడిపిలో అమలైందా:** మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పరిపాలనలో ఒక్క పేదవాడికైనా గుర్తుండే పథకం అమలు చేశారా అని ప్రశ్నించారు. పేదవారికి పనికిరాని పాలన చంద్రబాబుదని పేర్కొన్నారు. 2014లో చంద్రబాబు మ్యానిఫెస్టోలో చెప్పిన ఏమీ అమలు చేయలేదన్నారు. 87,612 కోట్ల రైతు రుణ మాఫీ చేయలేదన్నారు. 14,205 కోట్లలో పొదుపు సంఘాల మహిళలకు ఒక్క రూపాయైనా మాఫీ కాలేదన్నారు. ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద 25,000 వేలు బ్యాంక్‌లో వేస్తామని, చంద్రబాబు ఒక్క రూపాయి కూడా వేయలేదన్నారు. ప్రతి నెల 2000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని వారిని మోసం చేశారని ఆరోపించారు. అర్హులైన వారికి మూడు సెంట్ల స్థలం, పక్కా ఇల్లు... అని చెప్పి ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. పేదవాడి భవిష్యత్ మారాలన్నా, లంచాలు, వివక్ష లేకుండా పథకాలు అమలు కావాలంటే వైసిపికి ఓటేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నగరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.కె.రోజా, చిత్తూరు ఎంపి అభ్యర్థి రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కవిత బెయిల్ పిటిషన్ ఇంతకు ముందు సిబిఐ ప్రత్యేక కోర్టులో డిస్మిస్ అవడం తెలిసిందే. ఈ పిటిషన్‌ను ఈడీతో పాటు సిబిఐ కూడా వ్యతిరేకించ డంతో సిబిఐ ప్రత్యేక కోర్టు కొట్టివేయడం విదితమే. దీనిని కవిత సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఈ పిటిషన్ శుక్రవారం ఉదయం విచారణకు వచ్చింది. కాగా కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినిపించడానికి, కౌంటర్ దాఖలు చేయడానికి తమకు కొంత సమయం కావాలని ఈడీ అధికారులు కోర్టును కోరా రు. ఈ సందర్భంగా న్యాయమూర్తి స్వరణ కాంత శర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని, దీనిపై విచారణ తరువాత నిర్ణయాన్ని ప్రకటిస్తామని పేర్కొన్నారు. రెండు వారాలలోగా ఈడీ అధికారులు తమ వాదనలు వినిపించాలని, కౌంటర్ దాఖలు చేయాలని న్యాయమూర్తి చెప్పడంతో పాటు దీనిపై తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేశారు.

# తెరచుకున్న కేదార్‌నాథ్ ఆలయ తలుపులు

**డెహ్రాడూన్, మే 10:** దేశంలోని పవిత్రపుణ్యక్షేత్రాల్లో ఒకటిగా అలరారుతున్న కేదార్‌నాథ్ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. ఆరునెలల విరామం తర్వాత శుక్రవారం ఆలయం తెరిచి పూజలు నిర్వహించారు. మొదటి పూజ ప్రధాని నరేంద్రమోడీపేరుమీద నిర్వహించినట్లు ముఖ్యమంత్రి పుష్కర సింగ్‌ధామి అన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలోనే ఆలయతలుపులు తెరిచి భక్తులందరికీ స్వాగతం పలికారు. చార్‌ధామ్ తీర్థయాత్రకు బయలుదేరేవారందరికీ సురక్షితమైన సంతృప్తికరమైన ప్రయాణంకోసం ప్రార్థనలుచేసారు. దేశం నలుమూలలనుంచి మాత్రమేకాకుండా ఇతరదేశాలనుంచి కూడా భక్తులుయాత్రీకులు ఈ తీర్థయాత్రకోసం వేచి ఉంటారు.

# సంక్షేమ నిధుల పంపిణీ 13 తరువాతే

>> ను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సొమ్మును జమ చేసే విషయంలో రెండు మూడు రోజులు వేచి చూస్తే వచ్చే నష్టమేమీ లేదన్నారు. కరువు మండలాలు, బాధిత రైతులను ప్రభుత్వం ఆరు నెలల కిందట గుర్తించిందని, ఇప్పటివరకూ సొమ్ము జమ చేయకుండా పోలింగ్ తేదీకి రెండు మూడు రోజుల ముందు సొమ్ము జమచేస్తే ఎన్నికలను ప్రభావితం చేసినట్టు అవుతుందని తెలిపారు. ఈసీ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఏపీ ప్రభుత్వం వ్యాజ్యం దాఖలు చేయలేదని, లబ్ధిదారులే పిటిషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, కొత్త పథకాలతో పాటు అమలులో ఉన్న పథకాలకూ వర్తిస్తుందని చెప్పారు. పథకాలకు నిధుల విడుదల చేస్తున్నట్టు ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఈసీ ప్రస్తావించింది. అయితే, సొమ్ము జమచేయడంలో ఇంత జాప్యం ఎందుకు జరిగిందో తెలియజేస్తూ ప్రభుత్వం సమర్పించిన వినతిలో పేర్కొన్న కారణాలు సహేతుకంగా లేవని ఈసీ తరఫు లాయర్ పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ విషయంలో ఆరు నెలలు వేచి చూసిన వారు మరో మూడు నాలుగు రోజులు వేచి చూడలేరా అని అన్నారు. ఒకటి రెండు రోజుల వ్యవధిలో వేల కోట్లు జమ చేస్తే ఎన్నికలపై ప్రభావం పడుతుందని అన్నారు. ఈ వాదనలను ముగించిన హైకోర్టు తీర్పును రిజర్వు చేసినట్లు ప్రకటించింది. అయితే రాత్రి పొద్దు పోయే సందర్భంలో తీర్పును వెల్లడించి, ఇసి ఉత్తర్వుల అమలుపై నేడు ఒక్కరోజు స్టేను విధించింది. గతంలో ఈనెల 13న పోలింగ్ ముగిసే వరకూ సంక్షేమ పథకాల నిధుల సొమ్ము రూ.14,165 కోట్ల పంపిణీని నిలిపివేస్తు ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ౨ లబ్ధిదారులు తమ వాదనలు వినిపిస్తూ ఇప్పటికే అమలవుతున్న పథకాల నిధులను నిలుపుదల చేయాల్సిన అవసరం లేదని ఈసీ నియమావళి స్పష్టం చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల కోడ్ పాత పథకాలకు వర్తించదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ నిధుల లభ్యతను బట్టి సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. నిధుల పంపిణీకి అనుమతి కోరుతూ స్క్రీనింగ్ కమిటీ పంపిన ప్రతిపాదనకు సకాలంలో నిర్ణయం వెల్లడించకుండా ఈసీ జాప్యం చేసిందన్నారు. నిధుల జమకు అనుమతివ్వాలని కోరారు. సంక్షేమ నిధుల పంపిణీపై కోర్టు విధించిన స్టే ఈ రాత్రి 12గంటల వరకు మాత్రమే ముగుస్తుంది. అయితే నిధులను ప్రభుత్వం ఏ మేరకు విడుదల చేసిందనే విషయంపై స్పష్టత లేదు. నేటి ఉదయానికి ఈ అంశంపై అధికారులు సాంకేతికంగా పాట్లు పడుతున్నట్లు సమాచారం.

# కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిలు

>> ని కేజ్రీవాల్ సుప్రీం కోర్టును అభ్యర్థించడం తెలిసిందే. అయితే దీనిని ఈడీ అధికారులు తీవ్రంగా వ్యతిరేకించడం విదితమే. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ ప్రధాన నిందితుడని, ఈ కేసు విచారణ కీలక దశలో వున్నందున ఆయనకు ఎలాంటి బెయిల్ ఇవ్వరాదని ఈడీ అధికారులు కోర్టును కోరారు. అయితే కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ దీనిని వ్యతిరేకించడంతో పాటు ఈడీ అధికారులు అనవసర ఊహాగానాలు చేస్తున్నారని మండిపడ్డారు. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చే విషయంలో వారం రోజుల క్రితమే సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఒకవేళ కేజ్రీవాల్‌కు బెయిల్ ఇస్తే ఆయన ఎలా వ్యవహరించాలనే దానిపైనా సూచనలు చేసింది. ప్రజల చేత ఎన్నుకోబడిన ఓ ముఖ్యమంత్రిని ఐదేళ్లకు ఒకసారి వచ్చే పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకోకుండా అడ్డుకోవడం సరైంది కాదని పేర్కొంది. దీనిని కూడీ ఈడీ అధికారులు వ్యతిరేకించగా ఇరువర్గాల వాదనల అనంతరం సుప్రీం కోర్టు తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. కాగా శుక్రవారం మధ్యాహ్నం కేజ్రీవాల్‌కు 21 రోజుల మధ్యంతర బెయిల్ ఇస్తూ సుప్రీం కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే సుప్రీం కోర్టు తీర్పుపై ఈడీ అధికారులు మరోసారి అభ్యంతరం తెలిపారు. అయితే ఈడీ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏడాదిన్నర నుంచి లిక్కర్ స్కాంపై దర్యాప్తు సంస్థలు విచారిస్తున్నాయి, గత మార్చి నెలలో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు, ఇప్పుడు ఎన్నికల వేళ 21 రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇచ్చినంత మా త్రాన పెద్దగా తేడా ఏమీ వుండదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. మొదట కేజ్రీవాల్‌కు జూన్ ఐదవ తేదీ వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యా యవాద అబిషేక్ సింఘ్వీ కోరగా, సుప్రీం కోర్టు మాత్రం జూన్ ఒకటవ తేదీవరకే ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. 50 వేల రూపాయల పూచీకత్తుతో పాటు అంతే మొ త్తంలో ఒకరి ష్యూరిటీపై ఈ బెయిల్‌ను సుప్రీం కోర్టు ఇచ్చింది. జూన్ రెండవ తేదీన లొంగిపోయి ఆయన తిరిగి జైలుకు వెళ్లాల్సి వుంటుందని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆదేశించింది. మధ్యంతర బెయిల్ ఇచ్చిన సందర్భంగా కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు కొన్ని సూచనలు చేసింది. కేజ్రీవాల్ సిఎం కార్యాలయానికి కానీ, ఢిల్లీ సచివాలయానికి కానీ వెళ్లరాదని, లిక్కర్ స్కాంపై ఎక్కడా దేని గురించి మాట్లాడవద్దని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అధికారిక ఫైళ్లు చూడవద్దని, సాక్షులతో మాట్లాడవ ద్దని కోరింది.

**తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ విడుదల...ఘన స్వాగతం పలికిన ఆప్ అభిమానులు**

కాగా లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన తరువాత దీనికి సంబంధించిన ప్రక్రియను ఆప్ నేతలు వెంటవెంటనే పూర్తి చేయడంతో శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆప్ నేతలు కేజ్రీవాల్‌కు ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా ఆప్ కార్యాలయానికి తీసుకువెళ్లారు.



కేజ్రీవాల్‌కు బెయిల్ లభించిన సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో మిఠాయిలు పంచుకుంటున్న ఆప్ కార్యకర్తలు

# సంక్షేమం కావాలా! వద్దా?

>> మలు ఏర్పాటు చేశామన్నారు. చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. అక్కా, చెల్లెమ్మలకు ఆదాయ మార్గం చూపించేందుకు ఆసరా, సున్నావడ్డీ, కాపు నేస్తం, ఈబిసి నేస్తంతోపాటు 31లక్షల ఇళ్ళ పట్టాలు వాళ్ళపేరు మీదే రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిపారు. అవ్వా తాతలకు ఇంటికే రూ.3వేల పెన్షన్ ఇచ్చినట్లు తెలిపారు. రైతన్నలకు పెట్టుబడి కోసం మొట్టమొదటి సారిగా రైతు భరోసా వంటి ఎన్నో పథకాలు ఇచ్చామన్నారు. ఏ పేదవాడు వైద్యంకోసం అప్పుల బారిన పడకూడదని మొట్టమొదటి సారిగా 59నెలల్లో 25లక్షల వరకు ఉచితంగా వైద్యం అందేవిధంగా ఆరోగ్యశ్రీ విస్తరించామన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా 600కు పైగా సేవలు అందించే గ్రామ సచివాలయాలు, ఇంటికే వచ్చి సేవలు అందించే వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశామన్నారు. 2014లో చంద్రబాబు, బిజెపి, జనసేనలు ఉమ్మడిగా ఇచ్చిన మ్యానిఫెస్టో ఎక్కడైనా అమలు జరిగిందా అని ప్రశ్నించారు. నేడు అదే చంద్రబాబు మళ్ళీ కూటమిగా ఏర్పడి అమలు చేయడానికి అవకాశంలేని సూపర్ 6పథకాలను చూపుతూ ప్రజలు మభ్యపెడుతున్నారన్నారు. మంగళగిరి ప్రాంతంలో బిసి సామాజిక వర్గానికి చెందిన ప్రజానీకం అత్యధికంగా ఉన్నందున రెండుసార్లు ఎమ్మెల్యేగా మంగళగిరిలో గెలిచిన ఆర్కేని ఆగమని బీసీల కోసం సీటును త్యాగం చేయాల్సిందిగా చెప్పి లావణ్యకు మంగళగిరి సీటును ఇచ్చానన్నారు. అయితే బిసి సామాజిక వర్గానికి చెందిన మురుగుడు లావణ్యపై సులువుగా గెలవచ్చన్న ఉద్యేశ్యంతో మంగళగిరి లోనే పోటీచేసి తన మందీమార్బలంతో ఓట్లను కొను గోలు చేసి గెలవచ్చన్న దురుద్దేశ్యంతో లోకేష్, చంద్రబాబు ఉన్నారన్నారు. ఓట్ల కోసం భారీగా ప్రలోభాలు పెట్టేందుకు కోట్ల రూపాయలు వెచ్చించేందుకు సిద్దంగా ఉన్నారని, ఆ నగదు అంతా ప్రజల సొమ్మని వారు ఓటుకు ఎంతిచ్చినా తీసుకోవాలని ఓటు మాత్రమే తమకు మేలు జరిగేవారికి వేసి గెలిపించాలని జగన్ పిలుపునిచ్చారు. మళ్ళీ వాలంటీర్లు మీ ఇంటికే రావాలన్నా అవ్వతాతలకు నెలనెలా 1వ తేది ఫించన్‌చేతికి రావాలన్నా, ఇప్పుడు వస్తున్న పథకాలు కొనసాగాలన్నా రాష్ట్రమంతా వైసీపీ ని గెలిపించాలని కోరారు. గుంటూరు ఎంపిగా పోటీ చేస్తున్న కిలారి రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్యను ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే అభ్యర్థి లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రుకమల, వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులుగంజి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి ఇసి నోటీసులు

## కెసిఆర్‌పై వ్యక్తిగత దూషణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. మాజీ సిఎం కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్‌ఎస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన ఈసీ... ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు సిఎం రేవంత్‌కి నోటీసులు జారీ చేసింది. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభల్లో మోడల్ కోడ్‌ను ఉల్లంఘిస్తూ కెసిఆర్‌ను వ్యక్తిగతంగా దూషించేలా సిఎం రేవంత్‌రెడ్డి అసభ్య పదజాలంతో మాట్లాడారని బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌రెడ్డి చేసిన ఫిర్యాదుపై ఈసీ చర్యలు తీసుకుంది. దీనిపై 48 గంటల్లో సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగా ఎలాంటి వివరణ రాని పక్షంలో... తదుపరి సూచన లేకుండా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# తెలంగాణకు ఇక కొత్త దశ, దిశ

## త్రిబుల్ ఆర్ టాక్స్, రజాకార్ టాక్స్‌లను తిప్పికొట్టండి

## జూన్ 4 తర్వాత భారత్ విరోధులు పారిపోక తప్పదు

### ఆ మూడు పార్టీలను ప్రజలు వద్దంటున్నారు

### ఎల్‌బి స్టేడియం సభలో ప్రధాని మోడీ



శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన భారీ బహిరంగ సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే10:** తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు బిజెపి కట్టుబడి ఉందని, ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్, ఎంఐఎం వద్దని ప్రజలు నిశ్చయించుకున్నారని, బిజెపిని గెలిపించుకోవాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. ఉమ్మడి పౌరస్మృతి విరోధులు, ఆర్టికల్ 370 రద్దు వ్యతిరేకులు, ఓట్ జిహాద్ వాళ్లు పారిపోక తప్పదని దుయ్యబట్టారు. మధ్య తరగతి ప్రజల కలను బిజెపి సర్కార్ నెరవేరుస్తోం దని, గత పదేళ్లలో ఎన్నో సమస్యలను ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని తెలిపారు. డిజిటల్ రంగంలో, అంకుర సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ అని, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో కాంగ్రెస్‌ది ట్రాక్ రికార్డ్ అని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయని, వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేదని అంటూ దిల్‌సుక్‌నగర్ బాంబు పేలుడు సంఘటనను వివరించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎక్కడైనా భోజనం చేయాలన్నా, అల్పహారాలు తినాలన్నా అక్కడ బాంబు పేలుళ్ల సంఘటనలు చోటు చేసుకోవడంతో కుటుంబాలు ప్రాణాలు కోల్పోయన్నారు. గతంలో బాంబు పేళుళ్లు జరిగేవి... ఇప్పుడు జరుగుతున్నాయా? ఢిల్లీలో బలమైన ప్రభుత్వ ఉండటంతో వచ్చే పేలుళ్లు ఆగిపోయాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే మళ్లీ పాత రోజులను ఆహ్వానించడమే.. మీ సంపదను లాక్కునేవారు కావాలా? సంపదను పెంచేవారు కావాలా? అని ప్రశ్నించారు. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నా రని, కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారని, దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర అని పేర్కొన్నారు. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారని, శ్రీరాముడిని పూజిం చడం దేశ ద్రోహమా? అని ప్రశ్నించారు. అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్ధాంతం, భారత్‌ది వసుధైక కుటుంబమన్నారు. బుద్ధం శరణం గచ్చామి... ప్రజాసేవే భగవాన్ సేవ... నరుడే నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతమన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ విముక్తి దివస్‌ను నిర్వహించలేదన్నారు. బిజెపి ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింద న్నారు. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదనేది బిజెపి సిద్ధాంతమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ వచ్చినప్పటి నుంచి ఆర్‌ఆర్ ట్యాక్స్ మొదలైందని, రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులను ఏటిఎంగా మార్చుకున్నారన్నారు. ఇప్పుడు కొత్తగా ట్రిబుల్ ఆర్ (ఆర్‌ఆర్‌ఆర్) ట్యాక్స్ కూడా మొదలైంద న్నారు. మూడో ఆర్ అంటే... రజాకార్ ట్యాక్స్ అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఏమీ ఇవ్వలే దని కాంగ్రెస్ అంటోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 4 వందే భారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరి జన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు? అని మోడీ ప్రశ్నించారు.

బిజెపి అధికారంలోకి వచ్చాక... ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని, రిజర్వేషన్లపై హైదరాబాద్ వేదికగా మోడీ మరోసారి క్లారిటీ ఇచ్చారు. నాకు హైదరాబాద్ చాలా ప్రత్యేకం, బిజెపి గెలిపించుకోవాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ వద్దు, బిఆర్‌ఎస్ వద్దు, మజ్లీస్ వద్దు అంటూ ఒక్కటే మాట వినిపిస్తోందన్నారు బహిరంగ సభ వేదికపైనుంచి సికింద్రాబాద్ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి, హైదరా బాద్ అభ్యర్థి మాధవీలత, భువనగిరి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, మల్కాజ్‌గిరి అభ్యర్థిఈటల రాజేందర్‌ను పరిచయం చేసి వారికి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రధాని మోడీ కోరారు. బిజెపి అభ్యర్థులగెలుపుకోసం ఇంటింటికి వెళ్లి తనమాటగా ప్రచారం చేయాలని, ప్రజల నుంచి ఆశీర్వాదం తీసుకోవాలని కార్యకర్తలనుకోరారు. ఎల్‌బి స్టేడియంలో సభ ముగిసిన అనంతరం బేగంపేట విమానాశ్రయంనుంచి భువనేశ్వర్‌కు వెళ్లిపోయారు.

**ప్రధాని మోడీ సభా వేదిక మీదకు రాజాసింగ్‌కు నో ఎంట్రీ**

ఎల్బీ స్టేడియంలో ప్రధాని మోడీ సభా వేదిక మీదకు రాజాసింగ్‌కు ఎంట్రీ లభించలేదు. లిస్ట్‌లో తన పేరు లేకపోవడంతో వేదిక మీదకు అనుమతించలేదని రాజాసింగ్ వెల్లడించారు. నిర్దేశించిన సమయం కంటే ఆలస్యంగా వచ్చిన కారణంగా అనుమతిచలేదని పోలీసులు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 11-05-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
చవితి రా.2.04, మృగశిర ఉ.10.14,
వర్జ్యం సా.6.42-8.19
దు.సా.ఉ.5.45-7.25
శుభసమయం ఉ.10.35-12.18,
సా.6.38-8.51
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** విందు,వినోదాలలో పాల్గొంటారు. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృషభం :** మిత్రుల నుండి ధనలాభం పొందుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** బంధుమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. స్వల్పధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. నూతన విద్యలపై ఆసక్తి కలిగివుంటారు.

**సింహం :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దైవ దర్శనం చేసుకుంటారు.

**కన్య :** కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**తుల :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. వస్తులాభాలు పొందుతారు. దైవ చింతన కలిగివుంటారు.

**ధనుస్సు:** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహనయోగం పొందుతారు.

**కుంభం :** ఆరోగ్యం వాహనాల విషయాలలో మెలకువ అవసరం. స్థిరాస్థి కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**మీనం :** కళత్ర ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. మనో బలంతో కార్యజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైభవంగా మహాలక్ష్మి ఉత్సవం

అగళి, మే 10 ప్రభాతవార్త



రత్నగిరిలో వెలసిన పురాతన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి వేడుకలను గత నెల రోజులుగా వివిధ రూపాల్లో దేవిని అలంకరించి పూజలు నిర్వహిస్తారు. నెల రోజుల క్రితం అమ్మవారి రథోత్సవం వైభవంగా పూర్తి అయినా నేటికీ భక్తులు తండోప తండాలుగా రత్నగిరి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అమ్మవారికి శుక్రవారం ప్రీతికరమైన రోజు కావడంతోపాటు అక్షయ తృతీయ కావడంతో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ప్రత్యేకంగా మహాలక్ష్మి అమ్మవారికి గన్నేరు పూలతో అలంకరించిన హారతులంటే ఇష్టం. మ హిళలు హారతులను దేవాలయం చుట్టూ మూడు ప్రదక్షిణల అనంతరం గన్నేరు పూలను దేవాలయంపైకి వేయడం ఆనవాయితీ. అలా హారతులను పట్టి గంగపూజ జరిపితే అన్ని మంచి జరుగుతాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా ఐశ్వర్యం సిద్దిస్తుందని, ఆరోగ్యం భాగుంటుందని దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని భక్తుల విశ్వాసం.

## ఘనంగా బసవ జయంతి ఉత్సవం

అగళి, మే 10 ప్రభాతవార్త



బసవ జయంతిని పురస్కరించుకుని (అక్షయ తృతీయ) మండల కేంద్రమైన అగళితోపాటు జంగమరపల్లి గ్రామంలో బసవజయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. లింగాయత్ కులానికి చెందిన వారు బసవ దేవతను తమ కుల దైవంగా భ్రావించి పూజలు చేస్తారు. అగళి పురాతన బసవన గుడి వద్ద బసవన మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయం మొత్తం మామిడి, అరటి తోరణాలతో అలంకరించడంతోపాటు మహిళలు ప్రత్యేకంగా భోనాలను (హారతులను) బసవునికి పట్టారు. గన్నేరు పూలతో హారతులను అలంకరించి మహిళలు పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి అనంతరం శంకరేశ్వరస్వామి దేవాలయంలో కూడా స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. మహా మంగళ హారతి అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశ్వారు. భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా జంగమరపల్లి గ్రామంలో సైతం అతి పెద్దగా ఉన్న రాతి బసవ విగ్రహాన్ని సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## యువతి ఆత్మహత్య

రామగిరి, మే 10 ప్రభాతవార్త



మృతి చెందిన పావని

మండలంలోని కుంటిమద్ది గ్రామానికి చెందిన పావని (21) డా/ఆఫ్ లేట్ ముత్యాలప్ప అను అమ్మాయి తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలియజేశారు. పావనికి ఒక అక్క, ఒక తమ్ముడు, ఒక చెల్లెలు ఉన్నారు. పావని తల్లి పేరు శకుంతల. వీరు ఎన్ఎస్ గేట్ వద్ద చికెన్ వ్యాపారం చేస్తున్నారు. పావని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సంక్షేమ ప్రభుత్వాన్ని మరొకమారు ఆశీర్వదించండి

**-వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



రోడ్‌షోలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి. చిత్రంలో పార్లమెంటు అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పార్లమెంటు అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణతో కలిసి విడపనకల్లు మండలం వెల్పుమడుగు, హావళిగి గ్రామాల్లో రోడ్‌షోలు నిర్వహించగా విశేష స్పందన కనిపించింది. రోడ్‌షోలో వందలాది మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు అవుతాయన్నారు. పయ్యావుల కేశవ్ ఐదేళ్ళు హైదరాబాద్, విజయవాడలకే పరిమితమై ఎన్నికలొచ్చాయని ఇప్పుడు కళ్లబొల్లి మాటలతో మాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన్ను నమ్మవద్దన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు అబద్దాలను ప్రచారం చేస్తున్నాడని సదరు యాక్ట్ ద్వారా భూమి యజమానులకు భద్రత ఏర్పడుతుందన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన 8 మంది యానిమేటర్ల తొలగింపు

**-మండల సమాఖ్యకు ఆదేశాలు జారీ చేసిన డీఆర్‌డీఏ పీడీ**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ఉరవకొండ మండలానికి చెందిన 8 మంది యానిమేటర్లను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా తొలగిస్తూ డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారెడ్డి ఉత్తర్వులు వెలువరించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు యంపీడీఓ/ఎంసీసీ అధికారి విచారణ నివేదిక ఆధారంగా చౌడేశ్వరి గ్రామ సంఘం యానిమేటర్ శివగంగా, సాయిపూజ గ్రామ సంఘం యానిమేటర్ జె.నాగమణి, సంతోషిమాత గ్రామ సంఘం యానిమేటర్ మీనాక్షి, దేవి గ్రామ సంఘం యానిమేటర్ వి.అమల, మహబూబ్ సుబానీ గ్రామ సంఘం యానిమేటర్ జె.లక్ష్మి, సాయిరాం గ్రామ సంఘం యానిమేటర్ కె.పద్మావతి, వెంకటేశ్వర గ్రామ సంఘం యానిమేటర్ భారతి, గౌరి గ్రామ సంఘం యానిమేటర్ యస్.ప్రియాంకపై చర్యలు తీసుకోవడం జరిగిందని అందులో పేర్కొన్నారు. ఏపీఎం, సీసీ వెంటనే తొలగించబడిన యానిమేటర్ల నుండి సంబంధిత గ్రామ సంఘం పుస్తకాలు, రికార్డులు, లాగిన్లు అన్నింటినీ స్వాధీనం చేసుకోవాలన్నారు. రికార్డులు స్వాధీన పర్చని యానిమేటర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కూడా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు

గోరంట్ల మే 10 ప్రభాతవార్త

మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు దీపక్ రామ చాత సందర్శించారు. గమ్మయ్యగారిపల్లి, మల్లాపల్లి, గోరంట్ల బాలుర పాఠశాల, బాలికల ఉర్దూ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీచేశారు. అదేవిధంగా ఎన్నికల అధికారి తహసిల్దార్ అక్బర్ భాషాతోకలిసి ఏర్పాట్లునుపరిశీలించారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయ్యాలని సూచించారు. ఆయనతోపాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మనూరుకు ఓటేస్తే గుంతకల్లు అధోగతే..!

**- గుంతకల్లులో అరాచకరాజకీయాలకు తెర తీస్తారు**

**- ఆలూరులో లాగా వసూళ్ల దందా సాగిస్తారు**

**- రోడ్‌షోలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి**

గుంతకల్లు, మే 10 ప్రభాతవార్త



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు ఓటు వస్తే గుంతకల్లు అదోగతి పాలవుతుందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అజంతా సర్కిల్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలతో పెద్దఎత్తున రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతంగా వున్న గుంతకల్లులో అరాచకశక్తులు చొరబడ్డాయన్నారు. ఆలూరులోగా నియోజకవర్గంలో వసూళ్ల దందాకు దిగుతారని పేర్కొన్నారు. గుంతకల్లుకు వచ్చీరాగానే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఓట్లు అడగానికి వచ్చిన వారు ఓట్లు అడగాలే గానీ ఉచ్చ పోయిస్తామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రౌడీయిజం చేస్తే సహించబోమన్నారు. ఆలూరులో చెల్లని ఆకు ఇక్కడికి వచ్చిపడిందని చురకలంటించారు. గెలవక ముందే అన్నదమ్ములు ఒక్కొక్కరు ఒక బెంజ్ కారులో తిరుగుతున్నారని పొరపాటున గెలిస్తే ఒక్కొక్కరు ఒక హెలిక్యాప్టర్‌లో తిరుగుతారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గం ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుని ఓటు అనే ఆయుధంతో అరాచకశక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా శంకర్‌నారాయణను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## గుత్తిలో పోలీసుల కవాతు

గుత్తి, మే 10 ప్రభాతవార్త



పోలీసులు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ముగుస్తున్న నేపథ్యంలో శుక్రవారం అధికార వైకాపా, ప్రతిపక్ష ఎన్‌డిఎ కూటములు భారీగా ర్యాలీలు శుక్రవారం చేపట్టిన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. గురువారం రాత్రి కోట ప్రాంతంలో కొన్ని చెదురుమొదురు సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు పట్టణంలో భారీ కవాతు నిర్వహించారు. ర్యాలీలు జరగనన్న రూట్ మ్యాప్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో సిఐ వెంకటరామిఎడ్డి, ఎస్ఐ నబీరసూల్ సిబ్బందితో కవాతు చేపట్టారు. ఎవరు ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరిని ఉపేక్షించబోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



కేంద్ర సాయుధ బలగాలతో జరిగిన ఫ్లాగ్ మార్చ్

ఉరవకొండ పోలీస్ సర్కిల్ లోని సమస్యాత్మక గ్రామాలైన కొట్టాలపల్లి, జనార్ధనపల్లి, హాంచన హాల్ గ్రామాల్లో పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత బర్దర్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, విడపనకల్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్‌ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి వివిధ కాలనీల్లో గ్రామసభ నిర్వహించి ప్రజలకు వివిధ అంశాలను తెలియజేశారు. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఈనెల 13న జరిగే పోలింగ్ రోజు నిర్భయంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ ప్రవీణ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికి, శాంతి భద్రతల సమస్యను సృష్టించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్క కాలనీలోనూ నిఘా పెంచడం జరిగిందని అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు.

## వైభవంగా సాక్షి గణపతి ఆలయ 24వ వార్షికోత్సవం

**- కొనసాగిన విశేష పూజలు, వెండి వినాయకుడికి పాలాభిషేకాలు**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



సాక్షి గణపతి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

పట్టణంలోని మల్లేశ్వరస్వామి ఆలయం ఆవరణంలో నైరుతి భాగంలో వెలసిన సాక్షి గణపతి ఆలయం 24వ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ శుక్రవారం వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో ఉదయం వినాయకుడి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, విశేష పూజలు, అలంకరణ తదితర పూజలు నిర్వహించారు. అనంతరం లంబోధరుడి వెండి ప్రతిమకు పాలతో భక్తులు స్వయంగా అభిషేకం చేశారు. వినాయకుడికి ప్రీతిపాత్రమైన పిండి వంటలతో నైవేద్యం సమర్పించిన అనంతరం మహా మంగళహారతి కార్యక్రమంనిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాన్నం వందలాది మంది భక్తులకు నారాయణ సేవ (అన్నదాన కార్యక్రమం) జరిగింది.

## పల్లె ఆధ్వర్యంలో టిడిపిలో పలువురు చేరిక

పుట్టపర్తి రూరల్ మే 10 ప్రభాతవార్త



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజిమంత్రి పల్లె

మండల పరిధి లోని కొట్లపల్లి గ్రామంలో పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పులువురు చేరారు. కొట్లపల్లి టిడిపి నాయకులు కంసల నారాయణ స్వామి ఆధ్వర్యంలో వైసిపిని వీడి టిడివిలోకి చేరారు. కొట్లపల్లికి చెందిన సి ఆర్ వెంకటరామిరెడ్డి. సంజివరెడ్డి తో పాటు పలు కుటుంబాలు చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీకిలోకి వచ్చిన వారికి సముచిత స్థానం ఉంటుందని, పల్లె రఘునాథ్‌రెడ్డి హామి ఇచ్చారు. ఈ సందర్భంగా కొట్లపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ విజయ్‌కుమార్, నారాయణస్వామి, బుగ్గపల్లి, నాగరాజు, జగన్, రామాంజనేయులు, నేతమప్ప, మాజిసర్పంచ్, రామసుబ్బారెడ్డి, పెద్దప్పయ్య, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తాం

**-విలేఖరులతో ఎమ్మెల్యే, అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త




విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల భూములు కొట్టేసి భూమి యజమానుల హక్కును హరించే విధంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేయడం ఖాయమని ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఉరవకొండలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై 2019లో అసెంబ్లీలో తాను మాట్లాడిన పూర్తీ వీడియోను రిలీజ్ చేశారు. పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రజలను అభద్రతకు గురిచేసే చట్టమన్నారు. చట్టాన్ని తెలుగుదేశం పార్టీ ఆహ్వానించిందని తాను అసెంబ్లీ మాట్లాడిన వీడియోను సజ్జల రామకృష్ణారెడ్డి విడుదలచేశారని దానిపై ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. మంచి ఉద్దేశమంటూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 2019లో అసెంబ్లీప్రవేశపెట్టారని ఆ రోజు జరిగిన చర్చలో తాను మాట్లాడిన మాటలను నేడు కొన్ని మాత్రమే విడుదలచేసి అసలు విషయాలను ఈ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. నాడు అసెంబ్లీలో తాను ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై మాట్లాడి రైతులకు జిరాక్స్ కాపీలు కాకుండా పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. కేంద్రం ఏ భూమి ఎవరి పేరుమీదుందో చూపాలని చెప్పిందని మేమూ అదే అడిగామన్నారు. దానికి పేపర్లు ఇవ్వము, జిరాక్సులు, పాసుబుక్కులు ఇవ్వమని అంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కళ్ళుండ చూడలేని, చెవులుండీ వినడంలేదని పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు.

## 2,119 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించున్నారు

**-జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్, ఆర్వో కేతన్‌గార్గ్

ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం-149కు సంబంధించి 2,119 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. చివరిరోజు శుక్రవారం ఏడుగురు ఉద్యోగులు ఓటు వేశారన్నారు. అంతకు ముందు పోస్టల్ బ్యాలెట్స్, రిసెప్షన్ సెంటర్ ప్రొసీడింగ్‌లో ఉన్న ఉద్యోగులకు వారి విధుల గురించి అవగాహన, శిక్షణ సమావేశం నిర్వహించి వివిధ అంశాలను తెలియజేశారు.

## వైభవంగా బసవేశ్వర జయంతి

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

లింగాయత ధర్మ ప్రారంభకులు, వీరశైవ సమాజ వ్యవస్థాపకుడు జగజ్యోతి శరణు బసవేశ్వరుని 891వ జయంతి వేడుకలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ శుక్రవారం ఉరవకొండ పట్టణంలో గాంధీ బజారులోగల పేట బసవేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు మఠం ధనుంజయ స్వామి, మల్లికార్జునస్వామి, పట్టణ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగగా గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లలో బసవేశ్వరుడి చిత్రపటాన్ని, బసవన్న విగ్రహాన్ని భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగాయత పెద్దలు మాట్లాడుతూ లింగాయత ధర్మము గురుబసవేశ్వరుడి ద్వార కర్నాటక రాష్ట్రంలో 12 శతాబ్ధంలో ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా వీరశైవ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్తూరు శంకర్, సుధాకర్‌రెడ్డి, పురుషోత్తం, వీరేష్, వృషేంద్రస్వామి, పాలాక్షిచ రుద్రన్న, బుక్కిట్ల చంద్ర, గంగాధర్, సురేష్, మఠం తిప్పేస్వామి, మల్లికార్జున, పంపాపతిస్వామి, ఓబులేసు, గోవిందు, రాజశేఖర్, కళ్యాణ్‌గౌడ్, బొజ్జప్ప, రాజేంద్రస్వామి, యశ్విన్, ఆదర్శ్, మణిదీప్, నవీన్, శ్రీధర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి మెజార్టీ..నీ గ్రామం నుంచి మొదలవుతుంది ప్రకాష్..

**- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు**



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, మే 10 ప్రభాతవార్త

13న జరగబోయే ఎన్నికల్లో (టిడిపి) నా మెజార్టీ ఎమ్మెల్యే స్వగ్రామం తోపుదుర్తి నుంచే ప్రారంభమవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మ ండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండలం ఎన్.ఎస్.గేట్ దామాజిపల్లి, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రాలలో పర్యటించారు. చెన్నేకొత్తపల్లి మండలంలో జరిగిన ప్రచారంలో ఎంపి అభ్యర్థి పార్థసారధి, పరిటాల శ్రీ రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత నిర్వహజంచిన రోడ్ షోకు అనూహ్య స్పందన లభించింది. ప్రజలు, అభిమానులు, భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. చెన్నేకొత్తపల్లి మండలంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుల దౌర్జన్యాల గురించి ఒక రేంజ్‌లో విరుచుకు పడ్డారు. ఎమ్మెల్యే సోదరులకు ఓటమి భయంతో మెంటల్ ఎక్కి ప్రవర్తిస్తున్నారన్నారు.

**మీ అరాచకాలన్ని కాలి కింద వేసి తొక్కేస్తాం : పరిటాల శ్రీ రామ్**

చెన్నేకొత్తపల్లిలో జరిగిన రోడ్‌షోలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రజల ఉత్సాహం చూస్తుంటే.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినట్టుందన్నారు. మీ ఉత్సాహం, ప్రభుత్వంపై ఉన్న కోపాన్ని 13వ తేది పోలింగ్ బూత్‌లలో చూపించాలన్నారు. ఎమ్మెల్యే సోదరుల అరాచకాలకు అత్యంత బాధింపబడింది చె న్నేకొత్తపల్లి మండలమేనన్నారు.

**టిడిపిని గెలిపించండి..రాప్తాడును పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం : పార్థసారధి** : చెన్నేకొత్తపల్లి మండలంలో జరిగిన రోడ్ షోలో ఎంపి అభ్యర్థి పార్థసారధి మాట్లాడుతూ.. రా ష్ట్రంలో జగన్ అరాచకాలు, రాప్తాడు ప్రకాష్‌రె డ్డి అరాచకాలు ముగిశాయని, ఇక 13వ తేది మీరు ఓటు ద్వారానే వారికి బుది దచెప్పాలన్నారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన సునీతను ఓడించి మీరు ఏం సాధజంచారన్నారు. ప్రకాష్‌రెడ్డి ఏం అభివృద్ధి చేశ్వారో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకి వేసి గెలిపించండని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి, మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, దండు ఓబులేసు, మాజీ ఎంపిపి అమరేంద్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బసవేశ్వర జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



బసవేశ్వరుడిని దర్శించుకొంటున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

బసవేశ్వర జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ బజార్‌లోగల పురాతన పేట బసవేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. అనంతరం వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ బసవేశ్వరుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకొంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వీరశైవ లింగాయత్ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## మూగబోనున్న మైకులు..!

**-నేటి సాయంత్రం 5 గంటల నుంచి ప్రచారానికి తెర**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు-2024 నాలుగవ విడత ఎన్నికల ప్రచార పర్వానికి నేటి సాయంత్రం 5 గంటల నుండి తెర పడనుంది. ఈనెల 13న పోలింగ్ జరుగనుడంగా కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 48 గంటలకు ముందే ప్రచార కార్యక్రమాలను నిలిపివేయాల్సి ఉంటుంది. దీంతో శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచార హోరు కొనసాగింది. ప్రచార వాహనాలు గ్రామ గ్రామాన భారీ మైకులతో చక్కర్లు కొట్టాయి. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ నమూనా బ్యాలెట్‌ను చూపుతూ ప్రచారం చేశారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి క్షణం తీరిక లేకుండా ప్రచారాల్లో నిమగ్నమైన ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు చివరి 24 గంటల ప్రచార బాధ్యతలను తమ క్యాడర్‌కు అప్పజెప్పి పోలింగ్ రోజు అనుసరించాల్సిన వ్యూహంపై ముఖ్య నాయకులతో చర్చల్లో నిమగ్నమయ్యారు. ఓటు హక్కు కల్గిన ప్రతిఒక్కరినీ పోలింగ్ బూత్‌కు రపి ్పంచి ఓట్లు వేయించుకోవడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించారు. నియోజకవర్గంలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు పట్టణంలో ఒక్కో ఓటరుకు 2వేల రూపాయల చొప్పున, గ్రామాల్లో వెయ్యి రూపాయల చొప్పు నగదును పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఓటర్ల ప్రలోభాల పర్వం అంతా బహిరంగంగానే కొనసాగినా అధికార యంత్రాంగం నిలువరించే ప్రయత్నం చేసిన దాఖలాలు కూడా లేవని చెప్పాలి. పోలింగ్ రోజు కూడా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్లకు టిఫెన్ ఏర్పాటు చేయడం, ఇంటింటికీ చికెన్ పంపిణీ చేయడం, పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉంటే వాహనాలు పెట్టి ఓటర్లను తరలించడానికి ఏర్పాట్లు పూర్తీ చేసుకున్నారు. పోలింగ్‌కు సమయం దగ్గర పడటంతో రాజకీయ సమీకరణలు కూడా వేగంగా మారుతున్నాయి. పార్టీల్లోని అసంతృప్తులను బుజ్జగించడం, ఇతర పార్టీలోకి దూకేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ఓటు బ్యాంకు కల్గిన కులాల పెద్దలతో సంప్రదింపులు జరిపి ఓట్లు తమకే పడేలా చూసుకోవడం లాంటివి ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుండటంతో తమ పార్టీలకు ఓట్లు వేయించుకోవడానికున్న ఏ చిన్న అవకాశాన్ని రెండు ప్రధాన రాజకీయ పార్టీలు జారవిడుచుకోవడంలేదు.

## జగనన్న మహిళల కోసం చాలా చేశారు..ప్రలోభ పెట్టాల్సిన పనిలేదు..!

**- విలేఖరుల సమావేశంలో మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ ఆవేదన**

ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ తదితరులు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అన్నింటా పెద్దపీట వేశారని రాష్ట్రంలోని మహిళలందరూ జగన్ పక్షమేనని వారిని ప్రలోభపెట్టి ఓట్లు వేయించుకోవాల్సిన అగత్యం తమకు పట్టలేదని మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ అన్నారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తనకు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో ఆనిమేటర్లు కొందరు పరామర్శించడానికిగాను తన ఇంటికి వచ్చారని అంతేతప్ప ముక్కు పుడకలు ఇచ్చి వారిని ప్రలోభ పెట్టే యత్నం జరుగలేదన్నారు. దాన్ని ఎమ్మెల్యే కేశవ్ వక్రబుద్ధితో చూసి ఎంసీసీ అధికారులను తన ఇంటికి పంపి ఆడబిడ్డపై అభాండాలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కేశవ్‌కు ధైర్యముంటే తనతో కాకుండా విశ్వేశ్వరరెడ్డి, జగన్ మీదనో తన ప్రతాపం చూపాలని అంతేగాని ఆడబిడ్డపై కాదన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ మాట్లాడుతూ మహిళలను అడ్డుపెట్టుకొని నీచ రాజకీయాలు చేయడం మానుకోవాలని గతంలో మీరు ఏమేమి చేశారో అందరికీ తెలుసన్నారు. ఈసమావేశంలో జెడ్పీటీసీఏ.సి.పార్వతమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీటీసీ కురుబ తదితరులు పాల్గొన్నారు.

**మహిళలను నమ్మించి మోసం చేసిన చరిత్ర మీదని మరవొద్దు:**

2014 ఎన్నికల మేనిఫెస్టోలో డ్వాక్రా రుణమాఫీ చేస్తామని నమ్మించి చంద్రబాబు మోసం చేస్తే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ 25వేల కోట్లరూపాయలను మాఫీచేశారని బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.వి.రమణ అన్నారు. విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు 3 సెంట్ల స్థలం, మహాలక్ష్మి పథకం ద్వారా బిడ్డ పుట్టగానే 5 లక్షలు బ్యాంకు ఖాతాలో వేస్తామన్న హామీలిచ్చి మోస ం చేశారని ఎద్దేవా చేశారు. జగన్ మహిళలకు 34 లక్షల ఇంటిపట్టాలిచ్చి 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తున్నారని మహిళా సాధికారత అంటే ఇదని, అమ్మఒడి, చేయూత పథకాల ద్వారా చేకూర్చిన లబ్దిను వివరించారు. కేశవ్ చేసే తాటాకు చప్పులకు, బ్లాక్ మెయిల్‌కు ఆనిమేటర్లు, అధిరారులు ఎవరూ భయపడవొద్దన్నారు. తమకు ఈసీ తెలుసని కేశవ్ అకృత్యాలపై తామూ పిర్యాదు చేస్తామన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి.

**-పల్లె సింధూరరెడ్డి**

కొత్తచెరువు మే 10 ప్రభాతవార్త



ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూరరెడ్డి.

మీ బిడ్డ పల్లె సింధూరరెడ్డికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఉమ్మడి టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని కమ్మపాళ్యం, ఎస్సి కాలని, దర్గా ఏరియా, బిసి కాలనితో పాటు పలు కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటు పడే చంద్రన్న నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని ఓటర్లను అభ్యర్ధించారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలుకోరుకుంటున్నారని ఆమె తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని అవినీతి మురికి చేసిన వైసిని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఎన్నికల్లో చిత్తుచిత్తుగ ఓడించాలని ఓటర్లను అభ్యర్ధించారు. సత్యసాయి నడయాడిన పుణ్యభూమిలో మంచి పరిపాలన చేసే ఎమ్మెల్యేకు పట్టం కట్టాలని ఆమె కోరారు. ఇలాంటి అవినీతి ఎమ్మెల్యేను మళ్లి గెలిపిస్తే సర్వం దోపిడి చేస్తాడని అందుకే మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధులైన పల్లె సింధూరను, బికె పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

11-5pg8 ELECTION (1st Set).qxd:11-5pg8 ELECTION (1st Set).qxd 11/05/24 12:37 AM Page 1






# 13 లోక్‌సభ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికం

**పురుషుల కన్నా మహిళా ఓటర్లు 1,72,826 ఎక్కువ**
**అత్యధికంగా మల్కాజ్‌గిరిలో 37,80,453 మంది ఓటర్లు,**
**అతి తక్కువగా మహబూబాబాద్‌లో 15,33,858 మంది ఓటర్లు**

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్) రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో మహిళా ఓటర్లదే అధిక్యం. మొత్తం 17 లోక్‌సభ నియోజక వర్గాకుగాను 13 చోట్ల మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం విశేషం. రాష్ట్రంలో వచ్చే నెల 13న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఆ రోజు మహి ళా ఓటర్లు అధికంగా పాల్గొనే అవకాశం ఉంది. యేటా జనవరిలో తుది ఓటర్ల జాబితాను కేంద్రం ఎన్ని కల సంఘం ప్రకటిస్తుంది. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టింది. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 3,32,32,318 ఓటర్లు నమోదయ్యారు. వారిలో పురుషులు 1,65,28,366, మహిళలు 1,67,01,192 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,760 మంది నమోదయ్యారు. అలాగే 15,970 మంది సర్వీసు ఓటర్లు ఉండగా, వారిలో 15,352 మంది పురుషులు, 618 మంది మహిళలు ఉన్నారు. మొత్తంగా ఓటర్లలో పరుషుల కన్నా మహిళలు 1,72,826 మంది ఎక్కువగా ఉన్నారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే తాజా ఎన్నికల్లో రాష్ట్రంలో 35,35,039 మంది ఓటర్లు పెరిగారు. రాష్ట్రంలో అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో 37,80,453 మంది ఓటర్లు ఉన్నారు. అతి తక్కువగా మహబూబాబాద్‌లో 15,33,858 మంది నమోదయ్యారు. నిష్పత్తి పరంగా 1000 మంది పురుష ఓటర్లుంటే 1010 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | ట్రాన్స్‌జెండర్ | సర్వీసు | మొత్తం |
|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 8,04,875 | 8,45,213 | 87 | 2,219 | 16,52,394 |
| పెద్దపల్లి | 7,87,705 | 8,08,622 | 103 | 1,462 | 15,97,892 |
| కరీంనగర్ | 8,77,483 | 9,19,565 | 102 | 1,018 | 17,98,168 |
| నిజామాబాద్ | 8,06,130 | 8,98,647 | 90 | 724 | 17,05,591 |
| జహీరాబాద్ | 8,01,862 | 8,39,489 | 59 | 1,015 | 16,42,425 |
| మెదక్ | 9,02,110 | 9,25,891 | 209 | 507 | 18,29,717 |
| మల్కాజ్‌గిరి | 19,45,624 | 18.33.430 | 542 | 857 | 37,80,453 |
| సికింద్రాబాద్ | 10,86,875 | 10,33,396 | 130 | 149 | 21,20,550 |
| హైదరాబాద్ | 11,25,283 | 10,91,615 | 196 | 211 | 22,17,305 |
| చేవెళ్ల | 15,04,260 | 14,33,830 | 280 | 687 | 29,39,057 |
| మహబూబ్‌నగర్ | 8,32,256 | 8,50,172 | 42 | 1,239 | 16,83,709 |
| నాగర్‌కర్నూల్ | 8,64,875 | 8,73,340 | 39 | 1,056 | 17,39,310 |
| నల్లగొండ | 8,44,843 | 8,80,453 | 169 | 739 | 17,26,204 |
| భువనగిరి | 8,98,416 | 9,10,090 | 79 | 656 | 18,09,241 |
| వరంగల్ | 8,95,421 | 9,28,648 | 397 | 1,026 | 18,25,492 |
| మహబూబాబాద్ | 7,47,836 | 7,84,424 | 106 | 1,492 | 15,33,858 |
| ఖమ్మం | 7,87,160 | 8,43,749 | 130 | 913 | 16,31,952 |
| మొత్తం | 1,65,13,014 | 1,67,00,574 | 2,760 | 15,970 | 3,32,32,318 |

కార్పొరేషన్ పరిధిలోని నియోజకవర్గాలలో (హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి,చేవెళ్ల) మాత్రమే మహిళల కంటే పురుష ఓట్లు ఎక్కువగా ఉన్నారు. మిగిలిన అన్ని స్థానాల్లోనూ మహిళా ఓటర్లదే అధిక్యం. నిజామాబాద్ నియోజకవర్గంలో మహిళ ఓటర్ల అధిక్యం అత్యధికంగా ఉంది. ఇక్కడ పురుష ఓటర్లకంటే మహిళా ఓటర్లు 92,517 మంది ఎక్కువగా ఉన్నారు. అతి తక్కువ ఆదిక్యంఉన్న నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళలు 8,465 మంది మాత్రమే ఎక్కువ.

# పుట్టపర్తిలో గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

(ప్రభాతవార్త ప్రతినిధి / శ్రీసత్యసాయిజిల్లా)
శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నియోజక వర్గంలో టిడిపి, వైఎస్ఆర్‌సిపి పార్టీల మధ్య పోటీ హోరాహోరీగా ఉంది. టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు పల్లె సింధూర రెడ్డి, వైఎస్ఆర్‌సిపి తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బరిలో నిలిచారు. నియోజకవర్గంలో అభ్యర్థుల యొక్క కుటుంబీకులు సైతం మండలాల వారీగా ప్రచారంలో పాల్గొంటూ, విజయానికి వారి వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు. నియోజకవర్గంలో ఆయా పార్టీలలో అసంతృప్తులుగా ఉన్నవారు టిడిపి నుండి వైసిపిలోకి, వైసిపి నుండి టిడిపిలోకి వలసబాట పట్టారు. ఆయా పార్టీల అభ్యర్థులు సైతం ప్రతిపక్ష పార్టీలపై దృష్టిసారించి నాయకులు, కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు వివిధ రకాల వ్యూహ ప్రతివ్యూహాలతో పావులు కదుపుతూ విజయావకాశాల కోసం ఎత్తుకు పైఎత్తులు కొనసాగిస్తున్నారు. గెలుపుపైఎవరిధీమా వారిదే అన్నట్టుగా ఇరు పార్టీల అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులను రంగంలోకి దింపి మరీ ఎన్నికల ప్రచారంలో తలమునకలయ్యారు. వైసిపి అభ్యర్థి అయినటువంటి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని చెబుతూ, అవే తమను విజయతీరానికి చేరుస్తాయన్న ధీమాతోఉన్నారు. తాము నూతన శ్రీసత్యసాయి జిల్లా సాధించడంతో పాటు పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశామని, పలు జాతీయ రహదారులు రావడానికి క్రియాశీలకంగా వ్యవహరించామని, 193



చెరువులకు కృష్ణాజలాలు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించామని, వీటికి తోడు పలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇవన్నీ తనను విజయతీరానికి చేరుస్తాయని ఘంటాపథంగా చెబుతున్నారు. అదే తరహాలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలైన టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి విజయానికి పల్లె రఘునాథ్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. రెండు పర్యాయాలు ఈ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశానని, నియోజకవర్గంలోని ప్రజలందరినీ తమకుటుంబీకులుగా ఆదరించి అండగా నిలిచానని, ఆ ఆదరాభిమానాలే నేడు నా కోడలు విజయానికి దోహదపడతాయన్న ధీమాతో ముందుకు సాగుతున్నారు. సింధూర రెడ్డి విజయంకోసం ఆమె భర్త పల్లె క్రిష్ణకిషోర్ రెడ్డి, తండ్రి కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డిలు కూడా ముమ్మర ప్రచారం సాగిస్తూ విజయబావుట ఎగురవేసేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. వైసిపిలో నెలకొన్న అసంతృప్తి, ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిపై ఉన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందని రఘునాథ్ రెడ్డి కోడలు టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దుద్దుకుంట శ్రీధర్ రెడ్డినియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని, ఈయన హయాంలో నియోజకవర్గంలో ఎంతో మంది పలు ఇబ్బందులకు గురయ్యారని, ఇవన్నీ కూడా తనకు అనుకూలమౌతాయంటున్నారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా కడపల మోహన్ రెడ్డిపై టిడిపి అభ్యర్థిగా పల్లె రఘునాథ్ రెడ్డి 1021 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, 2014లో రెండవ పర్యాయం పల్లె రఘునాథ్ రెడ్డి వైసిపి అభ్యర్థి అయినటువంటి సోమశేఖర్‌రెడ్డిపై 6,964 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, జిల్లా పర్యాటక, మైనారిటీ, సాంఘిక సంఘిక సంక్షేమ, ఐటిరంగం మంత్రిగా, ప్రభుత్వచీఫ్ విప్‌గా కొనసాగారు. నియోజకవర్గంలో ఈయనకు సౌమ్యుడు, సహనశీలి అన్న ముద్రఉంది. నిరుపేదలకు, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే విధంగా ఉమ్మడి కూటమి మ్యానిఫెస్టో ఉండడం, ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తమను ఖచ్చితంగా గెలుపుకు దోహదపడతాయని అభ్యర్థి సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పల్లెకు వ్యతిరేకంగా పార్టీలో మొన్నటి వరకు కొనసాగిన పలువురు నేతలు సైతం ప్రస్తుతం పార్టీ విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసిపిలో ఉన్నటువంటి మాజీ మార్కెట్ ఛైర్మన్ లోచర్ల విజయభాస్కర్ రెడ్డి ఎమ్మెల్యేపై తీవ్రంగా విరుచుకు పడుతూ పార్టీకి రాజీనామా చేశారు. 2019లో జగన్మోహన్ రెడ్డి హవా కొనసాగిన సందర్భంలో టిడిపి అభ్యర్థి పల్లె రఘునాథ్ రెడ్డికి 65,979 ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థి అయిన దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి 97,234ఓట్లు రాగా, 31,255 ఓట్ల భారీ మెజారిటీతో విజయ బావుట ఎగురవేశారు. అంతకు మునుపు 2014లో ఈయన వైసిపి తరఫున హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. కాగా, కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న దాదిరెడ్డి మధుసూధన్‌రెడ్డి ఒక రకంగా ప్రచారం కొనసాగిస్తున్నప్పటికీ చెప్పుకోదగ్గ స్థాయిలో ఓటర్లను ఆకర్షించే పరిస్థితి కనిపించడం లేదు. గతంలో 2019లో సైతం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కోటా శ్వేత 1515 ఓట్లు మాత్రమే రాబట్టగా, దానికి దరిదాపుగా ఓట్లు రావచ్చనే అంచనాలు ఉన్నాయి.



# తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల చదువు అంతంతే!

## 33శాతం మంది ఇంటర్ లోపే..

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)
తెలంగాణరాష్ట్రం నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల (51)లో మూడో వంతు మంది(17) ఇంటర్, ఆలోపే చదువుకున్నారు. ఐదుగురు వైద్యులు కాగా, మజ్లీస్ అభ్యర్థితో కలిపి ఐదుగురు విదేశాల్లో ఉన్నత విద్యతను అభ్యసించారు. ఒక మాజీ ఐపిఎస్ అధికారి, ఒక మాజీ ఐఎఎస్ అధికారి ఎన్నికల బరిలో తమ అదృష్ట్యాన్ని పరీక్షించుకుంటున్నారు.

**అభ్యర్థుల అఫిడవిట్ల మేరకు వారి విద్యా వివరాలి:**

**పిహెచ్‌డీ, పీజీ..**

మహబూబాబాద్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ పిహెచ్‌డీ చేశారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి సహా 11మంది పోస్టుగ్రాడ్యుయేట్ (పది మంది ఎంఎ, ఒకరు ఎంబిఎ) పూర్తి చేసినవారే. మిగిలిన వారిలో ఒకరు బీటెక్ చేయగా, మరో 10 మంది వివిధ డిగ్రీలు చదివారు. బీబీ పాటిల్(బిజెపి), సురేశ్ షెట్కార్ (కాంగ్రెస్)లు మహారాష్ట్రలో అగ్రికల్చర్ బీఎస్సీ చదివారు. ఇద్దరూ జహీరాబాద్‌లో తలపడుతున్నారు. టి.జీవన్‌రెడ్డి (కాంగ్రెస్), బి.వినోద్‌కుమార్ (బిఆర్ఎస్) రఘునందన్ రావు (బిజెపి)లు న్యాయవిద్య (ఎల్ఎల్‌బి) అభ్యసించారు. మరో ఇద్దరు డిప్లొమా పూర్తి చేశారు.

**అఖిల భారత స్థాయి అధికారులు**

రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి మెదక్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ నుంచి బిఆర్ఎస్ తరఫున బరిలో ఉన్నారు. మరో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

**విదేశాల్లో చదువుకున్నవారు ఐదుగురు..**

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హార్వర్ట్ యూనివర్సిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ చేశారు. హైదరాబాద్ ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ లండన్‌లో బారిష్టర్(లా) పూర్తి చేశారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అమెరికాలో ఎంఎస్ చదివారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అమెరికాలో గ్రాడ్యుయేషన్ చేశారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సైప్రస్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదివారు.

**వైద్యులు వీరే..**

మల్లు రవి(కాంగ్రెస్), కడియం కావ్య(కాంగ్రెస్), బూర నర్సయ్యగౌడ్ (బిజెపి), సుధీర్‌కుమార్ (బిఆర్ఎస్)లు ఎంబిబిఎస్, ఆపై చదువులతో వైద్యులుగా సేవలందించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి వెటర్నరీ సైన్స్‌లో మాస్టర్స్(ఎంవీఎస్సీ) చేశారు.

**ఆరుగురు పది, ఆలోపే..**

ప్రధాన పార్టీల తరఫున బరిలో ఉన్నవారిలో పదో తరగతి అంతకంటే తక్కువ చదివినవారు అరుగురు కాగా, ఇంటర్ చదివినవారు 11మంది ఉన్నారు.

# చిత్తూరు ఎంపీ సీటుపై 'దేశం' గురి

(ప్రభాతవార్త-చిత్తూరు )
తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం అసెంబ్లీ స్థానం కలిసివున్న వున్న చిత్తూరు పార్లమెంటు నియోజక వర్గం (ఎస్సీ) తెలుగుదేశంకు 1996 నుండి 2014 వరకు 19 సంవత్సరాల పాటు కంచుకోటగా వుండేది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశంకు కంచుకోటను బద్దలుకొట్టి తన ఖాతాలో వేసుకొంది. ప్రస్తుత ఎన్నికల్లో ఎలాగైనా తమకంచుకోటను తిరిగి సొంతం చేసుకోవాలన్న కృత నిశ్చయంతో వున్న తెలుగుదేశం పార్టీ, 2019 ఎన్నికల ఫలితాలను పునరావృతం చేసి చిత్తూరు పార్లమెంటు స్థానంను మరోసారి దక్కించుకొని రికార్డు సృష్టించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు నారా చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా చిత్తూరు ఎంపి అభ్యర్థిగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావును ఖరారు చేశారు. చంద్రబాబునాయుడు ఆశలను ఏ మాత్రం తక్కువ చేయకుండా చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాదరావు అభ్యర్థిగా ఖరారయినప్పటి నుండి తన విజయం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారు. మరోవైపు చిత్తూరు సిట్టింగ్ ఎంపీ ఎన్.రెడ్డప్పను వైకాపా అధిష్టానం అభ్యర్థిగా ఖరారు చేసింది. 2019 ఎన్నికల్లో వైకాపా గాలిబలంగా వీయడంతో చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైకాపాకు భారీ మెజార్టీలు రావడంతో ఇక్కడి నుండి వైకాపా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్.రెడ్డప్ప 1.37 లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలో ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని చంద్రగిరి అసెంబ్లీ స్థానం, చిత్తూరు జిల్లాలోని చిత్తూరు, పూతలపట్టు(ఎస్సీ), గంగాధరనెల్లూరు (ఎస్సీ), పలమనేరు, కుప్పం, నగరి అసెంబ్లీ స్థానాలు వున్నాయి. చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో గతంలో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ నియోజక వర్గాల్లో కాంగ్రెస్, వైకాపాలు కైవసం చేసుకున్నప్పటికీ కుప్పం అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పోటీ చేస్తుండటంతో ఇక్కడి నుండి తెలుగుదేశంకు భారీ మెజార్టీ రావడంతో మిగిలిన అసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశంకు మెజార్టీ రాకపోయినా కుప్పం అసెంబ్లీ స్థానం నుండి తెలుగుదేశం పార్టీకి వచ్చే భారీ మెజార్టీతో చిత్తూరు పార్లమెంటు స్థానం తెలుగుదేశం పరమయ్యేది. అయితే 2019 ఎన్నికల్లో కుప్పం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు మెజార్టీ తగ్గడం, చిత్తూరు పార్లమెంటుపరిధిలోని ఇతర అసెంబ్లీస్థానాల్లో వైకాపా ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డప్పకు భారీ మెజార్టీలు రావడంతో అప్పటి వరకు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వున్న చిత్తూరు పార్లమెంటు స్థానంను ఆ పార్టీ వదులు కోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో 2019 ఎన్నికల తరహాలో వైకాపాకు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో మెజార్టీ రాదని, కుప్పం అసెంబ్లీ స్థానం నుండి గతంలో తరహాలోనే ఈ సారి తెలుగుదేశంకు భారీ మెజార్టీ వస్తుందని ఈ ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు స్థానంలో మళ్లీ పాగావేస్తామని తెలుగుదేశం నాయకులు సిద్ధపడ్డారు. మరోవైపు వైకాపా సైతం ఈ ఎన్నికల్లో సైతం చిత్తూరు తమ ఖాతాలో పడుతుందని అంచనా వేస్తోంది.



చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో మొత్తం 14,51,851 ఓట్లున్నాయి. 2019 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు స్థానం నుండి వైకాపా అభ్యర్థిగా ఎన్.రెడ్డప్ప, తెలుగుదేశం అభ్యర్థి గా ఎన్.శివప్రసాద్ పోటీచేశారు. ఈ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి ఎన్.రెడ్డప్పకు 6.86,792 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థి నారమల్లి శివప్రసాద్‌కు 5,49,521 ఓట్లు లభించాయి. రెడ్డప్ప 1,37,271 ఓట్ల మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థి నారమల్లి శివప్రసాద్‌పై విజయం సాధించారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు స్థానం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నారమల్లి శివప్రసాద్, వైకాపా అభ్యర్థిగా జి.సమాన్యకిరణ్‌లు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి నారమల్లి శివప్రసాద్‌కు 5,84,862 ఓట్లు లభించగా వైకాపా అభ్యర్థి జి.సమాన్యకిరణ్‌కు 5,50,724ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి నారమల్లి శివప్రసాద్ 44 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా నారమల్లి శివప్రసాద్‌కు 4,34,376ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.తిప్పే స్వామి 4,23,717 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారమల్లి శివప్రసాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.తిప్పేస్వామిపై 10,659 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో ఇక్కడి నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసిన డికె ఆదికేశవులు 4,54,128 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ రావూరి వెంకట స్వామికు 3,91,990 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డికె ఆదికేశవులు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రావూరి వెంకటస్వామిపై 62,138 ఓట్ల మెజార్టీతో విజయం దక్కించుకున్నారు. తరువాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 4,19,208 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్.గోపినాథ్ 4,00,570 ఓట్లు దక్కించుకొన్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 18,638 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఆర్.గోపినాథ్‌పై విజయం సాధించారు.1998 ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా నూతనకాల్వ రామకృష్ణారెడ్డికి 3,49,831 ఓట్లు లభించగా కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్ర రెడ్డికి 2,60,750 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో దేశం అభ్యర్థి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 89,081 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్రరెడ్డిపై విజయం సాధించారు. 1996 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా నూతనకాల్వ రామకృష్ణారెడ్డి పోటీ చేసి 4,05,062 ఓట్లు దక్కించుకోగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన డికె ఆదికేశవులు 3,48,702 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 61,360 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి డికెఆదికేశవులుపై విజయం సాధించారు. 1991 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.జ్ఞానేంద్రరెడ్డి పోటీ చేసి 3,73,631 ఓట్లు సాధించగా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన జివి శ్రీనాథరెడ్డికి 2,63,649 ఓట్లు లభించాయి.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్రరెడ్డి 1,09,982 ఓట్ల మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థి జివి శ్రీనాథరెడ్డిపై విజయం సాధించారు. 1989ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.జ్ఞానేంద్రరెడ్డికి 3,90, 786 ఓట్లు లభించగా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్.రంగస్వామి నాయుడుకు 3,08,278 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.జ్ఞానేంద్రరెడ్డి 82,508ఓట్ల మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థి రంగస్వామి నాయుడుపై విజయం సాధించారు. 1984 పార్లమెంటు ఎన్నికల్లో చిత్తూరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన ఎన్‌పి ఝాన్సీలక్ష్మి 3,32,543 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నల్లారి అమరనాథరెడ్డి 2,71,332 ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఎన్‌పిఝా న్సీలక్ష్మీ 61,211 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నల్లారి అమరనాథరెడ్డిని ఓడించారు. ప్రస్తుతం జరుగనున్న చిత్తూరు పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ వ్యతిరేకం వుందని ఫలితంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలోని మెజార్టీఅసెంబ్లీ స్థానాల్లో తెలుగుదేశం అభ్యర్థికి మెజార్టీ లభిస్తుందని ఫలి తంగా చిత్తూరు పార్లమెంటు స్థానం ఇది వరకు తరహాలో తెలుగుదేశం ఖాతాలో పడుతుందని తెలుగుదేశం నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు వైకాపా ఈసారి కూడా వైకాపాజెండా ఎగురుతుందని ఆశగా వున్నారు. ఈపరిస్థితుల్లో చిత్తూరుపార్లమెంటు స్థానంను ఓటర్లు ఎవరికి కట్టబెడతారనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# నేతలకు సవాలుగా మారిన కోడుమూరు

(ప్రభాతవార్త / కోడుమూరు)
సార్వత్రికఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ అన్ని రాజకీయపార్టీలన్నీ గెలుపుకోసం ఎవరివారు వారిదైన రీతిలో ఎన్నికల ప్రచారాలను సాగిస్తున్నారు. కర్నూలుపార్లమెంటు, కోడుమూరు అసెంబ్లీ స్థానాలకు పోటీలో దిగన అభ్యర్థులు ఎన్నికల్లో తానే గెలుస్తాననే ధీమాలో ఎవరివారు పోరుబాట సాగిస్తున్నారు. ఈ పోరులో ప్రధానంగా కోడుమూరు అసెంబ్లీ స్థానం కోసం ఈ సారీ కూడా ప్రధాన పార్టీలైన వైకాపా, టీడీపీ పార్టీలు తలపడుతున్నాయి. ఈ పోటీల్లో వైకాపా నుంచి ఆదిమూలపు సతీష్, టీడీపీ నుంచి బొగ్గుల సతీష్‌లు పోటీలో తలపడుతున్నారు. అదే విధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీక్రిష్ణ, బిఎస్‌పి నుంచి జయరాజ్‌లతోపాటు మరికొంత మంది రంగంలోఉన్నారు. కోడుమూరు అసెంబ్లీ గడ్డపై తానంటే తానే జెండాను ఎగురవేస్తాననే ధీమాలో ప్రధాన రాజకీయ పార్టీల ఇంచార్జ్‌ల నేతలు ఢీఅంటేఢీ అనే తీరులో సమరం సాగిస్తున్నారు. ఈ హోరాహోరీ పోటీల్లో ఆపార్టీలకు పరువు, ప్రతిష్టలను కాపాడుకునేందుకు రాజకీయ పోరును సాగిస్తున్నారు. ఇలా ఎవరి సవాలు ఎలా ఉన్నా, మే 13వ తేది జరిగే సార్వత్రికఎన్నికల పోలింగ్ సమయంలో కోడుమూరు నియోజకవర్గ ఓటర్లు ఏ పార్టీకి తీర్పును ఇస్తారో అనే విషయంపై ప్రధాన రాజకీయ పార్టీల నేతలకు కునుకు తీయడం లేదనే చెప్పాలి. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ బరిలో దిగిన అభ్యర్థులు ఎన్నికల్లో గెలుపు కోసం కోడుమూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాలను హోరెత్తిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారాలల్లో వైకాపా నేతలు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అమలుపర్చిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తుండగా, కూటమి పార్టీలైన తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీలు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఆపార్టీశ్రేణులు ప్రజలకు వివరిస్తూజనంలోకి వెళ్తున్నారు.



**కోడుమూరు ముఖచిత్రం:** కోడుమూరు అసెంబ్లీగా 1962లో ఏర్పాటుఅయిన రోజు నుంచి నాటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 8 సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా 1983లో స్వతంత్ర అభ్యర్థి, 1985లో ఒక సారి మాత్రమే తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గెలిచిన దాఖలాలు ఉన్నాయి. ఆ తరువాత కొత్తగా రాష్ట్రంలో వైకాపా పార్టీ ఏర్పాటు అయిన తరువాత రెండు సార్లు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన విషయం తెలిసిందే. కోడుమూరు రాజకీయ చిత్రంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు అయిన నాటి నుంచి నాటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు ఇప్పటి వరకు ఒక సారి మాత్రమే కోడుమూరు అసెంబ్లీ గడ్డపై కాలుమోపింది. ఆ తరువాత నుంచి నాటి ఎన్నికల వరకు దాదాపు నాలుగు దశాబ్ద కాలం నుంచి ఇక్కడ జరిగే ఎన్నికల్లో టీడీపీ గెలవలేక పోతుంది. వరుస పరాజయాలను మూటకట్టుకునే టీడీపీ గత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేకపోయింది. అందుకే ఆ రోజున ఇక్కడ కూటమి పార్టీ అయిన బిజెపి పార్టీ పోటీ చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ఈ ఎన్నికల్లోనైనా పరువు దక్కించుకునేందుకు నేడు జరిగే ఎన్నికలకు సర్వశక్తులను ఒడ్డేసింది. అందుకే ఈసారి కోడుమూరు అసెంబ్లీ స్థానంపై పసుపు జెండాను ఎగురవేయాలనే లక్ష్యంతో ఆ పార్టీలోని కీలక నేతలు, కోట్ల వర్గీయులు అంతా శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నారు. ఇందులో భాగమే ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇక్కడ టీడీపీలో ఉన్న సినియర్ రాజకీయ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డికి ప్రత్యేక బాద్యతలను అప్పగించిన విషయం తెలిసిందే. ఆ నేత సారధ్యంలో నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు రూరల్ మండలాల్లోని టీడీపీ శ్రేణులను కలుపుకొని ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహం పన్నుతున్న విషయం తెలిసిందే.





**ప్రతిష్ట కోసం వైకాపా హోరాహోరీగా ప్రచారాలు:** ఈ సారి జరిగే ఎన్నికల్లో కూడా వైకాపా పార్టీ జెండాను కోడుమూరు అసెంబ్లీ గడ్డపై పాతి ఇక్కడ హ్యాటిక్ సాధిస్తామని ఆ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలంతా ఎన్నికల ప్రచారాలను హోరా హోరీగా సాగిస్తున్నారు. హ్యాట్రిక్ సాధించేందుకు కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పార్టీని బలోపేతం చేసేందుకు నియోజకవర్గంలోని సుధీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.మణిగాంధీలను కలుపుకొని రంగంలో దిగారు. ఆ నేతల శక్తితోనే ఇక్కడ విజయం సాధిస్తామనే ధీమాలో వైకాపా శ్రేణులు ఉన్నారు. ఏది ఎమైన ప్రతిష్టాత్మకంగా జరిగే సార్వత్రిక ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీల దిగ్గాజాలు ఎన్నికల్లో తమదంటే తమ పార్టీనే గెలుస్తుందని ధీమాలో ఉన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం : fb.com/vaartha
Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 101 పేజీలు: 8+8 వెల: 6.50



బాబు సూపర్ 6



తాగండి.. ఊగండి!
సర్కారుకు సొమ్ములు కావాలి
మద్యంపై నియంత్రణ లేదు.. నిషేధమూ రాదు

మీ భూమి మీది కాదు
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో స్థిరాస్తులను దోచుకునే కుట్ర
అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ఎపి అసైన్డ్ ల్యాండ్ చట్టం

అప్పుల్లో నంబర్ 1

నిరుద్యోగంలో నంబర్ 1
పట్టభద్రుల నిరుద్యోగంలో బిహార్‌ను మించిపోయిన ఏపీ
అత్యధికంగా రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగిత
కేంద్ర ప్రభుత్వ వార్షిక నివేదికలో బహిర్గతం

ఔను.. వాళ్లే చంపించారు!

పోలీసుస్టేషన్‌లో శిరోముండనం
దళితుడిపై పోలీసుల అమానుషం
సీతానగరం పోలీసుస్టేషన్‌లో ఘటన
ఎస్సై అరెస్టు.. ఇద్దరు పోలీసులు సస్పెండ్
ఆ ముగ్గురిపై అట్రాసిటీ చట్టం కింద కేసు

కొనలేం.. తినలేం!
చుక్కల్లో నిత్యావసరాల ధరలు

తాకట్టులో సచివాలయం!
జగన్ సర్కారు మరో దా'రుణం'

ఆర్టీసీ ఛార్జీల మోత

ఎన్నికల వేళా షాకులే!
జనంపై 1148.72 కోట్ల ట్రూఅప్ భారం

మావల్ల కాదు మహాప్రభో!

కాటేస్తున్న మద్యం

370 కోట్ల కోసం హెచ్‌డీఎఫ్‌సీకి రాసిచ్చేశారు
అవినాశ్ 'కాల్'తో కదిలిన తీగ!

రోజుకు 9 మంది బాలికలు...
24 మంది మహిళలు అదృశ్యం

గంజాయి, డ్రగ్స్‌లో ఏపీ టాప్

నర్సీపట్నం డాక్టర్ సుధాకర్ గుండెపోటుతో మృతి
కరోనా సమయంలో వైద్యులకు ఎన్ 95 మాస్కులు ఇవ్వలేదని ఆరోపణ
సస్పెండ్ చేసిన ప్రభుత్వం

బాబోయ్ బాదుడు!
పెట్రో పన్నుల భారంలో రాష్ట్రం టాప్

టెన్త్ కుర్రాణ్ణి తగలబెట్టేశారు
దారికాచి కొట్టి.. కాళ్లు కట్టేసి.. పెట్రోల్ పోసి ఆహుతి
బాపట్ల జిల్లా రాజోలులో కిరాతకం

క్యాలెండర్ రాదు.. భర్తీ లేదు!
నిరుద్యోగుల ఆశలపై జగన్ సర్కారు నీళ్లు

'రాజధాని'పై పగ సీమకు దగా!
జగన్ సర్కారు వద్ద వెయ్యి కోట్లు లేవట
అన్యాయంగా 'అనంత-అమరావతి' రహదారి బలి

రాసిస్తా రాయలసీమ!
అస్మదీయులకు జగన్ భారీ భూసంతర్పణ
మొత్తం 50 వేల ఎకరాలు ధారాదత్తం

పోలీసుస్టేషన్‌లో శిరోముండనం

వలసలతో ఊళ్లు ఖాళీ

తిరుపతిలో జగన్‌జంత్రీలదే రాజ్యం!

పుంగనూరుకన్నా బీహారే మేలు!

ఎర్ర చందనం... వైకాపా ఇంధనం!

అన్నింటా.. 'పెద్ద' రెడ్డే!

అన్నమయ్యా.. సాకారం ఎప్పుడయ్యా?
ప్రతి గ్రామం... శోక సంద్రం

మీకో దండం.. ఇక్కడ ఉండం!
AMARA RAJA
వేధింపులతో విసిగిపోయిన 'అమరరాజా'

కథ.. మొదటికే!

సీమ గొంతెండుతోంది
• తీవ్రంగా తాగునీటి సమస్య • ట్యాంకర్లతో నీటిని కొంటున్న జనం
• సిఎం, ప్రతిపక్షనేత సొంత నియోజకవర్గాల్లోనూ తప్పని తిప్పలు

అన్నీ గుర్తుపెట్టుకో..
ఇప్పుడు నీ టైం వచ్చింది !!
పోలింగ్ తేదీ
13-05-2024

బాబును మళ్ళీ రప్పిద్దాం

Issued by Telugu Desam Party




శుక్రవారం నారాయణపేట బహిరంగసభలో ప్రధాని మోడీకి జ్ఞాపిక బహూకరిస్తున్న బిజెపి నేతలు

## బిజెపి రాష్ట్రాల్లో అభివృద్ధి లేదు

### పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేసిన కెసిఆర్ : తెలంగాణ సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి** హైదరాబాద్,మే10: రాజ్యాంగంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన స్పష్టంగా ఉందని తెలంగాణ సిఎం రేవంత్ అన్నారు, ఇప్పటి వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నీ అభివృద్ధి,సంక్షేమం చుట్టూ నడిచాయని,ప్రస్తుతం అవి పక్కకు వెళ్లాయని అభిప్రాయపడ్డారు. నగరంలోని ఓ హోటల్ శుక్రవారం సాయంత్రం ప్రెస్ క్లబ్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రాజ్యాంగమే భగవద్గీత,ఖురాన్,బైబిల్ అని,బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా రాజ్యాంగ రచన జరిగిందని పేర్కొన్నారు. దేశ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ విధి విధానాలను రూపొందించిందని చెప్పారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి జరగలేదన్నారు. ఢిల్లీకి కూతవేటు దూరంలో ఉన్న యూపికి పెట్టుబడులు రాలేదన్నారు. బిజెపి తీసుకుంటున్న విధానాలే అందుకు కారణమన్నారు.

## జన సైన్యంతో పవన్ రోడ్‌షో!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 10, ప్రభాతవార్త :** జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలతో జన సైన్యంతో భారీ రోడ్‌షోను నిర్వహించారు. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన సార్వత్రిక ఎన్నికల ఘట్టం చివరి అంకాన్ని చేరుకున్నట్లుగా జనసేన నిర్వహించిన బహిరంగ ర్యాలీలో తేటతెల్లమైంది. శుక్రవారం పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో జనసేన చేపట్టిన భారీ ర్యాలీని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు ఎస్‌విఎస్‌ఎన్ వర్మ ఆధ్వర్యంలో సాగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొని అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అధినేత పవన్ కళ్యాణ్ చిట్యాల గ్రామం చేరుకోగా భారీ సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో ఘనంగా స్వాగతం పలికారు. ఉదయం 9గంటలకు ప్రారంభించాల్సిన ర్యాలీ అనివార్య కారణాల వల్ల 4 గంటలు ఆలస్యం అయినప్పటికీ అభిమానులలో జనసైనికులలో ఎలాంటి నిరుత్సాహ భావన లేకుండా పవన్ కోసం ఎదురు చూశారు.

# యధేచ్ఛగా మొదలైన నోట్ల పంపిణీ

## -మూడు రోజుల ముందుగానే కరెన్సీ జాతర - తొలి విడత ఓటుకు రూ.2 వేలు - మౌనం వహిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం

**జగ్గయ్యపేట, మే 10, ప్రభాతవార్త :** ఎలాంటి అసంతృప్తులు ఉన్నా పోలింగ్ దగ్గర పడినప్పుడు ఓటుకు విలువకట్టి పంపిణీచేస్తే చాలు ప్రత్యర్థిని చిత్తు చేయవచ్చుననే ధోరణిలో మార్పులేదు. ఎందుకంటే నోటుకు ఉన్న పవర్, ఓటర్‌కు ఉన్న బలహీనత అనేది పలు పార్టీలకు, అభ్యర్థులకు గట్టి నమ్మకం. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యవహారశైలి, విజయం సాధించేందుకు అనుసరించే విధానాల్లో కీలకపాత్ర పోషిస్తుంది నోట్లే. ప్యాకేజ్ స్టార్స్‌ను తమ పార్టీవైపు తిప్పుకుంటూ, వారికి పార్టీ కండువాలు కప్పుతూ ఓట్లను తమ ఖాతాల్లో వేసుకుంటున్నట్లు ధీమా వ్యక్తంచేస్తున్న పరిస్థితులు గత పది రోజులుగా కొనసాగుతున్న విషయం సర్వద్విదితమే. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరుగనుండగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో శుక్రవారం సాయంత్రం నుండే వార్డుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఓటర్ల స్లిప్స్‌ను జాబితాలను సరిచూసుకుంటూ ఓటుకు రూ.2 వేల వంతున పంపిణీ చేయటం ప్రారంభించారు. ఓటర్లు ఎవరైనా హైదరాబాద్, బెంగ్లూర్ అలాగే ఇతర పట్టణాల్లో ఉంటే వారు వచ్చి ఓట్లు వేసేందుకు అవసరమైన పెట్రోల్ ఖర్చులు, ప్రయాణ ఖర్చులకు కూడా ఈదఫా ప్రత్యేక ప్యాకేజీని అందివ్వటం మొదలుపెట్టారు. 2019 ఎన్నికల్లో ఓటుకు పట్టణాల్లో రూ.2 వేలు. పల్లెల్లో రూ.1 వెయ్యివంతున పంపిణీచేసిన కొన్ని పార్టీలు నేడు ప్రథమ విడతగా అదే పద్ధతిని అనుసరించాయి. అయితే రూ.3 వేల నుండి రూ.4 వేలు, రూ.5 వేలు కూడా అందుతాయని ఆశపడుతున్న పేద వర్గాలకు ప్రస్తుతం రూ.2 వేలు వంతున మాత్రమే పంపిణీ మొదలుపెట్టారని వారి ద్వారానే తెలిసింది. పోలింగ్ రోజు కుటుంబానికి రూ.2 వేల నుండి రూ.3 వేల వరకు పంపిణీచేసి తుది నజరానాలు కూడా అందించటం ద్వారా తమ పార్టీకి ఓటు



ఖరారవుతుందని ధీమాగా ఉండే ఆర్థికంగా బలమైన పార్టీలు అనుసరించే విధానాల గురించి ఓటర్లకు తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం నుండి ప్రతిపక్షానికి (కూటమి అభ్యర్థి) సంబంధించిన వ్యక్తులు ఓటుకు రూ.2 వేల వంతున పంపిణీ ప్రారంభించారు. అధికారపార్టీవారు పోలింగ్‌కు ముందు రోజు ఎక్కడ పంపిణీకి అడ్డుపడుతారనే భయంతో ముందస్తుగానే నోట్ల పంపిణీ ఆరంభించారని సమాచారం. కులాలు, వృత్తులు, మతాలను కూడా వదల కుండా ఆయా వర్గాల వారిని ఆకట్టుకునేందుకు వారికి అవసరమైన వాటి విషయాల్లో హామీలివ్వటంతోపాటు సమన్వయకర్తలకు భారీ మొత్తంలో ముడుపులు అందించటం వంటి అనైతిక పనులు అప్రతిహాతమానంగా కొనసాగుతున్న వైనాలు ఇక్కడ బహిరంగ రహస్యాలే. 2019 ఎన్నికల్లో 4,778 ఓట్ల తేడాతో వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థి సామినేని ఉదయభాను టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)పై విజయం సాధించారు. దాదాపు రెండు వేల ఓట్ల ప్రభావంతో ఫలితాలు తారుమారు అయ్యే అవకాశాలుండగా గతంలో జరిగిన తప్పిదాలను అధిగమించి ఈదఫా విజయం సాధించాలనే పట్టుదలతో కూటమి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. అందుకు అనుగుణంగా పార్టీ మారేవాళ్ళు, పార్టీ మారకుండా గోప్యంగా ఓట్లు వేయించే వారిని గుర్తించి నోట్లతో వారిని తమవైపు తిప్పుకుంటున్న పార్టీల వ్యవహారశైలిపై రచ్చబండ చర్చలు జరుగుతున్నాయి. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా ఒక రోజు పార్టీ మారి ప్రత్యర్థి పార్టీలో చేరి వారుపార్టీ కండువాలతో ఆహ్వానించటం, అనంతరం అంతకు ముందున్న సదరు పార్టీకి సంబంధించిన నేతలు తిరిగి వారితో సంప్రదింపులు జరిపి మళ్ళీ సొంత గూటిలోకి రాక అంటూ సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారాలకు అంతులేకుండా పోయింది. అయితే పార్టీ మారిన వారికి స్పాట్‌లో రూ.5 వేలు, మరుసటి రోజు రూ.5 వేలు వంతున నజరానాగా అందించటాన్ని ప్రారంభించటంతో ఈతరహా కార్యక్రమాలు ఒక జాతరగా కొనసాగుతున్నట్లు వారి ద్వారానే సుస్పష్టమవుతోంది.

మున్సిపల్ కౌన్సిలర్లలో కూడా మార్పు కన్పిస్తోంది. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి కౌన్సిలర్ నూకల సాంబశివరావు టిడిపిలో చేరటంతో పాటు ఇంకా నలుగురు కౌన్సిలర్లు పార్టీ మారే అవకాశాలున్నట్లు చెప్పటం సంచలనం కలిగించింది.

అయితే మున్సిపల్ ఎన్నికల్లో అయిన ఖర్చును చెల్లించి వెళ్ళండంటూ వచ్చిన హెచ్చరికలతో ఈ ఆలోచనలోవున్న కౌన్సిలర్లు మౌనం వహించినట్లు సమాచారం.

## రానున్నది కూటమి సర్కార్

ఖాయమన్నారు. టిడిపి, జనసేన నాయకులను తిట్టటం లేదని యార్లగడ్డకు వైసిపి అన్యాయం చేసిందన్నారు. మంచి వ్యక్తి చదువు సంస్కారం ఉన్న యార్లగడ్డను, బందరరు పార్లమెంటు అభ్యర్థి బాలశౌరిని భారీమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. కార్యకర్తలకు గుర్తింపునిచ్చిన పార్టీ తెలుగుదేశంపార్టీ అని చెప్పారు. కూటమి ఏర్పాటు చేసిన సందర్భంలో టిక్కెట్లు రాని నాయకులకు ప్రభుత్వం వచ్చిన తరువాత సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీకోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు తగని విధంగా గుర్తింపునిచ్చి ప్రోత్సహిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో గన్నవరం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్, బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, మాజీ యంపి కొనకళ్ళ నారాయణ, నాయకులు ఆళ్ళ గోపాలకృష్ణ,

దయాల రాజేశ్వరావు, చిరుమామిళ్ల సూర్యం, మూల్పూరి సాయికళ్యాణి, తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభమయ్యే సమయానికి జోరువాన కురుస్తున్నా పెద్దస ంఖ్యలో కార్యకర్తలు కదలకుండా ఉండటంతో వారిని అభినందించారు. జోరువానను లెక్కచేయకుండా పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> ఆయుధాలు, మందుగుండి సామాగ్రి, కిట్ బ్యాగులు, ఇతర వస్తువులు స్వాధీనం చేసు కున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవ కాశం ఉంది. ఎన్ కౌంటర్‌ను బీజాపూర్ సుకుమా దంతెవాడ ఎస్పీలతో పాటు బస్తర్ రేంజి డిఐజీ సుందర్ రాజ్ పర్యవేక్షిస్తున్నారు. ఛత్తీస్‌ఘఢ్ మావోయిస్టుల అణిచేత కఠినమైన చర్యలు తీసుకుంటామని ఛత్తీస్‌ఘఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి అన్నారు. శుక్రవారం పిడియా గుట్టల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారని అన్నారు. కూబింగ్ నిత్యం కొనసాగుతుందని ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలు మావోల అణిచివేతకు పూర్తి సహాయ సహ కారాలు అందిస్తున్నారని, మూడేళ్లలో మావో యిస్టుల పక్షాళణ తప్పక జరుగుతుందన్నారు.

## తెలంగాణ నుంచి ఎపికి 2 వేల బస్సులు

>> తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగు రోడ్డ బస్టాపులలో విపరీతమైన రద్దీ నెలకొంది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/05/24

| DAY - SINGAM SERIES Dr No:238 | DAY - KUIL SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.100000/- 661149 | 1st Prize Rs.100000/- 189898 |
| 2nd Prize Rs.7000/- 92688 | 2nd Prize Rs.7000/- 05499 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07045 24450 25917 30839 54594 | 15184 26641 27217 36477 43378 |
| 57357 63433 73420 80947 96508 | 43985 53524 64119 69178 79691 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0304 0362 2333 3651 3705 6121 7866 | 1011 1793 2290 3010 3667 3861 4659 |
| 8209 9030 9746 | 6507 8082 9235 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0680 4015 4571 6462 6645 6819 7529 | 0807 2511 2685 3532 4626 4824 6162 |
| 7748 8254 9067 | 6576 7053 7158 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0290 1407 2666 3986 5568 7153 8900 | 0214 1989 3556 5218 6547 7334 8712 |
| 0352 1545 2717 4105 5570 7169 9065 | 0229 2180 3643 5326 6594 7335 8758 |
| 0509 1550 2757 4132 5670 7417 9090 | 0265 2215 3646 5460 6611 7361 9393 |
| 0632 1568 2963 4191 5688 7551 9321 | 0506 2218 3717 5480 6702 7385 9465 |
| 0665 1698 2968 4334 6185 7655 9589 | 0590 2241 3730 5491 6757 7430 9489 |
| 0702 1740 3139 4345 6361 7998 9597 | 0611 2317 4074 5571 6919 7696 9517 |
| 0710 1928 3140 4403 6464 8058 9607 | 0711 2431 4467 5603 6964 7903 9678 |
| 0758 1971 3156 4713 6501 8151 9709 | 0733 2945 4655 5774 7025 7956 9840 |
| 0809 1980 3219 4760 6598 8277 9852 | 0937 2968 4706 5780 7039 8071 9932 |
| 0847 1994 3232 4901 6802 8374 9950 | 1060 2997 4827 6003 7088 8216 9975 |
| 0920 2013 3364 4999 6861 8403 | 1106 3144 4896 6065 7122 8222 |
| 1066 2145 3527 5283 6865 8580 | 1388 3222 4955 6091 7139 8304 |
| 1080 2263 3537 5312 6964 8711 | 1494 3229 5031 6150 7159 8401 |
| 1181 2509 3781 5319 7037 8788 | 1729 3245 5126 6214 7273 8543 |
| 1189 2527 3853 5392 7109 8807 | 1740 3317 5148 6526 7323 8698 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/05/24

| DAY - ROSA SERIES Dr No:238 | DAY - DEAR SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.100000/- 394867 | 1st Prize Rs.100000/- 836724 |
| 2nd Prize Rs.7000/- 57979 | 2nd Prize Rs.7000/- 00638 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15502 29650 35500 42200 47714 | 38525 41135 45962 48736 51173 |
| 61429 71318 75563 76014 76427 | 54686 69821 79081 93012 94883 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1391 2046 2090 2976 3293 4356 5916 | 0822 1209 1417 2364 2388 3783 4516 |
| 5977 6045 8800 | 5966 6154 7716 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0291 0676 0880 1973 4253 4304 4541 | 2252 2780 3721 4406 5394 5884 6572 |
| 5408 7308 8601 | 8349 9046 9374 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0199 1420 2937 4037 5252 6374 8725 | 0002 1802 3398 4666 6182 7825 9068 |
| 0209 1523 3078 4226 5292 6538 8806 | 0174 1939 3496 4748 6277 7866 9082 |
| 0240 1623 3152 4236 5317 6578 8908 | 0262 2102 3528 4755 6312 8047 9128 |
| 0372 1705 3273 4337 5486 7087 8931 | 0353 2190 3555 5001 6314 8126 9328 |
| 0432 1714 3309 4340 5489 7277 8992 | 0540 2360 3615 5112 6397 8129 9393 |
| 0594 1859 3352 4360 5845 7445 9128 | 0824 2414 3629 5195 7034 8189 9438 |
| 0643 2139 3368 4389 5854 7611 9328 | 0875 2753 3723 5491 7072 8204 9537 |
| 0770 2211 3528 4430 5855 7674 9388 | 1133 2802 3896 5503 7157 8355 9615 |
| 0842 2323 3609 4467 5948 7681 9800 | 1213 2830 3933 5592 7307 8425 9823 |
| 0870 2461 3640 4547 5962 8022 9821 | 1215 2860 4000 5829 7347 8440 9968 |
| 1098 2473 3668 4572 6062 8080 | 1243 3036 4022 5890 7643 8565 |
| 1120 2699 3761 4674 6082 8124 | 1574 3115 4055 6045 7654 8865 |
| 1216 2841 3835 4807 6274 8556 | 1680 3139 4073 6115 7742 8890 |
| 1228 2861 3901 4850 6311 8636 | 1794 3175 4203 6129 7750 8901 |
| 1405 2890 3937 5251 6323 8712 | 1800 3297 4230 6131 7761 9011 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/05/24

| DAY - THANGAM SERIES Dr No:238 | DAY - VAIRAM SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.100000/- 458936 | 1st Prize Rs.50000/- 719383 |
| 2nd Prize Rs.7000/- 69768 | 2nd Prize Rs.7000/- 78583 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01922 06806 06950 21865 30605 | 15532 20554 23410 30413 54980 |
| 75252 77633 78218 85017 86880 | 59598 62459 67946 68027 81619 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0971 3049 3353 4728 5573 5653 7898 | 1217 2925 3023 3452 4476 5111 5323 |
| 8152 8183 8307 | 6546 6602 7546 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0437 1364 3232 3277 4169 4950 6499 | 0622 1882 2453 4942 5383 6661 6705 |
| 8408 8448 8846 | 8238 8623 9799 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0022 1483 2677 4600 5751 7389 9220 | 0052 1129 2605 4718 6999 8494 9418 |
| 0035 1532 3098 4668 5830 7494 9277 | 0293 1145 2887 4739 7030 8536 9579 |
| 0197 1702 3289 4725 5911 7741 9400 | 0357 1293 3011 4814 7213 8595 9611 |
| 0432 1765 3366 4741 6122 7930 9447 | 0430 1322 3287 4821 7215 8657 9705 |
| 0494 1818 3486 4888 6204 8237 9611 | 0484 1419 3511 5001 7229 8727 9708 |
| 0539 1846 3831 4937 6338 8360 9650 | 0551 1476 3577 5160 7238 8800 9803 |
| 0560 1852 3932 5051 6547 8365 9789 | 0583 1496 3636 5374 7415 8808 9810 |
| 0621 1928 3955 5086 6558 8454 9865 | 0666 1759 3650 5636 7572 8914 9837 |
| 0750 1949 4077 5140 6789 8482 9899 | 0717 1899 3781 5855 7817 8929 9952 |
| 0768 2071 4218 5288 6901 8617 9916 | 0756 1960 3826 6008 7825 8976 9987 |
| 0823 2229 4317 5362 6931 8730 | 0766 2093 3924 6061 7904 8984 |
| 1024 2236 4320 5489 7078 8737 | 0878 2098 4283 6173 7985 9012 |
| 1107 2343 4347 5528 7086 8900 | 0989 2117 4371 6257 8088 9164 |
| 1120 2403 4453 5570 7159 9080 | 1080 2236 4552 6391 8401 9279 |
| 1373 2437 4525 5654 7282 9082 | 1101 2479 4572 6910 8471 9296 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:238 | DAY - MANI SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.50000/- 986955 | 1st Prize Rs.50000/- 281612 |
| 2nd Prize Rs.7000/- 99294 | 2nd Prize Rs.7000/- 56029 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03987 13704 30569 32400 33673 | 25060 38093 50389 55234 58039 |
| 38630 49147 53344 65801 98449 | 69476 73494 76429 85379 91563 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0361 0527 1816 1948 3287 4074 4327 | 1837 1884 2034 3089 5467 6461 6875 |
| 6439 7269 8437 | 6892 9647 9860 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1672 2295 2467 3860 3980 6846 8660 | 1833 2224 3788 3872 5193 5484 6185 |
| 8681 9005 9353 | 6400 7184 9876 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1400 3508 5028 6387 8046 9010 | 0138 1806 3285 5083 6282 7863 9099 |
| 0190 1496 3512 5074 6391 8186 9098 | 0353 1844 3525 5187 6332 7906 9117 |
| 0232 1627 3513 5141 6486 8192 9182 | 0442 2050 3554 5215 6337 7925 9137 |
| 0318 1735 3802 5239 6629 8263 9426 | 0553 2051 3619 5259 6498 7945 9232 |
| 0339 1775 3971 5479 6881 8311 9501 | 0719 2058 3646 5303 6674 8156 9432 |
| 0509 1836 4104 5502 6904 8342 9639 | 0808 2192 3704 5393 6855 8195 9645 |
| 0513 2066 4138 5719 7242 8370 9747 | 0874 2229 3940 5451 6905 8286 9872 |
| 0624 2110 4143 5737 7350 8411 9758 | 1011 2261 4160 5613 6917 8396 9898 |
| 0729 2521 4298 5794 7391 8459 9767 | 1079 2476 4185 5819 6936 8432 9974 |
| 0820 2591 4493 5802 7511 8683 9876 | 1105 2691 4264 5936 7120 8532 9990 |
| 0854 2696 4556 6164 7623 8690 | 1186 2715 4283 5953 7165 8595 |
| 0913 2774 4576 6166 7660 8774 | 1209 3085 4593 6004 7173 8883 |
| 0941 2841 4705 6300 7719 8890 | 1391 3144 4647 6141 7176 8980 |
| 1143 2856 4855 6316 7782 8891 | 1416 3214 4781 6255 7274 9027 |
| 1353 3425 5015 6345 7850 8938 | 1445 3267 4876 6280 7580 9060 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/05/24

| DAY - KUMARAN SERIES Dr No:238 | DAY - VISHNU SERIES Dr No:238 |
|---|---|
| 1st Prize Rs.50000/- 147743 | 1st Prize Rs.50000/- 835956 |
| 2nd Prize Rs.7000/- 42690 | 2nd Prize Rs.7000/- 94753 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01614 05082 11742 16673 29756 | 36472 42671 47257 47665 57605 |
| 33579 42115 67449 74469 76167 | 58360 66335 71485 79144 92108 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0131 0489 2191 4022 4097 4997 7306 | 1446 2115 3297 5373 6380 6730 6994 |
| 7752 8326 8766 | 7655 8250 8970 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0674 0706 1396 3416 3461 3909 4540 | 1307 1719 1842 2700 3122 3968 6927 |
| 8319 8636 9425 | 8284 9436 9852 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1890 3143 4544 6094 7369 9083 | 0169 1457 3320 4896 6280 7231 8627 |
| 0669 1967 3324 4741 6201 7422 9286 | 0200 1486 3344 4914 6286 7313 8865 |
| 0734 2051 3573 4841 6204 7971 9318 | 0215 1553 3496 5006 6322 7505 9069 |
| 0745 2097 3637 5062 6218 8131 9595 | 0367 1565 3574 5083 6346 7621 9070 |
| 1019 2216 3793 5182 6236 8157 9648 | 0404 1652 3703 5091 6487 7811 9273 |
| 1046 2257 3829 5241 6302 8233 9676 | 0490 1738 3800 5125 6569 7850 9319 |
| 1077 2359 3902 5482 6327 8431 9704 | 0496 1765 4131 5267 6581 8029 9677 |
| 1097 2457 3992 5493 6354 8509 9716 | 0500 1829 4141 5326 6696 8032 9815 |
| 1128 2528 4038 5525 6392 8571 9748 | 0539 2401 4371 5331 6769 8089 9878 |
| 1391 2622 4091 5551 6612 8592 9853 | 0545 2580 4408 5333 6790 8240 9987 |
| 1402 2645 4288 5619 6705 8779 | 0631 2808 4420 5416 6793 8373 |
| 1523 2811 4396 5806 6878 8827 | 0635 2958 4465 5715 6847 8419 |
| 1691 3060 4403 5937 6964 8845 | 1108 3037 4862 5759 6948 8430 |
| 1718 3067 4419 5995 7123 8867 | 1220 3043 4865 6079 7110 8546 |
| 1768 3125 4468 6037 7171 8993 | 1380 3087 4871 6226 7188 8586 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/05/24

| SWARNALAXMI SERIES Dr No:238 | DAY - LION SERIES Dr No:97 |
|---|---|
| 1st Prize Rs.50000/- 379518 | 1st Prize Rs.50000/- 256991 |
| 2nd Prize Rs.7000/- 65834 | 2nd Prize Rs.7000/- 14738 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14563 26648 34305 41364 56565 | 15324 25601 33991 37486 45662 |
| 74909 83236 84659 95231 99756 | 55457 68560 75214 83564 95637 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0104 1725 1828 2061 2354 3469 4830 | 0999 2640 4633 5385 5825 5857 7106 |
| 5592 8344 8415 | 7843 8148 9911 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0598 2808 3671 4332 4758 5739 6849 | 1638 3130 3821 3973 4642 5188 5418 |
| 6919 6968 7588 | 5592 6092 8798 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0139 1646 3376 4784 5976 7228 9036 | 0117 1838 3823 5564 7094 8109 8925 |
| 0172 1718 3445 4932 5994 7252 9167 | 0167 2120 3899 5655 7184 8134 8965 |
| 0183 2169 3485 4934 6032 7338 9420 | 0191 2144 3961 5871 7198 8208 9153 |
| 0237 2324 3598 5022 6086 7855 9458 | 0404 2230 4091 5931 7291 8279 9240 |
| 0303 2333 3601 5032 6244 7986 9544 | 0464 2369 4166 5939 7301 8403 9421 |
| 0479 2611 3686 5285 6281 8162 9603 | 0586 2511 4187 5976 7352 8575 9503 |
| 0662 2700 4052 5334 6344 8214 9704 | 0671 2616 4205 6176 7365 8603 9772 |
| 0669 2919 4122 5335 6353 8233 9840 | 0839 2673 4224 6249 7389 8604 9889 |
| 0744 2951 4180 5409 6399 8240 9916 | 0896 2748 4261 6344 7443 8637 9921 |
| 0757 3002 4185 5464 6462 8277 9966 | 1142 2762 4323 6491 7551 8661 9997 |
| 0865 3009 4291 5528 6524 8409 | 1320 2806 4394 6520 7768 8721 |
| 1038 3201 4389 5683 6726 8477 | 1361 2912 4680 6647 7881 8774 |
| 1080 3237 4502 5890 6887 8780 | 1594 3017 4689 6793 7885 8861 |
| 1290 3283 4625 5931 7046 8842 | 1678 3131 4887 6894 7972 8898 |
| 1517 3372 4658 5963 7080 8864 | 1730 3203 5095 7019 8047 8924 |

## పతనం అంచున జగన్ సర్కార్

>> ప్రయోజనమేముందని ప్రశ్నించారు .మానవతా దృక్పథం ఉన్న ప్రభుత్వాలే అధికారంలో ఉండాలని, ప్రజల కష్టాలను కనీసం వినలేని ప్రభుత్వాలెందుకని పవన్ కల్యాణ్ నిలదీశారు. రాష్ట్ర యువత శక్తి యుక్తుల్ని వాలంటీర్ల పేరిట జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మీద గులకరాయి పడితే నిందితుల్ని 48 గంటల్లో పట్టుకోగలిగిన వ్యవస్థ ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వైఎస్ వివేకానంద హత్య కేసు నిందితుల్ని ఎందుకు పట్టుకోలేకపోయిందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. కావాలనే వివేకానంద హత్య కేసు నిందితుల్ని జగన్ ప్రభుత్వం కాపాడుతోందని తెలిపారు. ఈ ఎన్నికల్లో వివేకానంద హత్య ఉదంతం తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పవన్ అన్నారు. పవన్ ఓటమి భయంతో విదేశాలకు పారిపోయే ప్రయత్నాల్లో ఉన్నాడన్నారు.అన్యాయాన్ని తుదముట్టడించడానికి అందరు సంఘటితం కావాలన్నారు.ధర్మం కోసం అందరు కలిసి జగన్‌ను ఎదుర్కొంటున్నామని తెలిపారు.

## పేద ప్రజలకు పెద్దకొడుకుగా ఉంటా

>>ప్రభుత్వం అమలు చేసిన ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు ఆస్తుల హక్కుల కోల్పోకుండా చూస్తామన్నారు.అదేవిదంగా ఉద్యోగులకు ఐఆర్ ఇవ్వడంతో పాటు మెరుగైన పిఆర్సి అందించి తక్కువ దరలకే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు.అదేవిదంగా పేద ప్రజలకు ఉచితంగా రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వడంతో పాటు ఎప్పటి నుండో నిలిచిపోయిన గృహాలు ఉచితంగా పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని హామి ఇచ్చారు.ఎన్నో ఏళ్లుగా నామమాత్రంగా 18 వేలుకు ఉద్యోగం చేస్తున్న హోంగార్డులకు 25 వేలు వేతనం పెంపుదల చేయడంతో పాలు నియామకాల్లో రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తామన్నామన్నారు.అలాగే పోలీస్ శాఖ సంక్షేమానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.రాష్ట్రంలో రైతులకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి సాగునీరు అందించడంతో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగలు భర్తీ చేసి విధ్యుత్ చార్జీలు పెంపుదల చేయకుండా ఉండేందుకు కూటమి అధికారంలోకి రావలిసిన అవసరం ఉందన్నారు.ప్రజల పక్షన పోరాడుతున్న తనను జైల్లో పెట్టడంతో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని సీఎం జగన్ ఎంతోగానో ఇబ్బంది పెట్టారని విమర్శించారు.టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో గంజాయి బృందాలపై ఉక్కు పాదం మెపుతామని చంద్రబాబు స్పష్టం చేసారు.టిడిపి మేనిఫెస్టోలో పొందు పరిచిన సూపర్ సిక్స్ పథకాలు తప్పనిసరిగా అమలు చేస్తామని చెప్పారు.ఈ సభలో టీడీపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,మాజీ మంత్రి మరడాని రంగారావు,జనసేన అధికార ప్రధినిధి రెడ్డి అప్పలనాయుడు,బలరాం,కొట్టు మనోజ్ దాసరి అంజనేలు నాయుకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నగదు బదలీపై ఇంత జాప్యమెందుకు?

>> మే నెలల్లో ఎన్నికల కోడ్ ఇబ్బంది ఉంటుందని తెలుసు కదా అని ప్రశ్నించింది.ఇవాళే జమ చేయాలన్న తేది ముందే నిర్ణయమై ఉంటే వాటికి సంబంధించిన పత్రాలు ఇవ్వాలని ,మధ్యాహ్నం 3గంటలల్లోపు సమాధానం చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.మరో పక్క సంక్షేమ పథకాల నిధుల విడుదల ఏపీ హైకోర్టు శుక్రవారం అర్ధరాత్రి వరకు వెసులు బాటు కల్పించింది.ఈ పరిస్దితుల్లో ఈసీ ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం,లేఖ రాయడంతో అస్సలు హైకోర్టు ఆదేశాల అమలు సందిగ్దంగా మారింది.అయితే అధికారులు మాత్రం డిబిటీ విధానంలో సంక్షేమ పథకాల నిధులను విడుదల చేస్తామని చెబుతున్నారు.ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి వివరణ ఇచ్చారు.కేవలం నిధుల కొరత కారణంగా

నిధుల చెల్లింపు ఆలస్యమైందని జవహర్‌రెడ్డి కేంద్రం ఎన్నికల సంఘం లేఖలకు బదులిచ్చారు.దీనిపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం అలాంటప్పుడు ఫలానా తేదినే నిధులు ఇస్తామంటే సరికాదని,మే 13 తరువాత ఎప్పుడైన సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేసుకోవచ్చునని స్పష్టం చేసింది.

## తెలుగు రాష్ట్రాలకు ఎన్నికల రైళ్లు

>> ప్రయాణంలో భువనేశ్వర్ నుంచి పూణే వెళ్లే నెంబర్ 01048 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 12న ఆదివారం రాత్రి 9 :25 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి, మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటలకు పూణే చేరుకుంటుంది. మార్గ మద్యంలో ఈ రైళ్లు డోన్లు, ఖుర్దువాడి, షోలాపూర్, గుల్బర్గా, వాడి, సికింద్రాబాద్, నల్గొండ, గుంటూరు, విజయవాడ, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, బరంపురం, ఖుర్దారోడ్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

**చెన్నై ఎగ్మోర్-విశాఖ-చెన్నై ఎగ్మోర్ ప్రత్యేక రైళ్లు :** విశాఖపట్నం నుంచి చెన్నై ఎగ్మోర్ వెళ్లే నెంబర్ 08577 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారాల్లో సాయంత్రం 5:35 గంటలకు విశ్శాఖ నుంచి బయల్దేరి, మంగళవారం ఉదయం 8:45 గంటలకు చెన్నై ఎగ్మోర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై ఎగ్మోర్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08578 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 14 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారాల్లో చెన్నై ఎగ్మోర్ ను ంచి ఉదయం 10:30 గంటలకు బయల్దేరి, అదే రోజు అర్థరాత్రి (బుధవారం తె ల్లవారు ఝామున) 1:00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మ ఆర్గ మధ్యంలో దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు స్టేషన్లలో నిలుస్తాయి. ఖుర్దారోడ్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07130 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11న శనివారం రాత్రి 11:30 గంటలకు ఖుర్దారోడ్ నుంచి బయల్దేరి ఆదివారం రాత్రి 10:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అలాగే ఈ నెల 11న, శనివారంసికింద్రాబాద్ నుంచి ఖుర్దారోడ్ వెళ్లే మరో సర్వీసు నెంబర్ 07131 ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి శనివారం సాయంత్రం 6:20 గంటలకు బయల్దేరి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు ఖుర్దారోడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఖుర్దారోడ్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే న ఎంబర్ 07132 ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12న ఆదివారం రాత్రి 11:30 గంటలకు ఖుర్దారోడ్ నుంచి బయల్దేరి సోమవారం రాత్రి 10:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మ ద్యంలో నల్గొండ,, మిర్యాల గూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ,గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, పలస, బరంపురం స్టేషన్‌లలో నిలుస్తాయి.

**బెంగుళూరు-భువనేశ్వర్-బెంగుళూరు ప్రత్యేక రైళ్లు :** బెంగుళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 06247 ఎన్నికల ప్రత్యేక రైలు ఈ నెల 11న శనివారం తెల్లవారుజామున 05:15 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, ఆదివారం ఉదయం 8:30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భువనేశ్వర్ నుంచి బెంగుళూరుకు వెళ్లే నెంబర్06248 ఎన్నికల ప్రత్యేక రైలు భువనేశ్వర్ నుంచి ఈ నెల 12న ఆదివారం ఉదయం 9:30 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:45 గంటలకు బెంగుళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో క్రిష్ణరాజపురం, బంగారుపేట, జోలార్‌పేట్, కాట్పాడి, రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్ స్టేషన్లలో నిలుస్తాయి.

11-5Pg-II-3exHMNWJQE.qxd:11-5Pg-II-3exHMNWJQE.qxd 11/05/24 12:39 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అనంతపురం fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 101 పేజీలు: 8+8 వెల: 6.50

## దేశంలో కరోనా తాజా కేసులు-118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.



యువతకు 20 లక్షల ఉద్యోగాలు/నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి కోసం
బాబును మళ్ళీ రప్పిద్దాం

# నగదు బదిలీపై ఇంత జాప్యమెందుకు?

## సర్కార్‌కు సిఇసి మరో లేఖ

## సిఎస్ జవహార్‌రెడ్డి వివరణ



**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:**నగదు బదిలీ పథకాలపై ఏపీ ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం మరో సారి లేఖ రాసింది.సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేసేందుకు డిబిటీ బటన్ నొక్కి చాలా కాలమైన ఇప్పటి వరకు లబ్దిదారుల ఖాతాల్లో ఎందుకు డబ్బు జమలేక పోయారని ప్రశ్నించింది. జనవరి24 నుంచి మార్చి24 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తమ ముందుంచాలని స్పష్టం చేసింది. వారాలపాటు ఆపి ఇవాళే నిధులు జమ చేయకపోతు ఏమవుతుందని ప్రశ్నించింది.ఈ అంశంపై హైకోర్టు కుడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వలేదని లేఖలో ఈసీ పేర్కోంది.పోలింగ్ తేది ముందు ఎందుకు ఇవ్వాలనుకుంటున్నారో వివరించాలని సూచించింది.ఈ ఐదేళ్ళలో బటన్ నొక్కిన సమయానికి, నిధుల బదిలీ మధ్య వ్యవధి ఎంతో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించింది. నిధుల జమకు ఏప్రిల్, >>2



# పేద ప్రజలకు పెద్దకొడుకుగా ఉంటా

## కూటమి అధికారంలోకి వస్తే

## ఎమ్మార్పీయస్ వర్గీకరణ

## హోంగార్డులకు నెలకు రూ.25 వేలు

## ఏలూరు బహిరంగసభలో చంద్రబాబు

**ఏలూరు, ప్రభాతవార్త:** మన బిడ్డల భవిష్యత్తు మార్చడానికి మూడు రోజులు మాత్రమే గడువుంది.ఇప్పుడు జరగబోయే సర్వత్రిక ఎన్నికల్లో 1983 నాటి మెజార్టీని తిరగరాయాలి...సామాజిక న్యాయం కోసం ఏలూరులో ఎంపి సీటు యాదవులకు కేటాయించాం..పేద ప్రజలకు పెద్ద కొడుకుగా ఉంటా ఈ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అవినీతి,దోపిడి ముగింపు పలకాలి..గెలుపే ద్యేయంగా కూటమి సభ్యులు పనిచేయండి అంటూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చాడు.శుక్రువారం ఏలురులోని పన్నెండు పంపులు సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ఏలూరు టిడిపి ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఏలూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి బండేటి రాధా కృష్ణయ్యలతో కలిసి పాల్గొని వీరిద్దరిని అఖండ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలను కోరారు.ఈ సంర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తియితే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదన్నారు.అయితే రాష్ట్ర బవిష్యత్తుపై వైసిపి ప్రభుత్వం కొట్టిన దెబ్బ తనకు చాలా భాధ కలిగిస్తుందన్నారు.పోలవరం ప్రాజెక్టు గోదావరిలో ముంచేసారని ఎద్దేవ చేశారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వసస్తే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించి న్యాయ ం చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిదంగా టిడిపి కూటమి ప్రభుత్వం అధికారుల వస్తే ఎంఆర్పిఎస్ నేతల డిమాండ్ కు తగ్గట్టుగా ఏ.బి.సి.డి దామాషా ప్రకారం రి.ర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు.మైనార్టీల రిజరేషన్లను తన ప్రభుత్వం కాపాడుతుందని అవసరమైతే న్యాయస్దానానికి వెళ్లి పోరాడుతానని న ఎ్పష్టం చేశారు.మైనార్టీలకు రు 5 లక్షల వరుకు వడ్డీ లేని రుణాలు ఎసైతం అందించి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తామన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వస్తే జగన్ >>2

## తెలంగాణ నుంచి ఎపికి 2 వేల ఎన్నికల బస్సులు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త :** పార్లమెంటు ఎన్నికల కోసం టీఎస్ఆర్టీసీ ఆంధ్రప్రదేశ్‌కు 2 వేల ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. వీటిలో ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆది వారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. ప్రయాణికుల రద్దీ మేరకు టీఎస్ఆర్టీసీ బస్సులు నడపనుంది. ఏపీలో ఈనెల 13న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో నివసించే ఆ రాష్ట్ర ప్రజలంతా ఇప్పటి నుంచే తమ స్వస్థలాలకు తరలి వెళుతున్నారు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓటు వేసేందుకు వెళ్లనుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. అయినా, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎలాగైనా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్న ఉద్దేశ్యంతో లక్షలాదిగా ఆ రాష్ట్ర ప్రజలు తరలి వెళుతున్నారు. దగ్గరలోని గ్రామాల ప్రజలు తమ స్వస్థలాలకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులను ఎంచుకుంటున్నారు. మరి కొందరు సొంత వాహనాల్లో కుటుంబ సభ్యులతో కలసి వెళుతున్నారు. దీంతో నగరమంతా దాదాపు ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, >>2

# రానున్నది కూటమి సర్కార్



శుక్రవారం జోరువానలో గన్నవరం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

## రాజకీయ రౌడీలను తుంగలో తొక్కుతాం

## నవరత్నాలు కాదు అవి నవమోసాలు


## సైకోల సంగతి తేలుస్తాం: చంద్రబాబు

**గన్నవరం(కృష్ణా), మే 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాజకీయరౌడీలను తుంగలో తొక్కేస్తామని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. శుక్రవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన బహిరంగసభకు హాజరైన ఆయన ప్రసంగిస్తూ వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయరౌడీలో పెరిగిపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారందరి లెక్కలు తేలుస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ప్రభుత్వంపై వ్యతిరేకతతో కూటమికి ఓట్లు వేసారని కూటమి ప్రభంజనం ప్రారంభమైందన్నారు. ఓట్లు వేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన ఉద్యోగులను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు కూడా కూటమి అభ్యర్థులకు భారీ మెజార్టీ చేకూర్చాలని పిలుపునిచ్చారు. నవరత్నాలు అమలు చేస్తానంటూ జగన్ నవమోసాలు చేసాడని ఆరోపించారు. రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చారని తాము అధికారంలోకి వచ్చిన తరువాత గంజాయిని అరికడతామని హామీ ఇచ్చారు. వైసిపి ఐదేళ్ళ పాలనతో రాష్ట్రంలో ఒక్కరైనా సంతోషంగా ఉన్నారా అని ప్రశ్నించారు. చేతగాని పాలనతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని మండిపడ్డారు. రివర్స్ పాలనతో రాష్ట్రం వెనుకపడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం పనిచేసే పార్టీ టిడిపి అని పేర్కొన్నారు. తాడేపల్లిలో పెద్దసైకో ఉంటే గన్నవరంలో పిల్లసైకో ఉన్నాడని వీరందరి సంగతి తేలుస్తామని హెచ్చరించారు. గన్నవరంలో పార్టీ కార్యాలయం తగుల బెట్టారని, అరాచకశక్తులకు అడ్డాగా మార్చారని ఆందోళన వ్యక్తం చేసారు. పోలవరం కాలువ మట్టిని, బ్రహ్మలింగయ్య చెరువు మట్టిని అమ్ముకుని కోట్లాదిరూపాయలు కొల్లగోట్టారని ఆరోపించారు. వీరి అక్రమాలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తాతలు తండ్రులు ఇచ్చిన భూముల రికార్డులపై జగన్ బొమ్మ ఎందుకని ప్రశ్నించారు. ఈచట్టాన్ని అందరూ వ్యతిరేకించాలని జగన్ బొమ్మతో ఇస్తున్న పుస్తకాలను చించి వేయాలని పిలుపునిచ్చిన ఆయన పుస్తకాల ప్రతులను చించివేసారు. ప్రస్తుతం జగన్ బొమ్మతో ఉన్న భూ రికార్డుల స్థానంలో రాజముద్రతో కొత్త పుస్తకాలు అందిస్తామన్నారు. మరో 24రోజుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే ల్యాండ్‌టైటిలింగ్ యాక్టను రద్దుచేస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం టిడిపి కంచుకోటఅని ఇక్కడ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ గెలుపు >>2

# పతనం అంచున జగన్ సర్కార్

## మూడు రాజధానులు అవసరం లేదు

## కూటమి ప్రభంజనాన్ని ఆపలేరు: జనసేన అధినేత పవన్



**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్ని, రాజకీయనాయకుల్ని మానసిక హింసకు గురిచేసే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరముందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆర్థిక, సామాజిక భద్రత, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యమే ఎన్డీఏ ఉమ్మడి అజెండా అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాలనా వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు రాష్ట్రానికి అవసరం లేదని శాసన, పాలన, న్యాయ విభాగాలన్నీ ఒకే చోట ఉన్న రాజధాని మాత్రమే ఉండాలని తేల్చి చెప్పారు. జనసేన రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పవన్ కల్యాణ్ జగన్ ప్రభుత్వం పతన దిశలో ఉందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభంజనాన్ని ఎవ్వరు ఆపలేరన్నారు. వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సరైన ఆలోచనా విధానం లేని పాలకులుంటే ఎన్ని గొప్ప చట్టాలున్నా నిష్ప్రయోజనమేనని పవన్ కల్యాణ్ తెలిపారు. అందుకు నిదర్శనమే ల్యాండ్ టైటిలింగ్ చట్టమన్నారు. ప్రజల ఆస్తులపైనా, సరిహద్దులపైనా పాలకుల ముద్రలు సరికాదన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలపై, సరిహద్దు రాళ్లపైనా జగన్ బొమ్మలు వేసుకోవడం వల్లే ఈ చట్టం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరిగాయని వీటి వెనుక ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. రైతులకు కనీసం గోదా సంచుల్ని కూడా సరఫరా చేయలేని రైతు భరోసా కేంద్రాలు రాష్ట్రంలో ఎన్ని ఉంటే >>2

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## 12 మంది మావోయిస్టుల మృతి

**చర్ల ప్రభాతవార్త:**.ఛత్తీస్‌ఘఢ్‌లోని గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా అటవి ప్రాంతంలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భీకరపోరు సాగింది.. పిడియా అటవి ప్రాంతంలో మావోయిస్టులు భారీ ఎత్తున సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో బీజాపూర్ సుక్మా దంతెవాడ జిల్లాల ఉమ్మడి డిఆర్జి ఎస్టీఎఫ్ సిఆర్ పిఎఫ్ బలగాలు మావోల డెన్‌పై ఏక కాలంలో దాడికి పాల్పడ్డారు. భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఇరు వార్గల మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు ఎదరుకాల్పులు జరిగాయి. పిడియా అటవి ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పన్నెండు మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో అగ్రనేతలు ఉన్నట్లు సమాచారం. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు డీవిసీఎం సభ్యులు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలుస్తుంది. భారీ ఎత్తున >>2

# తెలుగు రాష్ట్రాలకు ఎన్నికల రైళ్లు

## పోలింగ్ రోజున ఓటువేసి వెళ్లేట్లుగా వివిధ ప్రాంతాలకు ఏర్పాట్లు

**గుంతకల్లు రైల్వే, మే 10 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ సహా ప్రస్తుతం జరుగుతున్న లోకసభ, వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల నేపథ్యంలో, జీవనోపాధి నిమిత్తం ఆయా రాష్ట్రాలకు వలస వెళ్లిన ప్రజలు తమ తమ సొంత ప్రాంతాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకునే నిమిత్తం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా ఎన్నికల ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**ముంబై-భువనేశ్వర్-ముంబై ప్రత్యేక రైళ్లు :** ముంబై నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 01049 వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11న శనివారం ఉదయం 11:05 గంటలకు ముంబై నుంచి బయల్దేరి ఆదివారం అర్థరాత్రి (సోమవారం తెల్లవారుజామున) 1:45 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 01050 వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న సోమవారం రాత్రి 11:00 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 12:15 గంటలకు ముంబై చేరుకుంటుంది. మార్గ మ ధ్యంలో ఈ రైళ్లు దాదర్, కళ్యాణ్, లోనవాలా, పూణే, డోన్లు, ఖుర్దువాడి, షోలాపూర్, గుల్బర్గా, వాడి, వికారాబాద్, సికింద్రాబాద్, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట, పిఠాపురం, దువ్వాడ, విజయనగరం, బరంపురం, ఖుర్ధారోడ్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

**పూణే-భువనేశ్వర్-పూణే ప్రత్యేక రైళ్లు :** పూణే నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 01047 వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11న శనివారం ఉదయం 11:30 గంటలకు పూణే నుంచి బయల్దేరి, ఆదివారం సాయంత్రం 4:45 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. తిరుగు >>2



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 11 మే 2024 4


# కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్



కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 10 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికలు-2024 కోసం జెఎన్‌టియులో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల్లో, రిసెప్షన్ కేంద్రాల్లో 12వతేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియులో సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలాంటి పెండింగ్ లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూముల్లో స్టిక్కరించి వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని చోట్లా డబుల్ లాక్ సిస్టం వుండాలన్నారు. ప్రతిచోటా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అన్ని ప్రాంతాల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. బ్యారికేడింగ్ త్వరగా పూర్తి చేయాలన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఉరవకొండ ఏఆర్ఒ శిరీష, నోడల్ అధికారులు ఓబుల్‌రెడ్డి, శోభారాణి, అప్పాజీ, చౌదరి, తిప్పేస్వామి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

అభివృద్ధి,సంక్షేమం కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

ఆత్మకూరులో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన పరిటాల సునీత



గజమాలతో స్వాగతం పలికిన మండల తెదేపా నాయకులు

**ఆత్మకూరు మే 10 ప్రభాతవార్త**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చ ంద్రబాబుతోనే సాధ్యమని తెదేపా నాయకరాలుమాజీమంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు.శుక్రవారం ఆత్మకూరులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతకు,ఎంపి అభ్యర్థి బి,కె పార్థసారధికి గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో ఏ ఒక్క చెరువుకైనా నీరు ఇచ్చారని,ఏ గ్రామానికైనా రోడ్డు వేశారని ఎద్దేవాచేశారు.నియోజకవర్గంలో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ సైకో పాలనలో ఎక్కడ అభివృద్ధి జరిగింది చూపాలన్నారు.మంత్రిగా ఉన్న సమయంలో రోడ్లుగాని,సి,సి రోడ్లు వేయడం జరిగిందన్నారు.రాప్తాడు నియోజకవర్గంలో 5 వేలు కోట్లుతో అభివృద్ధి చేశానని,మరి నీవు ఏమి చేశావని ఆమె నిలదీశారు.ఎమ్మెల్యే తన అభివృద్ధి కోసమే కష్టపడాడని,ప్రజల కోసం ఏమి చేశాడని విమర్శించారు,మండల ప్రజలు సార్వత్రిక ఎన్నికలో అలోచించి ఓటు వేయాలని,అభివృద్ధి జరిగాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటువేసి ఎమ్మెల్యే,ఎంపిల అభ్యర్థిలను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జ్ బాలాజీ,కన్వీనర్ శ్రీనివాసులు,రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి,నాయీబ్రహ్మణ సాధికార కమిటీ సభ్యులు మంగలి ఆనంద్,వాల్మీకి కమిటీ సభ్యులు కందుల ఓబుళపతి,మండల తెదేపా నాయకులు రమేష్‌నాయుడు,మనోరంజన్,రాజారమేష్,అంకే అనంద్, కృష్ణమోహన్‌చౌదరి,సుబ్బర హరికృష్ణ,పూల ఓబుళపతి, అక్కులన్న, రాందాసు, బాబా,తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం పార్లమెంట్‌లో గెలిచేది ఎవరో..

- టిడిపి, వైసీపీ అభ్యర్థుల మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో పోటీ




బాలకృష్ణ



సవిత



ఎం.ఎస్.రాజు



పల్లె సింధూరారెడ్డి



కందికుంట వెంకటప్రసాద్



సత్యకుమార్



పరిటాల సునీత



బి.కె.పార్థసారధి



బోయ శాంతమ్మ

**అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని హిందూపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా కురుబ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే బి.కె.పార్థసారధి పోటీ చేస్తుండగా వైసీపీ అభ్యర్థిగా బోయ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి జె.శాంత బరిలోకి దిగారు. ఇద్దరు బీసి సామాజిక వర్గానికి చెందిన వారు పోటీ పడుతుండటంతో ఈ స్థానానికి ఎన్నిక కూడా రసవత్తరంగా మారింది. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షునిగా, పెనుకొండ ఎమ్మెల్యేగా, హిందూపురం ఎంపిగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా టిడిపి తరుపున బికె.పార్థసారధి పని చేసి పార్టీలో గట్టి పట్టు సాధించారు. పార్లమెంట్ స్థానంలోని వివిధ నియోజకవర్గాల అభ్యర్థులతోపాటు పార్టీ జిల్లా, ద్వితీయ శ్రేణి నాయకులతో కూడా మంచి సంబంధాలు పెట్టుకున్నారు. పార్టీ కార్యకర్తలతో మమేకమై పని చేస్తూ వచ్చారు. పెనుకొండ అసెంబ్లీ టికెట్ చేజిక్కించుకుని ఎ న్నికల్లో గెలిచి ఒక్కసారైనా మంత్రి కావాలని ఆశించారు. అయితే పెనుకొండ స్థానానికి బికె.పార్థసారధి కాకుండా టిడిపి నేత సవితకు పార్టీ అధిష్టాన వర్గం టికెట్ ఇచ్చింది. దీంతో తీవ్ర అసంతృప్తికి గురై బికె.పార్థసారధి మద్దతు దారులు పెనుకొండలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు మొదట్లో చేశారు. ఆ తర్వాత పార్టీ అధిష్టాన వర్గం సర్దిచెప్పి ఎంపి టికెట్ ఇవ్వడంతో అసమ్మతి సన్నగిల్లిపోయింది. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను జనంలోకి తీసుకెళ్తూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బికె.పార్థసారధి ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారం కొనసాగిస్తూ వస్తున్నారు. తన విజయానికి ఢోకా లేదన్న ధీమాతో బికె.పార్థసారధి ఉన్నారు. వైసీపీ అభ్యర్థిగా ఎవరూ ఊహించని విధంగా బోయ సామాజిక వర్గానికి చెందిన శాంతను వైసీపీ అధిష్టాన వర్గం ఎన్నికల బరిలోకి దించింది. బళ్లారి జిల్లాలో కీలక నేతగా ఉన్న మాజీ మంత్రి శ్రీరాములు సోదరి అయిన శాంత గతంలో బళ్లారి జిల్లా ఎంపిగా పని చేసింది. హిందూపురం లోక్ సభ స్థానంలో వాల్మీక సామాజిక వర్గాం ఓట్లు ఎక్కువగా ఉండటంతో బళ్లారి మాజీ ఎంపి శాంతను వైసీపీ ఎన్నికల బరిలోకి దించింది. హిందూపురం లోక్ సభ పరిధిలో అసెంబ్లీ వైసీపీ అభ్యర్థులతో కలసి శాంత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తోంది. రాప్తాడు, హిందూపురం, మడకశిర, తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపి అభ్యర్థి శాంత ఎన్నికల ప్రచారం, రోడ్ షోల్లో తరచూ పాల్గొంది. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు తమను గెలిపిస్తాయని ఎంపి అభ్యర్థి శాంత ధీమాతో ఉన్నారు. హిందూపురం లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన సాహిన్ ఇంటికే పరిమితం అయ్యారని ఎక్కడా ప్రచారం చేయడం లేదని అభిప్రాయం ఉంది. హిందూపురం ప్రాంతానికి చెందిన సాహిన్ బెంగుళూరులో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. సాహిన్ ఎక్కడా ప్రచారం చేయకపోవడంతో కాంగ్రెస్ పోటీ నామమాత్రంగా ఉందని చెప్పవచ్చు. హిందూపురం లోక్ సభ పరిధిలో 14,56,775 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు 8,32,681, పురుషులు 7,11,048 మంది, ఇతరులు 76 మంది ఉన్నారు.

హిందూపురం లోక్ సభ పరిధిలో ప్రస్తుతం 13 మంది బరిలో ఉంటే టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధి వైసీపీ అభ్యర్థి జె.శాంత మధ్య గట్టి పోటీ నెలకొంది. హిందూపురం లోక్ సభ పరిధిలో హిందూపురం, మడకశిర, పెనుకొండ, ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఆయా అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ టిడిపి అభ్యర్థుల బలాబలాలను బట్టి ఎంపి అభ్యర్థుల విజయావకాశాలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో క్రాస్ ఓటింగ్‌కూడా జరిగే అవకాశం లేకపోలేదు. హిందూపురం అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ (టిడిపి), కురుబ దీపిక(వైసీపీ) మధ్య గట్టి పోటీ ఉంది. మడకశిర స్థానంలో ఈరలక్కప్ప (వైసీపీ), ఎంఎస్.రాజు(టిడిపి) మధ్య, పెనుకొండ స్థానంలో మంత్రి ఉషాశ్రీ చరణ్(వైసీపీ), సవిత (టిడిపి) మధ్య గట్టి పోటీ ఉంది. ధర్మవరంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి (వైసీపీ), సత్యకుమార్ (బిజెపి) మధ్య, కదిరిలో టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్(టిడిపి), వైసీపీ అభ్యర్థి మగ్బుల్ మధ్య పోటీ నెలకొంది.

పుట్టపర్తిలో టిడిపి అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి, వైసీపీ అభ్యర్థి దుద్దుకుంట శ్రీ ధర్‌రెడ్డి మధ్య, రాప్తాడు స్థానంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి (వైసీపీ), మాజీ మంత్రి పరిటాల సునీత(టిడిపి) మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ నెలకొంది. హిందూపురం లోక్ సభ స్థానం నుంచి 1984లో కె.రామచంద్రారెడ్డి (టిడిపి), 1989లో ఎస్.గంగాధర్ (కాంగ్రెస్), 1991లో ఎస్.గంగాధర్(కాంగ్రెస్), 1996లో ఎస్.రామచంద్రారెడ్డి (టిడిపి), 1998లో ఎస్.గంగాధర్ (కాంగ్రెస్), 1999లో బి.కె.పార్థసారధి (టిడిపి), 2004లో కల్‌నల్ నిజాముద్దీన్ (కాంగ్రెస్), 2009లో నిమ్మల కిష్టప్ప (టిడిపి), 2014లో నిమ్మల కిష్టప్ప(టిడిపి)లు గెలుపొందారు. 2019లో వైసీపీ అభ్యర్థి గోరంట్ల మాధవ్, టిడిపి అభ్యర్థి నిమ్మల కిష్టప్పపై భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధి, వైసీపీ అభ్యర్థి శాంతలలో ఓటరు దేవుళ్ల ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే.



కురుబ దీపిక



ఉషాశ్రీ చరణ్



ఈరలక్కప్ప



దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



మక్బూల్ బాషా



కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# గుమ్మనూరుపై గుర్రుగా తెలుగుతమ్ముళ్లు

- గెలిస్తే కుటుంబసభ్యుల పాలన తప్పదా - ఆలూరులో అక్రమాలపై గుంతకల్లు ప్రజల్లో చర్చ - ఎన్నికల్లో గుమ్మనూరుకు పరాభవం తప్పదా



వై.వెంకటరామిరెడ్డి,



గుమ్మనూరు జయరాం

**అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో**

వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రెండు విడతల్లోను ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను మంత్రిగా కొనసాగించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మొగ్గు చూపారు. వాల్మీకులకు ప్రాధాన్యత ఇవ్వాలన్న లక్ష్యంతో గుమ్మనూరుపై ఎన్ని ఆరోపణలు వచ్చినా వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా చివరి వరకు కొనసాగించేందుకే యత్నించారు. కర్నూల్ జిల్లాకు సంబంధించి సీనియర్ నాయకుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి లాంటి ముఖ్యనేతలు మంత్రి పదవుల కోసం గట్టిగా వత్తిళ్లు తెచ్చినప్పటికి వైసిపి అధిష్టాన వర్గం వత్తిళ్లకు తలొగ్గకుండా గుమ్మనూరు జయరాంకు వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. అయితే ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో ఆలూరు స్థానం టికెట్ ఇస్తే గుమ్మనూరు జయరాం గెలవడం కష్టమనే బావనతో మిగతా 6 లో...

# కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

-మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు నిర్మిస్తా-నష్టపోయిన వారికి న్యాయం చేస్తా -ఆర్యవైశ్యులకు అమిలినేని హామీ



ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మే 10 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని, అధికారంలోకి వస్తే కళ్యాణదుర్గం పట్టణంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సును నిర్మించి, రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారికి నిబంధనల మేరకు న్యాయం చేస్తామని తెలుగుదేశం కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ కళ్యాణమండపంలో మిగతా 6 లో...

# ఎండవేడిమి నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాం

-డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి



మాట్లాడుతున్న డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి

**అనంతపురం కలెక్టరేట్, మే 10 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం వడగాల్పులు, తదితర అంశాలపై డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి ఈ నెల 13న ఎన్నికల పోలింగ్ వుండడంతో జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో కూడా బ్యారికేడింగ్‌తో పాటు షెడ్, షామియానా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారన్నారు. జిల్లాలోని 2,236 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఎండవేడిమి తీవ్రత నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. ఎండవేడిమి ఎక్కువగా వుండడంతో చిన్నపిల్లలు బయట తిరగరాదన్నారు. ఎండ తీవ్రతకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్థానిక సమాచారం తెలుసుకుంటూ నిరంతరం అప్రమత్తంగా వుండాలని, అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో డిపిఎం ఆనంద్ పాల్గొన్నారు.

# అధికారులు అత్యుత్తమంగా పనిచేయాలి

- రిటర్నింగ్ అధికారులు డిఎస్‌పిలతో సమన్వయం చేసుకోవాలి
- ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్‌సింగ్, అజయ్‌నాథ్ ఝ



మాట్లాడుతున్న కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 10 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల పోలింగ్ వరకు అధికారులు అత్యుత్తమంగా పనిచే యాలని ఎన్నికల సాధారణ పరిశీలకు లు మనీష్‌సింగ్, అజయ్‌నాథ్ ఝ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికలు-2024 సంబంధించి చివరి 72 గంటల ఏర్పాట్లు, పోలింగ్ రోజు ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి అమిత్‌బర్దర్‌లతో కలిసి గుంతకల్లు, తాడిపత్రి, శింగన మల, అనంతరం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్‌సింగ్, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం, జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.అజయ్‌నాథ్ ఝ, అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు రవికుమార్, అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.సిండే ఐఆర్ఎస్ జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్‌అగర్వాల్ ఐఆర్ఎస్, జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకు లు రాందాస్ టి.కాలే, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మనీష్‌సింగ్, అజయ్‌నాథ్ ఝ మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛగా, శాంతియుతంగా, పకడ్బంధీగా ఎన్నికలు నిర్వహించా లన్నారు. రిటర్నింగ్ అధికారులు డిఎస్‌పిలతో సమన్వ యం చేసుకోవాలన్నారు. రెస్టారెంట్లు, హోటళ్లు, గార్మెంట్ షాపులు, బ్యాంకులు, సరిహద్దు ప్రాంతాలు, తదితర చోట్ల ట్రాప్ చేయాలని, మద్యం సరఫరా అదుపులోకి తీసుకవాలన్నారు. ఈ సందర్భంగా అనంత పురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు రవికుమార్ మాట్లాడుతూ ఎన్నిల వేళ సెబ్, పోలీసు అధికారులు మరింత ఎఫర్ట్ పెట్టాలని, సీజర్స్ నమోదులో మరింత పురోగతి సాధించాలన్నారు. పోలీసులకు మిగతా 6 లో...

03ATP10_03ATP10.qxd 10-05-2024 PM 11:51 Page 1



# ఘనంగా 918వ జగజ్యోతి బసవేశ్వర జయంతి వేడుకలు



జగజ్యోతి బసవేశ్వర జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా వీర శైవ సమాజం జిల్లా అధ్యక్షులు ఎం.జి.రాజు ఆధ్వర్యంలో జగజ్యోతి జసవేశ్వరుల 918వ సంవత్సర జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరా ప్రియదర్శిని హోటల్ ఎదురుగా ఉన్న జగదత్‌జ్యోతి బసవేశ్వర విగ్రహానికి అధ్యక్షులు యం.జి.రాజు, ప్రధాన కర్యాదర్శి గాలి సతీష్‌కుమార్, కోశాధికారి జి.మల్లికార్జున పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పాతూరులోని పేట బసవేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ బసవేశ్వరుల జయంతి మహోత్సవ సందర్భంగా ఉదయం 7 గంటల నుంచి శ్రీపేట బసవేశ్వరస్వామికి రుద్రాభిషేకం, ఆకుపూజ, విశేష పూజాలంకరణ, మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశ్రారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. సాదారణ ఎన్నికలు కోడ్ నిబంధనలు వలన శ్రీ బసవేశ్వర జయంతిలో భాగమైన ఊరేగింపు కార్యరకమాన్ని నిర్వహించడం వీలు కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సాంబశివ, బసవరాజు, ఉమా శంకర్, రవిప్రకాష్, ధనుంజయ్, జంగమ సమాజ అధ్యక్షులు మఠం తిప్పేస్వామి, చంద్ర భూషణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల 101 పాటల స్వర నీరాజనం ప్రోమో

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త



మాట్లాడుతున్న కార్యదర్శి పద్మజ

ఈ నెల 19న నిర్వహించే ఘంటసాల స్వరనీరాజనం ప్రో మో, పోస్టర్లను గురువారం స్థానిక లలిత కళా పరిషత్ అధ్యక్షులు జి. వెంకట సుబ్బయ్య, కార్యదర్శి పద్మజాలు విడుదల చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు జివి.రామయ్య, కన్వీనర్ బాలమురళీ కృష్ణ, కార్యదర్శిలు యస్.సురేష్‌బాబు, బృందా సుధాకర్, కోశాధికారి బి.రామాంజి, సలహా దారులు సుధాకర్‌బాబు, డా.శ్యామసుందర శాస్త్రి, కార్యవర్గ సభ్యులు ఓబులదాస్, మహిధర్, లక్ష్మిలు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఎనిమిది సినీ సంగీత కళా సంఘాలు కలిసి అనంత నగర సినీ సంగీత సాంస్కృతిక సమ్మిలిత కళా సంస్థగా ఏర్పడి ఘంటసాల వారికి 101 పాటల స్వర నీరాజనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ విశిష్ట కార్యక్రమం ఈ నెల 19న 50 మంది గాయనీ గాయకులతో 12 గంటలపాటు నిర్వీరామంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సిండికేట్‌నగర్‌లో పలు టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరిక

అనంతపురం రూరల్, మే 10 ప్రభాతవార్త:



టిడిపి నుంచి వైసిపిలోకి చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంత రూరల్ మండలం సిండికేట్‌నగర్‌కు చెందిన పలు టిడిపి కుటుంబాలు వైసిపిలోకి చేరారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో సర్పంచ్ అంజినేయులు యాదవ్ ఆధ్వర్యంలో నాగరాజు,కొండ, ఆదినారాయణ, బయ్యన్న,దివాకర్,మద్దిలేటీ,కుళ్లాయప్ప,వెంకటేష్,బాబు వైసిపిలోకి రావడంతో వీరికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ పంచాయితీని గతంలో మంత్రిగా ఉన్న పరిటాల సునీత ఏమాత్రం అభివృద్ధి చేసిన పాపన పోలేద ని,కాని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినంపట్టీ నుంచి మా గ్రామాని తన స్వంత గ్రామంగా భావించి సిండికేట్‌నగర్‌ని ఏంతో అభివృద్ధి చేయడం జరిగిందని, గ్రామ సర్పంచ్ అంజినేయులుయాదవ్, ఎంపిటిసి గౌస్, నాయకులు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామాన్ని ఎంతో అభి వృద్ధి బాటలో నడిపించడంతో వైసిపి చేస్తున్న మంచిపనులు,సంక్షేమ పథకాలకు అకర్షి తులమై మేము వైసిపిలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు,చింతగింజల రవి,రాంపురం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# Format C-1

# Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011

(PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

| | | |
|---|---|---|
| Name and address of candidate | : | **TALARI RANGAIAH, D.NO. 8/1400, Yerranela Veedhi, Kalyanadurg, Anantapur District - 515761** |
| Name of political party | : | **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY(YSRCP)** |
| Name of Election | : | **Election to The Legislative Assembly of Andhra Pradesh** |
| Name of Constituency | : | **154 - Kalyanadurg Assembly Constituency** |

I, **TALARI RANGAIAH** a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecidents :

**Pending Criminal Cases**

| Sl No. | Name of the Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

**B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of the Court and Dates of orders | Description of Offence & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Judicial Magistrate of Second Class (Spl. Railways), Dharmavaram, Anantapur District. Dated 15-02-2019 | Allegedly involved in tress pass on to the Railway Track at Anantapur Railway Station. A case in STC No.126/2019 (Cr.No.353/2018, U/s 147 of Railway Act) and imposed a fine of Rs.150/- | Only a fine of Rs.150/- has been imposed |

• In case of election to Council of State or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

# రాష్ట్రంలో జగన్ భూ మాఫియాతో లక్షలాది ఎకరాలు కబ్జా

## - ప్రజల భూముల రక్షణ కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించండి - మీడియా సమావేశంలో కందికుంట

కదిరి, మే 10 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రజల భూ ములను కబ్జా చేయడానికి జగన్‌మోహన్‌రెడ్డి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ చట్టం తీసుకొచ్చారని, ఈ చట్టం చేయడానికి జగన్ మోహన్‌రెడ్డి ఎందుకు తొందర పడ్డాడు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ డిమాం డ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో ఇప్పటివరకు బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రంలో కూడా ఈ చట్టం అమలు చేయడం లేదన్నారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వం 2023 అక్టోబర్ 31 నుంచే అమల్లోకి ఈ చట్టం వచ్చినట్లు ప్రభు త్వం జీవో నెంబర్ 512ను తెచ్చిందని తెలిపారు. ఇందులో ఏపి ల్యాండ్ అథారిటీ ఏర్పాటు చేసి అందులో చైర్పర్సన్ కమిషనర్ సభ్యులను నియమిస్తూ డిసెంబర్ 29న ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ చట్టం భూ పక్ష చట్టమని దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వకుండా నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. ల్యాండ్, సాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్ ఎర్రచందనం, రేషన్ బియ్యం తదితరాలను కొల్లగొట్టడం ద్వారా 8 లక్షల కోట్లు స్వాహా చేశారని ఆరో పించారు. జగన్‌రెడ్డి బినామీ కంపెనీ ఇం డో సోల్ కంపెనీకి ఒక రామయ్యపట్నం పరిసరాల్లో 8500 ఎకరాల రైతులు భూములను కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేశారని ఆరోపి ంచారు. ఈ చట్టంలోని సెక్షన్ 5లో టైటిల్ రిజిస్ట్రే షన్ ఆఫీసర్ నియామకం గురించి పేర్కొన్నారని, అయితే ఏ వ్యక్తినైనా ఇత ర వ్యక్తునైనా టిఆర్ఓగా నియమించ వచ్చని పేర్కొన్నారని తద్వారా జగన్ ముఠా వాళ్లకి నచ్చిన ఎంపిక చేయ వ చ్చుని, ల్యాండ్ టైటిల్ రిజిస్టర్‌లో అసలు యజమాని పేర్లకు బదులు వైకాపా వారు చెప్పిన వారు పేర్లను రాయించుకొని భూ కబ్జాలకు పాల్పడుతారని ఆరోపించారు. ప్రజలు మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైఎస్ఆర్‌సిపి ప్రభు త్వాన్ని జగన్‌మోహ న్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని పిలుపుని చ్చారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అందుకు సైకిల్, గ్లాసు, కమలం, గుర్తులకు ఓటు వేసి గెలిపిం చా లని ప్రజలను కోరారు. తద్వారా టిడిపి ప్ర భుత్వం వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని ఇప్పటికే చంద్రబా బునాయుడు ప్రకటించిన విషయానిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వివరించారు.



మాట్లాడుతున్న కందికుంట

# ఓటమి భయంతోనే దాడులకు తెగబడుతున్న టిడిపి గూండాలు

## - మీడియా సమావేశంలో బిఎస్.మగ్బుల్

కదిరి, మే 10 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రమంతా టిడిపి ఓడిపోయి వైఎస్ఆర్‌సిపి మళ్లీ అ ధికారం చేపట్టబోతోందని తెలిసి నిరాశలో ఉన్న టిడిపి నాయకులు ఓటమి భయంతో రాష్ట ంలోని వైఎస్ఆర్‌సిపికి చెందిన మహిళలతోపాటు నాయకులపైన దాడి చేసి ఆస్తులను ధ్వం చేస్తున్నారని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కదిరిలో ఓటమి భయం పట్టుకున్న టిడిపి గుండాలు తనకల్లు మండలంలో మా ప్రచార వాహనాన్ని ధ్వంసం చేసినంత మాత్రాన మా గెలుపును ఆపడం మీ తరం కాదన్నారు. శు క్రవారం ఆయన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి రెండోసారి అధికారం చేపట్టబోతుందని చెబుతున్న సర్వేసులను చూసి ఓటమి భయంతో టిడిపి గూండాలు దాడులకు తెగబడుతూన్నరన్నారు. అధికారం లేకుండానే అరాచకం చేస్తున్న టిడిపి రౌడీలను గెలిపించి కోరి కష్టాలు తె చ్చుకోకండి అన్నారు. మహిళ అని చూడకుండా మాచర్ల ఎమ్మెల్యే సతీమణిపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి నాదే గ్యారెంటీ అంటున్న మోదీ ప్రత్యేక హోదాపై తిరుపతిలో ఇచ్చిన మాటకు గ్యారెంటీ ఎవరో చెబితే బాగుండేదని ప్రశ్నించారు. సంక్షేమ పాలనకి రాక్షస పాలనకి తేడా తెలియని లోకేష్ బాబు ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. పబ్లిసిటీ పిచ్చితో పుష్కరాల్లో 30 మందితో పాటు 19 మంది తమిళ కూలీలను చంపిన చంద్రబాబు రాక్షస పాలన 19లో అంతమైంది. ఐదేళ్లలో రాష్ట్రంలో ప్రశాంతం వాతావరణం ఉండడమే కాకుండా నిరుపేదలకు 2 లక్షల 70 వేల కోట్ల రూపాయలను పంచిపెట్టి సంక్షేమ పాలన అందించిన ఘనత మాదేనని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్

# ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి - ఎన్నికల ప్రచారంలో తోపుదుర్తి శైలజారెడ్డి

రాప్తాడు, మే 10 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం ఎంపి అభ్యర్థిని బోయ శాంతమ్మ, రాప్తా డు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనితో పు దుర్తి శైలజారెడ్డి విజ్ఞప్తి చేశారు. రా ప్తాడు మండల పరిధిలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిలోనూ తమ ఆ డ బిడ్డలా తోపుదుర్తి శైల జారెడ్డిని అక్కున చేర్చుకున్నారు. ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సిపి ప్రభు త్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పేద బడుగు బలహీ న వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయి తన తర్వాత రాప్తా డు నియోజకవర్గం పూర్తిగా ప్రశాంతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

# ఏపీవోపై చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం...!

## రిపోర్టు పంపించాలని ఏపీసీ,సూపరింటెండెంట్‌ను కోరిన డీఈవో - రిపోర్టు ఇవ్వాలని డీఈవో తనకు ఏమి లెటర్ ఇవ్వలేదంటున్న ఏపీసీ - తనను ఏపీవో దురుసుగా ప్రవర్తించారని రాసిచ్చిన బాధిత టీచర్ అయినా ఏపీవోను కాపాడేందుకు సమగ్రశిక్ష అధికారుల ప్రయత్నం

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త

సాటి ఉద్యోగులను కార్యాలయంలోనే దురుసుగా ప్రవర్తించిన సమగ్రశిక్ష ఏపీవోపై చర్యలు తీసుకోకుండా అధికారులు హైడ్రామాకు తెరలేపారు. ఏపీవో తనను దురుసుగా ప్రవర్తించారని బాధిత టీచర్ ఆంజి నే యులు రాతపూర వ్వకంగా రాసిచ్చినప్పటికీ ఏపీవోపై డీఈవోకు రిపోర్టు పంపించకుండా సమగ్రశిక్ష అధి.కారులు నిర్లక్ష్యం వహిస్తుండటం పలు అనుమానాలకు దారి తీస్తుంది. అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ఏపీవో జె.నారాయణస్వామి గత నెల 29న టీచర్ ఆంజినేయులను ఓ విషయంలో నోటికి వచ్చినట్లు దురుసుగా ప్రవర్తించడం జరిగింది. ఇదంతా సిఎంవో గోపాల్‌కృష్ణ, ఏఎస్‌వో రాం ప్రసాద్‌రెడ్డి, డీఈవో ఆఫీస్ ఏఎస్‌వో ఓబుళరెడ్డి సమక్షంలోనే జరగడం విశేషం. ఈ ఘటనపై ఈనెల 4న వార్త దినపత్రి కలో సమగ్రశిక్ష ఏపీవో దురుసు ప్రవర్తన...! అనే శీర్షిక తో కథనం ప్రచురి తం అయింది. ఇందుకు డీఈవో స్పం దించి దీనిపై రిపోర్టు పంపించాలని ఏపీసీని కోరింది. కానీ ఏపీసీ ఏపీవోను కాపాడాలనే ఉద్దేశ్యంతో రిపోర్టు పంపకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఏపీవో టీచర్ ఆంజినేయులకు మంగళవారం వేరే వాళ్ల ఫోన్ ద్వారా ఫోన్ చేసి స్వారీ చెప్పించి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఏపీవోపై చర్యలు తీసుకో కుండా విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంపై ఈనెల 8న ఏపీవో దురుసు ప్రవర్తనపై చర్యలేవీ..? అనే శీర్షికతో వార్త దినపత్రికలో మరొక కథనం ప్రచురితం అయింది. ఇందుకు డీఈవో సీరియస్‌గా స్పందించి ఏపీసీ, సూపరింటెండెట్ ప్రదీప్ కుమార్‌కు ఫోన్ చేసి రిపోర్టు పంపించాలని ఆదేశించారు. అయితే ఏపీసీ, సూపరింటెండెంట్ నేటి వరకు డీఈవోకు ఎలాంటి రిపోర్టు పంపించకపోవడం గమనార్హం. ఈ ఘటన నుంచి భయట పడేందుకు ఆ ఏపీవోను, ఆ టీచర్‌ను రాజీ చేసేందుకు సమగ్రశిక్ష అధికా రులు పథకం రచించారు. ఆ పథకం ప్రకారంగా...ఆ ఏపీవో గురువారం ఆ టీచర్‌కు ఫోన్ చేసి సమగ్రశిక్ష కార్యాలయానికి పిలి పించుకొని...తనను ఏపీ వో దురుసుగా ప్రవర్తిం చలేదని ఏపీవోనే లెటర్ రాసి సంతకం పెట్టాలని ఆ టీచర్‌ను ఒత్తిడి చేయ డం జరిగింది. ఆ లెటర్ లో సంత కం చేయకుండా ఏపీవో తనను దురుసుగా ప్రవర్తించారని బాధిత టీచర్ లెటర్ స్వయంగా లెటర్ రాసి సమగ్రశిక్ష కార్యాలయంలో అందజే యడం జరిగింది. శుక్రవా రం వార్త విలేఖరి డీఈవో కార్యాలయానికి వెళ్ళి ఏపీవో మీద చర్యలు తీసుకున్నారా? లేదా? అడగగా...తనకు ఏపీసీ నుంచి ఇంకా రిపోర్టు రాలేదని, రిపోర్టు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. అలాగే సమగ్రశిక్ష కార్యాలయానికి వెళ్ళి ఏపీవోపై మీద డీఈవోకు రిపోర్టు పంపించారా? లేదా? అని ఏపీసీని అడగగా...రిపోర్టు పంపాలని డీఈవో తనకు ఎలాంటి లెటర్ పంపించలేదని, అందువలన తాము రిపోర్టు పంపించలేదని, ఒక వేళ డీఈవో లెటర్ పంపిస్తే అప్పుడు రిపోర్టు పంపిస్తామని తన అసిస్టెంట్ సెక్టోరియల్స్, ఒక సెక్టోరియల్ సమక్షంలో చెప్పడం గమనార్హం. దీనిని బట్టి సమగ్రశిక్ష అధికారులు ఏపీవోను కాపాడేందుకు ఏంతగా ప్రయత్నాలు చేస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతోంది. కనీసం ఇప్పటికైనా సమగ్రశిక్ష అధికారులు నిర్లక్ష్యం వీడి బాధిత టీచర్ రాసిచ్చిన లెటర్ ఆధారంగా డీఈవోకు రిపోర్టు పంపించాలని పలువురు టీచర్లు కోరుతున్నారు. అయితే దీనిపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సి ందే.



ఇటీవల ఏపీవో పై వార్త దినపత్రికలో వచ్చిన కథనాలు

# సత్యకుమార్ ఆణిముత్యం

## - బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్‌ఫయాజ్

అనంతపురం కల్చరల్, మే 10 ప్రభాతవార్త



మాట్లాడుతున్న బిజెపి నేతలు

ధర్మవరం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్తి సత్యకుమార్ యాదవ్ ఓ ఆణిముత్యం అని, ఇక్కడి నుంచి ఆయన పోటీ చేయడం ధర్మవరం ప్రజలు చేసుకున్న అదృష్టమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఫయాజ్ పేర్కొన్నారు. శుక్రవా రం నగరంఓలని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బిజెపిలో సామాన్య కార్యకర్త నుంచి ప్రస్థానం మొదలుపెట్టిన సత్యకుమార్‌యాదవ్ అందరితో ఆప్యాయంగా ఉంటూ ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని వ్యక్తిగా నాలుగు రాష్ట్రాలకు ఇన్చార్జ్‌గా ఉన్నారన్నారు. ధర్మవరంలో పోటీ చేయడం ఆ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సత్యకుమార్‌పై సమీప బంధువులతో నిందారోపణలు చేయడం తగదన్నారు. కావున ప్రజలు కూడా బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సయ్యద్ ఫయాజ్ కోరారు. సమావేశంలో బిజెపి నాయకులు వెంకటేష్ ఉన్నారు.

# టిడిపిని వీడి వైసీపీలోకి చేరిక



టిడిపి నుంచి వైసీపీలోకి చేరిన వారితో వీరాంజినేయులు

శింగనమల, మే 10 ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో నియోజకవర్గంలో టిడిపి నుంచి పెరుగుతున్నాయి. శుక్రవారం నార్పల మండలం నాయినపల్లి గ్రామానికి చెందిన రాగే పుల్లయ్య, రాగే సాలమ్మ, రాగే రాముడు, రాగే జయన్నల నాలుగు కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పాలనే లక్ష్యంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు సమక్షంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాను కప్పుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని శింగనమల మ ండలం పెద్ద జలాలపురం గ్రామానికి చెందిన మంచాల శివ, ఎం.ఆదెన్న, ఆంజినేయులు మూడు కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలోకి డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు సమక్షంలో చేశ్రారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన, నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై చూపుతున్న ఆదరాభిమానాలను చూసి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## .ఇండియా కూటమి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ


అనంతపురం, మే 10 ప్రభాతవార్త ప్రతినిధి



మాట్లాడుతున్న ఇండియా కూటమి నేతలు

నేడు (శనివారం) ఉదయం 8 గంటలకు కాంగ్రెస్, సిపిఎం ఇండియా కూటమి బలపర్చిన సిపిఐ అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోకవర్గ అభ్యర్థి కామ్రేడ్ సి.జాఫర్ గెలుపును ఆకాంక్షిస్తూ సిపిఐ సిపిఎం ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి వజ్జల మల్లికార్జున గెలుపును ఆకాంక్షిస్తూ స్కూటర్, ఆటోల ర్యాలీ బళ్లారి బైపాస్ రోడ్ నుంచి ప్రారంభమై నడిమివంక టవర్‌క్లాక్ బ్రిడ్జి సుభాష్‌రోడ్, సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి గాంధీ బజార్, తాడిపత్రి బస్టాండ్ సర్కిల్, ఓల్డ్ నీలం టాకీస్, శ్రీకంఠం సర్కిల్ మీదుగా చంద్ర ఆసుపత్రి సర్కిల్ వరకు కొనసాగును. ఈ ర్యాలీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జరగదీష్, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్, హాజరు అవుతారు కావున సిపిఎం కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదంచేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి కోరారు.

## ఎమ్మెల్యే ఎంపి అభ్యర్థులకు మద్దతుగా బైక్‌ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కూడేరు, మే 10 ప్రభాతవార్త

కూడేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలోల వేడందుకుంది. ఉరవకొండ నియోకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్‌నారాయణకు మద్దతుగా, కూడేరు, కమ్మూరు, అరవకూరు, ఇప్పేరు, పి.నాగిరెడ్డిపల్లి, అంతరంగ, ముద్దలాపురం జల్లేపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు భారీగా ఎ న్నికలను ప్రచారాన్ని ముమ్మరం చేశ్రారు. దాదాపు 300 మంది దాకా మహిళలు నాయకులు ప్రచారంలో ఇంటింటి ప్రచారం చేస్తూ ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థి:చారు. కార్యక్రమంలో పెద్ద రంగారెడ్డి, వెంకటరామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, రమేష్‌రెడ్డి, కుమ్మర బసప్ప, కుమ్మర గోవింద తదితరులు పాల్గొన్నారు. కమ్మూరులో వైఎస్ఆర్‌సిపి యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు.

# నేరగాళ్లు..స్వార్థ రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పండి

## - సంక్షేమం అందాలంటే వైసీపీకి ఓటు వేయండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మే 10 ప్రభాతవార్త

ఎన్నికల బరిలో ఉన్న నేరగాళ్లకు, స్వార్థరాజకీయ పార్టీలకు బుద్ధి చెబుతూ వైసీపీకి ఓటు వేసి ఆదరించాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపు నిచ్చారు. నగరంలోని పలు డివిజన్ల పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలను 98 శాతంపైగా అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అందుకు భిన్నంగా 2014 ఎన్కిల్లో బిజెపి, టిడిపి, జనసేనలు కలిసి పోటీ చేసి ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించి అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను మాయం చేసిన ఘనులు అన్నారు. నేడు మరోమారు అవే పార్టీలు కలిసి పోటీ చేస్తూ బూటకపు హామీలతో మీ వద్దకు వస్తున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా అవ్వాతాతలకు అందుతున్న పెన్షన్‌ను అందకుండా చేసి వారిని ఇబ్బంది పెడుతున్న తీరు ప్రజలంతా చూస్తున్నారన్నారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలు అందకుండా కోర్టుల ద్వారా కుట్రకలు పాల్పడ్డారని, టిడిపి, జనసేన, బిజెపి కుట్రలను ప్రజలంతా వారిని ఓడించి తిప్పికొట్టాలన్నారు. అదే విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రూ.1045 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గత పాలకులు ఎంపి, ఎమ్మెలే , మేయర్ వర్గాలుగా విడిపోయి నగరాభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. ముస్లింల అభ్యున్నతి కోసం నాలుగు శాతం రిజర్వేషన్లను దివంగత రాజశేఖర్‌రెడ్డి అందిస్తే నేడు ముఖ్యమంత్రి జగన్ వాటిని కొనసాగిస్తు న్నారన్నారు. రాబోవు రోజుల్లో కూడా ముస్లిం రిజర్వేషన్లు కొనసాగిస్తామని స్పష్టంగా చెప్పారన్నారు. అందుకు భిన్నంగా బిజెపి నేతలు అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని బహిరంగంగా చెబుతున్నారని, అలాంటి పార్టీ వారితో కలిసి పని చేస్తున్న టిడిపి, జనసేనలను ముస్లిం మైనార్టీలు తిరస్కరించాలని వైసీపీకి ఓటు వేస్తేనే ముస్లిం రిజర్వేషన్లు కొనసాగు తాయ న్నారు. అనంతపురం నగరం లో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు వైఎస్ఆర్‌సిపిని మరోమారు గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. అంతపురంలో అర్బన్‌లో టిడిపి అబ్యర్థిగాపోటీ చేస్తున్న వ్యక్తి నేరస్తుడని అలాంటి వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని స్వయంగా ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారంటే ఆయన వ్యక్తిత్వం ఎలాంటిదో నియోజకవర్గ ప్రజలు గమనించాలన్నారు. వైఎస్ఆర్‌సిపి అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థిగా శంకర్‌నారాయణను ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరంలో సమస్యాత్మక కాలనీల్లో ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు

అనంతపురం, మే 10 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం నగరంలోని పలు సమస్యాత్మక కాలనీలలో పోలీసులు వేర్వే రుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. 1, 2, 3, 4 పోలీసు స్టేష న్ల సిఐలు రెడ్డప్ప, క్రాంతి కుమార్, ధరణి కిశోర్, ప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగి ంచారు. వన్ టౌన్ పరిధిలోని బిందెల కాలనీ, వినాయకనగర్, భాగ్య నగర్, నారాయణరెడ్డి కాలనీ, అరవేటినగర్, గుత్తిరోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, టూ టౌన్ పరిధిలోని హమాలీ కాలనీ, హౌసింగ్ బోర్డు జీసస్‌నగర్, త్రీ టౌన్ పరిధిలోని శ్రీనివాసనగర్, రామచం ద్రనగర్, ఎర్రనేల కొట్టాల, నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎ.నారాయణపురం, జనశక్తినగర్‌లలో కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పిం చారు. అనంతరం, ఆయా కాలనీలలో సిఐల ఆధ్వర్యంలో పోలీసులు సమావేశమయ్యారు. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం స్వేచ్ఛ గా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గొడవలు, అల్ల ర్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరిం చాలని కోరారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రిని చే సుకుందాం

## - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు

శింగనమల, మే 10 ప్రభాతవార్త

ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి అత్యధిక మె జార్టీతో గెలిపించాలని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజినేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం నార్పల మండల కేంద్రం లోని పాతబస్టాండ్, మహాత్మాగాంధీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఆ పార్టీ నాయకులతో కలిసి వీరాంజినేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, నాటి పాలకులు నార్పల కూతలేరు బ్రిడ్జిని పూర్తి చేస్తామని, మాటలు చెప్పి కాలయాపన చేస్తూ ఇచ్చిన మ ఆట ప్రకారం ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి కూతలేడు బ్రిడ్జిని పూర్తి చేసి నార్పల ప్రజల కలను నిజం చేశారన్నారు. మండలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జగన్ ప్రభుత్వంలో చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. నాయనపల్లి, బొందలవాడ, గూగూడు రో డ్లు గతంలోచాలా అద్వానంగా ఉండేవని, అవి కూడా ఈ ఐదేళ్లలో వేయించామన్నారు. ఈ ఎ న్నికల్లో పొరపాటున తప్పు నిర్ణయం తీసుకుంటే రైతు భరోసా కేంద్రాలు పోతాయి, రైతు భరోసా పోతుంది. ఎప్పటిలాగే సబ్సిడిల కోసం, విత్తనాల కోసం ఎరువుల కోసం క్యూ లైన్‌లో నిలబడాల్సి ఉంటుంది. ఒక్కసారి ఆ రో జులను గుర్తు తెచ్చుకోండి. ఎండకు మాడి, తిండి తిప్పలు లేక రోజుల తరబడి వీటన్నింటి కోసం ఎదురు చూశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక మనకు అందుబాటులో రైతు భరోసా కేంద్రాలు తెచ్చారని, ఇవన్నీ మళ్లీ కావాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌ను ముఖ్యమంత్రిని చే సుకుంటే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి చేసిన అభివృద్ధి.. మీరు చేసినట్టు చెప్పుకోవడం సిగ్గు చేటు

## - ఎమ్మెల్యే అనంతపై దగ్గుపాటి, ప్రభాకర్ చౌదరి ఫైర్



ప్రచారం నిర్వహిస్తున్న దగ్గుపాటి, ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, మే 10 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి అంతా తెలుగు దేశం పార్టీ హయాంలోనే జరిగిందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అన్నారు. శుక్రవారం నగర పరిధిలోని రుద్రంపేట పంచాయితీలోని వికలాంగుల కాలనీ ఇద్దరు నాయకులు కలిసి తొలిసారి ప్రచారంలో పాల్గొన్నారు. ఇద్దరు నేతల కలయికతో పార్టీలో జోష్ కనిపించింది. కార్యకర్తలు, నాయకులు భారీ స్థాయిలో తరలివచ్చి, ఇద్దరు నేతలపై పూల వర్షం కురిపించాయి. కాలనీల్లో వీరికి ఘన స్వాగతం పలికారు. దగ్గుపాటికి ఓటు వేసి గెలిపించండి, ఆయన అభివృద్ధి చేస్తారంటూ చౌదరి ప్రజలకు వివరించారు. ఆ తర్వాత 24వ డివిజన్ నవోదయ కాలనీలో దగ్గుపాటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. మేము ప్రజల్లోకి వెళ్తుంటే ప్రతి ఒక్క పని తెలుగుదేశ పార్టీ హయాంలోనే జరిగిందని చెప్తున్నారన్నారు. ప్రజలంతా కచ్చితంగా మార్పు కోరుకుంటున్నారని, తమకు వస్తున్న స్పందన చూస్తుంటే కచ్చితంగా భారీ విజయం ఖాయ మనిపిస్తోందని అన్నారు. ప్రస్తుతం తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలంతా ఈ అరాచకపాలన పోవాలని ఒక ప్రశాంతమైన వాతావరణంలో రాష్ట్రం ఉండాలని కోరు కుంటు న్నారన్నారు. నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా తాము పార్కులను నిర్మిస్తే.. వాటిని ప్రస్తుత పాలకులు నాశనం చేశార న్నారు. ఇలాంటి నాయకులకు ఓటు వేస్తే పరిపాలన ఎంత అధ్వానంగా ఉంటుందో చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు.

# వైసీపీ నేతలరా ఆలోచించండి.. పార్టీలో ఉంటే ఇంకా అన్యాయం చేస్తాం



పార్టీలో చేరిన వారితో పరిటాల సునీత, శ్రీరామ్‌లు

అనంతపురం, మే 10 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ నేతలంతా ఆలోచించా ల్సిన సమయం వచ్చిందని, ఈ ఐదేళ్లలో మీకు ఎమ్మెల్యే సోదరులు ఏం చేశారు. మీరు ఎక్క డుంటే మంచిదన్నది ఆలో చించు కోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు శుక్రవారం కూడా కొనసాగాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో చెన్నేకొత్తపల్లి మండలం ఆముదాలకుంట, ఆత్మకూరు మండలం ఆత్మకూరు, పాపంపల్లి, సింగంపల్లి, కనగానపల్లి మండలం, తగరకుంట, పాతపాళ్యం, గుదివాండ్లపల్లి, రామగిరి మండలం, నసనకోట, మాదాపురం అనంతపురం రూరల్ మండలం, ఆకుతోటపల్లి గ్రామాల నుంచి 40 కుటుంబాల వారు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. పరిటాల శ్రీరామ్ సమక్షంలో రాప్తాడు మండలం మరూరు గ్రామానికి చెందిన 15 కుటుం బాలు, పరిటాల సిద్దార్థ సమక్షంలో చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి, కనగానపల్లి మండలం, యలక్కుంట్ల, బాలేపాళ్యం, ఆత్మకూరు మండలం, సిద్ధరాంపురం, రాప్తాడు మ ండలం, పాలచర్ల గ్రామాల నుంచి 25 కుటు ంబాల వారు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరిటాల సునీత, శ్రీ రామ్ మాట్లా డుతూ.. తాము వైసీపీ నాయకుల్ని తమ పార్టీలోకి కచేరాలని బలవంతం చేయడం లేదన్నారు. ఆ పార్టీలో ఉండలేక, మా పై నమ్మకంతో వస్తు న్నారన్నారు. ప్రకాష్‌రెడ్డి ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో గెలిచే ప్రసక్తే లేదని, మీరు ఇంకా ఇబ్బందులు వారి నుంచి చూస్తారని అన్నారు. ఒక్కసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

# గుమ్మనూరుపై గుర్రుగా తెలుగుతమ్ముళ్లు

>>> కర్నూల్ వైసిపి ఎంపి అభ్యర్థిగా బరిలో దించేందుకు సిఎం నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్టీ ఆదేశాలకు కట్టుబడకుండా మంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగించినందుకు గుర్తించకుండా గుమ్మనూరు జయరాం వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకుని గుంతకల్లు శాసనసభ స్థానం నుండి టిడిపి తరుపున బరిలో దిగేందుకు ఎంట్రీ ఇచ్చారు. గుంతకల్లు స్థానం నుండి బరిలో దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, సీనియర్ నాయకులు వెంకటశివుడుయాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి లాంటి వారు ఎన్నో ఏళ్లుగా టిడిపి బలోపేతం కోసం ప్రయత్నిస్తూ వచ్చి టికెట్ ఆశించి భంగపడ్డారు. గుంతకల్లు నుండి గుమ్మనూరు ఎంట్రీ కావడంతో పార్టీలో మొదటి నుండి చురుగ్గా పనిచేసిన నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడి, గుత్తి, మండలాలతో పాటు గుంతకల్లు పట్టణానికి ఇన్‌చార్జ్‌లుగా తమ కుటుంబసభ్యులనే నియమించి వారికి పగ్గాలు కట్టబెట్టడంతో టిడిపి క్రియాశీలక కార్యకర్తలు, నాయకులు అగ్గిమీద గుగ్గిలంలా మారారు. పార్టీ తరుపున ప్రచారం కోసం, ఇతర పనుల కోసం టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం వద్దకు ఎవరు వెళ్లినా అక్కడ మా తమ్ముళ్లు వుంటారు కలవండి అంటూ ఉచిత సలహాలు ఇచ్చి తప్పుకుంటుండడంతో తెలుగుతమ్ముళ్లు తీవ్ర అసంతృప్తిలో వున్నారు. ఈ పరిస్థితుల్లో వైసిపి అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి మొదటి నుండి వివిధ కార్యక్రమాల ద్వారా కొన్నేళ్లుగా జనంలో వుండడంతో పాటు స్థానిక వైసిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని తనదైనశైలిలో నిర్వహిస్తూ వచ్చారు. వైసిపి అభ్యర్థిగా బరిలోకి దిగిన వై.వెంకటరామిరెడ్డి, ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు మంత్రి గుమ్మనూరు జయరాం వ్యవహారశైలిని కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గంలో గుమ్మనూరు జయరాం సోదరులు చేసిన అవినీతి అక్రమాల గురించి, జూదాల గురించి గుంతకల్లునప్రాంత ప్రజలకు వివరించేందుకు ఎక్కువ సమయం కేటాయించారు. గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే అయితే గుంతకల్లులో రౌడీయిజం పెరుగుతుంది, జూదాలు ఎక్కువవుతాయి, మత్తు మందు ఎక్కువ సరఫరా అవుతుంది, ఇక్కడ కూడా జూదాలు నిర్వహిస్తారంటూ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మద్దతుదారులు జోరుగా ప్రచారం చేస్తూ వచ్చారు. సహజంగానే గుమ్మనూరు జయరాం కుటుంబసభ్యులపై ఆలూరు ప్రాంతంలో పలు ఆరోపణలు వున్నాయి. కర్నూల్ జిల్లా ఆలూరు ప్రాంతంలో దేవరగట్టు, వెల్దుర్తి లాంటి పుణ్యక్షేత్రాలు వున్నాయి. దేవరగట్టు గుడి వద్ద దేవస్థానానికి సంబంధించి వచ్చే లక్షలాది రూపాయలను ప్రతిఏటా పక్కకు మళ్లించేవారని ఎల్లార్తి ఆలయం వద్ద తమ అనుచరుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగించేవారని ఆరోపణలు వున్నాయి. ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామ పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో జూదాలను పెద్దఎత్తున నిర్వహించేవారని రాయలసీమలోని వివిధ ప్రాంతాల నుండి జూదరులు అక్కడికి వచ్చేవారని బలంగా ఆరోపణలు వున్నాయి. గుమ్మనూరు జయరాం సోదరుల కనుసన్నల్లోనే ఈ జూదాలు పెద్దఎత్తున జరిగినట్లు ఆరోపణలు వున్నాయి. ఆలూరు ప్రాంతంలో భూముల కొనుగోలులో కూడా పెద్దఎత్తున నిబంధనలు తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడినట్లు గుమ్మనూరు జయరాంపై ఆరోపణలు వున్నాయి. ఆలూరు ప్రాంతంలో తమకు వ్యతిరేకంగా వున్న వైసిపి వర్గీయులతో పాటు టిడిపి వర్గీయులపై కూడా గుమ్మనూరు జయరాం కేసులు పెట్టించినట్లు ఎన్నో వున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాలు తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం నాయకులు గుమ్మనూరు జయరాంతో జత కట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు గుమ్మనూరు జయరాం కూడా వారిని కలుపుకుని వెళ్లేందుకు యత్నించలేదన్న అభిప్రాయం వుంది. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో గుంతకల్లు టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు పరాభవం తప్పదా అన్న సందేహాలు నెలకొన్నాయి.

# అనంత ప్రజలారా కదలి రండి.. ఓటు ద్వారా వైసీపీకి బుద్ధి చెప్పండి

## - మూడువేల మంది బైక్ ర్యాలీలో దగ్గుపాటి పిలుపు



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, మే 10 ప్రభాతవార్త

అనంత ప్రజలారా ఇంటి నుంచి బయటకు రండి.. ఈ అరాచక ప్రభుత్వానికి ఓటు ద్వారానే బుద్ధి చెప్పండంటూ అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం దగ్గుపాటి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ అర్బన్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శనరాంనగర్ ఫ్లైఓవర్, అంబేద్కర్ విగ్రహం, సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జ్, వన్ టౌన్ పిఎస్, గాంధీ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా బళ్లారి బైపాస్ వరకు సాగింది. సుమారు 3వేల మంది యువకులు ద్విచక్ర వాహనాల్లో టిడిపి జెండాలు పట్టుకుని ప్రదర్శనగా వచ్చారు. దగ్గుపాటి ముందుకు కదలగా.. వెనుక టిడిపి శ్రేణులంతా సైనికుల్లా తరలి వచ్చారు.

# బ్యాల వివాహాలు చేయబోతే అమ్మాయిలే ధైర్యంగా ప్రతిఘటించాలి

## -అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న పిలుపు



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మే 10 ప్రభాతవార్త

అక్షయ తృతీయ అక్షయ థీజ్ అని ప్రజలలో ఇది ఒక చాలా మంచిరోజు అని ఈరోజు ఏ పని చేసినా చాలా మంచి జరుగుతుందని ఒక విశ్వాసంతో ఒక నమ్మకంతో ఉంటారని కాబట్టి శుక్రవారం బాల్య వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని జాతీయ బాలల కమిషన్ వారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురంజిల్లాలో ప్రసిద్ధ/ప్రముఖ ఆలయాలు పెన్నోబిళం, మునలమ్మకట్ట, శివాలయం, బుక్కరాయసముద్రం కొండమీద రాయిని గుడి, మురిడి ఆంజినేయస్వామిగుడి, తడకలేరు అశ్వర్థ నారాయణగుడి, పంపునూరు సుబ్రహ్మణ్యస్వామిగుడి, కసాపురం ఆంజినేయస్వామి గుడిలలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్‌పిడి డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో ఐసిపిఎస్ చైల్డ్ లైన్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది కలిసి, పర్మినెంట్ బ్యానర్‌ను ముద్రించి అన్ని ఆలయాలలో భక్తులకు అవగాహన కల్పించే విధంగా శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ క లెక్టర్ వినూత్న ఐఏఎస్ మురిడి గ్రామంలో బ్యానర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

# కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



అర్యవైశ్య ఆత్మీయ సమావేశాన్ని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభిస్తున్న దృశ్యం



ఆత్మీయ సమావేశానికి హాజరైన అర్యవైశ్యులు

>>> ఏర్పాటు చేసిన అర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో అమిలినేని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీని అభివృద్ధి చేసి, సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, పట్టణంలో మంచి డ్రైనేజీలు, పార్కు లు, రహదారులు నిర్మించి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారరం గంలో ఉన్న అర్యవైశ్యులకు అండగా ఉంటామని, వారికెలాంటి సమస్యలు వచ్చినా తోడుంటామని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం వెనుకబడి ఉందని, రైతులు సాగునీరు లేక వర్షాధారంపైనే ఆధారపడినందున వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని, అందుకే తొలి ప్రాధాన్యతగా నిలిచిపోయిన బిటిపి- కుందుర్పి బ్రాంచ్ కెనాలు ద్వారా కాలువల నిర్మాణాలను పూర్తి చేసి రెండేళ్ల లోనే 114 చెరువులకు సాగునీరు అందించాలని సంకల్పించినట్లు తెలిపా రు. నీరుంటేనే అభివృద్ధికి, పారిశ్రామికీకరణ సాధ్యమన్నారు. యువతకు కూడా ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తిమ్మసముద్రం పెన్నానదీ తీరాన ఉన్న 1100 ఎపిఐఐసి భూమిలో పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి 12 అంశాలతో సొంత అజెండాతో మ్యానిఫెస్టో రూపొం దించానని, దాని అమలు చేయడం ద్వారా కళ్యాణదుర్గం రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా రూపుదిద్దాలనేదే తన లక్ష్యమని తెలిపారు. అందుకే నియోజకవర్గ ప్రజలందరూ సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బికెహెచ్ రాజగోపాల్, గోపీనాథ్, మూర్తి(మెడికల్స్) గంగాధర,అర్యవైశ్య మహిళలు,వ్యాపారులు పాల్గొన్నారు.



రామగిరి మండలం నసనకోట, మాదాపురం గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎంపి గోరంట్ల మాధవ్‌తో కలసి జన సమూహం మధ్య రాప్తాడు వైసీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

# అధికారులు అత్యుత్తమంగా పనిచేయాలి

>>> అన్ని రకాల అధికారులు ఇవ్వడం జరిగిందని ఓటింగ్ స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల పరిశీలకులు నితిన్‌అగర్వాల్, రాందాస్ టి.కాలే మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న వేళ ఇది చాలా క్లిష్టమైన సమయమని, అక్రమంగా ఎలాంటి మద్యం రవాణా కాకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ డాకర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ పోలింగ్ రోజు చేపట్టాల్సి న ఏర్పాట్లపై పకడ్బంధీ చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కమీషన్ ప్రకారం ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు ఎన్నికల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో వాహనాల తనిఖీ, 144 సెక్షన్ అమలు, డ్రైడే, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, లాడ్జిలు, గెస్ట్‌హౌస్‌లు, కళ్యాణమండపాలు, కమ్యూనిటీ హాళ్ల తనిఖీ, పోలింగ్ కేంద్రాల్లో మెడికల్ కిట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద రాజకీయ పార్టీలు ఏం చేయాలి, ఏం చేయకూడదు, డిప్లయ్మెంట్ ప్లాన్, వెబ్ క్యాస్టింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పి అమిత్‌బర్దర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో సిఎపిఎఫ్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ఎలాంటి గొడవలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఎఫ్ఒ నితీన్‌కుమార్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పి విజయభాస్కర్‌రెడ్డి, నోడల్ అధికారులు అరుణకుమారి, డాక్టర్ ఈబి.దేవి, సత్యరాజ్, నాగయ్య, ఉమామహేశ్వరమ్మ, భాస్కర్, ఎస్‌డిపిలు, తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చిరి గ్రామంలో వైసీపీ ఖాళీ

ఎంపిటిసి శ్యామల టిడిపిలోకి చేరిక....
ఎంపిటిసితో పాటు నలుగురు వార్డు మెంబర్లు టిడిపిలో చేరిక...

రాయదుర్గం రూరల్, మే 10 ప్రభాతవార్త:


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీమంత్రి కాలవ

మండల పరిధి లోని మెచ్చిరి గ్రామంలో ఎంపి టిసి శ్యామలతో పాటు నలుగురు వైసిపి వార్డు మెంబర్లు టిడిపి లో చేరారు. శుక్ర వారం పట్టణం లోని కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు నివాసంలో వారికి పార్టీ కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపిటిసి శ్యామల, వార్డు మెంబర్లు అనురాధ, గంగమ్మ, రాజన్న మరి కొంతమంది టిడిపిలో చేరారు. గ్రామంలో వైసిపి ఖాళీ అయినట్లు గ్రామస్థులు చర్చించు కొంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలి

డి.హీరేహాళ్, మే 10 ప్రభాతవార్త:


డి.హీరేహాళ్‌లో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై


మల్లికేతిలో బిఎస్ఎఫన ఆధ్వర్యంలో ప్లాగ్ మార్చ్ నిర్వహించిన ఎస్ఐ

ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో డి.హీరేహాళ్ మండలంలోని గ్రామాలు మల్లికేతి, డి.హీరేహాళ్ గ్రామాల్లో ఎస్ఐ, బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలతో ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా ప్లాగ్ మార్చి కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా సమస్యాత్మక గ్రామాల్లో ముందు జాగ్రత్తలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చేయడమ పోలీసుల సంకల్పమని ఆయన చెప్పారు. ఎన్నికల ముందు పోలింగ్ రోజు ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో సామాన్య ప్రజలకు ఆయన భరోసా కల్పించారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరించండి యస్ఐ పరశురాముడు

బ్రహ్మసముద్రం మే 10 ప్రభాతవార్త,


ప్లాగ్ మార్చ్ నిర్వహించిన ఎస్ఐ

సోమవారం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని పాలవెంకటాపురం, ఎరడికెర, వడమటి కోడిపల్లి గ్రామాలలో పోలీస్ బెటాలియన్‌తో గ్రామంలో కావాతు నిర్వహించారు. అనంతరం గ్రామాలలో ఎలాంటిగొడవలు జరగకుండా ప్రతిఒక్కరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ప్రజలకుఅవగాహన అల్పించారు. అనంతరం ప్లాగ్ మార్చ్,గ్రామసభలద్వారా ప్రజలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చేడాలని సూచించారు. ఎలాంటి గొడవలు జరిగినా 144 సెక్షన్ అమలులో వున్నందున కటినచర్యలు తీసుకోబడతాయని ప్రజలకు వివరించారు.

## దగాకోరు ఎన్‌డిఎ కూటమిని తరిమికొట్టండి

-మరోదఫా వైకాపాకు పట్టం కట్టండి -ఎమ్మెల్యే వెవిఆర్

గుత్తి, మే 10 ప్రభాతవార్త


ఎమెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం


భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి రావాలనుకుంటున్న దగాకోరు ఎన్‌డిఎ కూటమిని ప్రజలు తమ ఓటు ద్వారా తరిమికొట్టాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న వైఎస్ జగన్‌ను మరో దఫా సిఎం చేసేందుకు వైకాపాను ఆదరించాలని ఆయనకోరారు. గుత్తి పట్టణంలో శుక్రవారం వైకాపా ఆధ్వర్యం లో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అశేషంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులతో రహదారులు జనసంద్రమయ్యాయి. అంతకుమునుపు పార్టీ కార్యకర్తలు బైకు ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ సర్కిల్ నుండి గాంధీచౌక్ మీదుగా చర్చిరోడ్డు, మెయిన్‌బజార్, ఎన్‌టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత వైకాపాదేనన్నారు. మరో మూడు రోజుల్లో జరిగే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును వైసిపికి వేసి ఆదరించానలి ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు వరలక్ష్మి, పద్మలతారెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, ఎంపిపి విశాలక్షి, కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, జిల్లా నాయకులు క్రషర్ మధు, సివి రంగారెడ్డి, భీమలింగ, నిశాంత్‌రెడ్డి, సికిందర్‌బాష, రాజ్‌కుమార్‌రెడ్డి, రంగస్వామి, సుభాష్‌రెడ్డి, షఫి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## ఈ నెల 15 నుండి వేసవి శిక్షణ శిబిరాలు

**పుట్టపర్తి, మే 10, ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేది నుండి 2024-25 సంవత్సరంనకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.ఉదయ్‌భాస్కర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించడంజరుగుతోందని తెలియజేశారు. ఇతర వివరాలకు ఫోన్ 9849421462 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేయండి

- భవన కార్మికులు విజ్ఞప్తి - మజీదుల్లో ప్రార్థనల్లో పాల్గొని ముస్లింల మద్దతు కోరిన అమిలినేని - శ్రీ విరక్తిగవిమఠ పీఠాధిపతి శ్రీ కళ్యాణస్వామి ఆశీస్సులు

కళ్యాణదుర్గం, మే 10 ప్రభాతవార్త


మజీదుల వద్ద ముస్లిం పెద్దల ఆశీర్వాదం తీసుకుంటున్న అభ్యర్థి అమిలినేని


భవన నిర్మాణ కార్మికులు అమిలినేని సన్మానం చేస్తున్న దృశ్యం

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న నేపధ్యంలో శుక్రవారం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఎన్నికల్లో అదరించాలని విజ్ఞప్తి చేసారు. శుక్రవారం ముస్లింలు ఐదుపూటల ప్రార్థనల సందర్భంగా మజీదుల వద్దకు వెళ్లి ముస్లిం మతపెద్దలతో కలసి ప్రార్థనలు చేయడంతో పాటు ముస్లిం సోదరులను కలుసుకుని రానున్న ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షామీర్, శర్మస్‌వలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమిలినేని క్యాంపు కార్యాలయంలో శ్రీ విరక్తిగవి మఠం పీఠాధిపతి శ్రీ కళ్యాణస్వామిజీని అహ్వానించి శ్రీ బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవుల తాలూకా అధ్యక్షులు కరణం మల్లికార్జునబాబు, శివశంకర్,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబును కలుసుకుని ఇసుక వ్యాపార వస్తువుగా మారి భారమైనందున నిర్మాణాలు సాగకపోవడంతో ప్రజలతో పాటు భవన నిర్మాణ కార్మికులు కూడా జీవనోపాధులు లేకుండా అవస్థలు పడుతున్నారని, కనుక ఇసుకను ఉచితంగా అందించే పాలసీని తీసుకురావాలని, భవన నిర్మాణ కార్మికులకు కార్మికశాఖ ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా భవన కార్మికులు అమిలినేనిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు తలారి శ్రీనివాసులు, లక్ష్మన్న, లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాన్ని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

కంబదూరు, మే 10 ప్రభాతవార్త


మద్యం దుకాణాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

ఏపిలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కంబదూరు మండలం కేంద్రంలోని ప్రభుత్వ మద్యం దుకాణాన్ని శుక్రవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకే మద్యం విక్రయించాలని మద్యం దుకాణం సిబ్బంది పలు సూచనలు సలహాలు అందజేశ్శారు. మద్యం విక్రయంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు.

## బిటిపికి నీరు రావడానికి జగన్‌కు ఏమాత్రం ఇష్టం లేదు.. కాపు

రాయదుర్గం, మే 10 ప్రభాతవార్త:


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు

నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండలంలో ఉన్న భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు నీరు అందించడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏమాత్రం ఇష్టం లేదని రాయదుర్గం ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తన స్వగృహంలో ఆయన విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం కళ్యాణదుర్గంకు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి బిటిపి ప్రాజెక్టు గురించి మాట్లాడిన పాపాన పోలేదన్నారు. రాయదుర్గం ప్రాంతంలో రైతులకు నీరు చాలా అవసరమని, 2019లో నేను ఎమ్మెల్యే అయినప్పటి నుండి బిటిపికి నీరు తీసుకురావడానికి కృషి చేస్తూనే ఉన్నామన్నారు. 2019లో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బిటిపికి నీరు అవసరం లేదని, ఆ ప్రాజెక్టును ఆపివేయాలని లేఖరాశారన్నారు. ఈ విషయం తెలుసుకున్న తక్షణమే 2020 జనవరి సంక్రాంతి పండుగ దినాన నేను గుడివాడకు వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి బిటిపికి నీరు చాలా అవసరమని, తప్పకుండా నీరు అందించాలని, లేకపోతే మా ప్రాంత రైతుల జీవితాలు చిన్నాబిన్నమైయే అవకాశాలు ఉన్నాయని తెలిపడం జరిగిందన్నారు. ఎన్నిసార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ప్రాజెక్టుకు నీరు అందించడంలో ముందుకు సాగలేదన్నారు. 2021 జూలై 8వ తేదీన దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా రాయదుర్గంకు జగన్‌మోహన్‌రెడ్డి వచ్చారని, అప్పుడు కూడా బిటిపికి నీరు అందించాలని మాట ఇవ్వాలని కోరామని, 60రోజుల్లోపు బిటిపికి నీరు అందించడానికి యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామని పేర్కొన్నారన్నారు. కానీ ఎన్నిసార్లు గుర్తుచేసినా ఆయన పట్టించుకోలేదన్నారు. 2023 జూలై 8వ తేదీన రాజశేఖర్‌రెడ్డి జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకుంటామని చెప్పాడని, ప్రాధాన్యత గల పథకాలను వెంటనే అమలు చేస్తామని చెప్పాడని, ఈ పనులు జరిగాయా అని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు మాట ఇచ్చి ఎన్నికల సమయంలో రాయదుర్గం, కళ్యాణదుర్గంలో మాట ఇచ్చానని కానీ నేను చేయలేక పోయ్యాయని, ఇసారి గెలిపిస్తే చేస్తామని చెప్పాలి కానీ బిటిపి గురించి దాటవేసి, చేసేదే చెప్పుతామని, చేయలేనిది చెప్పలేమని ఆయన బిటిపి ప్రస్తావనం తీసుకురాలేదన్నారు. దీనిబట్టి బిటిపికి నీరు తీసుకురావడం వైయస్‌ఆర్‌పార్టీకి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఇష్టంలేదని, అధికారంలోకి వచ్చినా నీరు తేవడాన్ని చేయలేదని ఆయన ఖాడాఖండిగా చెప్పేసినట్లే అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 114చెరువులకు నీరు నింపాలని, రైతులకు సంబందించిన ఇలాంటి నీటిని తీసుకువచ్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిటిపికి నీరు తీసుకురాకపోతే మెట్టు గోవిందరెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పాడని, దీని వల్ల రైతులకు ఉపయోగం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మెట్టు గోవిందరెడ్డి వెనుక తిరిగే నాయకులు ఇలాంటి వారికి సపోర్టు చేస్తే రైతు ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే అందరూ కలిసికట్టుగా పనిచేసి బిటిపికి నీరు తీసుకువస్తామని ఆయన తెలిపారు. రాయదుర్గం ప్రాంతంలో ఉన్న రైతు సోదరులు, ప్రతిఒక్కరూ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇలూరి శ్రీనివాసులు, జకాతి కిష్ట, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవుల ఆధ్వర్యంలో ఘనంగా బసవ జయంతి ఉత్సవాలు....

కణేకల్లు, మే 10 ప్రభాతవార్త:


స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

బసవ జయంతి సందర్భంగా కణేకల్లు మండల కేంద్ర ప్రభుత్వాసుపత్రి దగ్గర గల శ్రీ బసవన్న దేవాలయం నందు కణేకల్లు వీరశైవ లింగాయత్తుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయం దగ్గర చేరుకొని కలశాలు పట్టుకుని దేవాలయం నుండి వేదావతి హగరి వరకు మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా వెళ్లి వేదావతి హగరి నందు గంగపూజ నిర్వహించి కళాశాలతో గంగను దేవాలయం వరకు తీసుకువచ్చారు. బసవేశ్వర వేషాదారణలో స్వాములు తమ విద్యను ప్రదర్శించిన విధానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రతి ఏటా కణేకల్లు వీర శైవ లింగాయతుల సంఘం సభ్యుల శ్రీ బసవేశ్వర స్వామికి పూజలు నిర్వహించి బసవ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీ బసవన్న స్వామికి గంగతో అభిషేకం నిర్వహించి అనంతరం పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలూరి మరియప్ప, మృత్యుంజయ స్వామి, మంజునాథ, నాగరాజు, మాల్యం శరబన్నగౌడ్, అశోక్, యువరాజు , వీరశైవ లింగాయత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్రాతం వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

- జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, మే 10, ప్రభాతవార్త


ప్రజలకు సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

ఓటర్లు తమ ఓటు హక్కు ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా అన్ని రకాల ఏర్పాటు చేశామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నల్లమాడ, ఓడిసి, అమడగూరు మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్‌పి సమీక్షించి ప్రజలతో మమేకమై ఎన్నికల నియమనిబంధనల గురించి వివరించారు. ఇందులో భాగంగా నల్లమాడ మండలం వంకరకుంట, తిప్పయ్యగారిపల్లి, ఓడిసిమండలం కొండకమర్ల, తంగేడుకుంట, అమడుగూరు మండలం జవకలకొత్తపల్లి, తుమ్మల గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను ఎస్‌పి సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ప్రజలతో మాట్లాడుతూ, ఎవరూ గొడవలు పడరాదని, పాతకక్షలు, ఎటువంటి గొడవలు సృష్టించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వడం వలన పోలీసులు ఆ సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఎస్‌పి వెంట సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐలు రమేష్‌బాబు, వంశీకృష్ణ, మక్బుల్, సిబ్బంది ఉన్నారు.

## జనసేన నాయకుడిపై వైసిపి దాడి

పుట్టపర్తి టౌన్ మే 10 ప్రభాతవార్త


మీడియాతో మాట్లాడుతున్న అబ్దుల్లా సోదరులు

జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి అబ్దుల్లా పై వైసిపి నాయకులు దాడి చేసిన సంఘటన పట్టణంలో చేటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చిత్రావతి రహదారిలో వాహనాలు నిలిపి గుట్టపైన ఎన్నికల ప్రచారం చేపట్టారు. అదే రహదారిలో నివాసముంటున్న తన ఇంటికి పోవడానికి తన వాహనానికి దారినివ్వమని కొరగా ఆయనపై ఒక్కసారిగా ఎమ్మెల్యే అనుచరులు దాడికి దిగారు. అంతకుముందు అబ్దుల్లా ఒక షార్ట ఫిలింలో ఇంటర్వ్యూస్తూ ఎమ్మెల్యే దోపిడిదారుడని భూకబ్జాలకు పాల్లడ్డాడని రియల్ ఎస్టేట్ యజమానులతో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపలణలు సామాజిలక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇదే అవకాశంగా భావించి అక్కడున్న ఎమ్మెల్యే అనుచరులు దాడికి దిగారు. అబ్దుల్లా అబ్దుల్లాతో పాటు ఆయన సోదరుడు ఇద్దరు కలిసి పరిగెత్తుకుంటూ పోలీస్‌స్టేషన్ కు చేరుకున్నారు. అక్కడ అబ్దుల్లా విలేఖరులతో మాట్లాడుతూ తమపై దాడి చేయడం అమానుషమని ఓడిపొతామని భయంతోనే తన అనుచరులతో తనపై దాడి చేయించాడని ఆయన ఆరోపించారు. ప్రజలు వాస్తవాలు గురించి ఈ గుండాయిజానికి స్వస్తి పలకాలని ఆయన కోరారు.

## బళ్లారికి విచ్చేసిన కొత్త అతిథి

- రాను రాను అంటూనే వచ్చేసిన వర్షాలు
- ఆనందోత్సవాల్లో బళ్లారి ప్రజలు

బళ్లారి, మే 10 ప్రభాతవార్త:


బళ్లారిలో పడుతున్న వర్షం...

గత రెండు సంవత్సరాలుగా వర్షాలు పడక నిలబడేందుకు కనీసం నీడ లేక, తాగేదానికి నీళ్లు లేక అతలాకుతలమైన బళ్లారి జిల్లా ప్రజల జీవితం అందరికి తెలిసిందే. కానీ గురువారం నాడు బళ్లారి జిల్లాకు కొత్త అతిథి విచ్చేసింది. రెండు సంవత్సరాలుగా వర్షం కురవక మండు టెండలకు, ఓ పక్క ప్రజలు ఇంకో పక్క రైతులకు నీళ్లు లేక జీవితమే సతమతమైనట్లు గానే చెప్పుకోవచ్చు. గురువారం సాయంకాలం బళ్లారి నగరంలో కురిసిన భారీ వర్షానికి ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు. సాయంత్రం కురుస్తున్న వర్షాలకు ఒక్కసారిగా బళ్లారి నగరం చల్లని వాతావరణం ఏర్పడింది. ప్రతి రోజు మండు టెండలో తమ జీవితాలను గడుపుతున్న బళ్లారి నగర వాసులకు సాయంత్రం కురిసన వర్షాలు ఎంతో ఆనందాన్ని తెచ్చినట్లు ప్రజలు అభిప్రాయపడ్డారు. సుమారు 48డిగ్రీ సెల్సియస్ ఎండటకు జనాలు ఇంటికి పరిమితమైన విషయం బళ్లారి వాసులకు తెలిసిందే. అయితే గురువారం సాయంకాలం రాకరాక కురుస్తున్న వర్షాలకు జనాలు మరి బయటకు వచ్చి ఆనందంలో మునిదారు. వాతావరణ శాఖ మేరకు బళ్లారి జిల్లాలో మూడో రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాలఉ తెలిపాయి. తర వర్గాల సమాచారం మేరకు వర్షాలు ఏమైనా కురిస్తే రైతులకు తమ పంటపండేందుకు అనుకూలిస్తుందని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# బసవేశ్వరుని జయంతి వేడుకలు

హిందూపురం, మే 10 ప్రభాతవార్త


పూజల్లో స్వామి పాల్గొన్న దృశ్యం

శ్రీశరణ బసవేశ్వరుని జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వున్న బసవన్న గుడిలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పంచామృతాభిషేకాలం, ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీపీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద హాజరై పూజల్లో పాల్గొన్నారు. బసవేశ్వరుని జీవిత విశిష్టపై కొద్దిసేపు చక్కగా ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వీరభద్రప్ప, సంపత్, ఉమేష్, బసవరాజు, తదితరులు, కులస్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## హిందూపురం సిల్క్ సిటీగా మార్చేందుకు కృషి

- వాల్మీకులకు ఎస్‌టి హోదా
- బహింగసభలో స్వామి పరిపూర్ణానంద


ప్రసంగిస్తున్న స్వామి

హిందూపురం, మే 10 ప్రభాతవార్త

పట్టుపరిశ్రమ, పట్టు చీరల తయారీకి పేరొం దిన హిందూపు రాన్ని సిల్క్ సిటీగా మార్చేం దుకు కృషి చేస్తానని అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి స్వామి పరిపూర్ణానంద హామి ఇచ్చారు. ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు వేలాది మంది మహిళలు స్వామి రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో స్వామి మాట్లాడుతూ అగ్గిపెట్టె గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వంతో తనకున్న సత్సంబంధాలతో మాట్లాడే కృషి చేస్తానని హామి ఇచ్చారు. హిందూపురం నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికి లక్ష రూపాయలు లబ్ది చేకూరేలా ప్రణాళిక తన వద్ద వుందన్నారు. ఈ ప్రాంతంలో వేలాది ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. తాను 72 ఏళ్ల మాత్రమే జీవించి వుంటానని ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఐదేళ్ల ప్రజాసేవ చేసి ఆ తరువాత ఇక్కడి నుండి మరో ప్రాంతానికి వెళ్లిపోతానన్నారు. ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చారుకీర్తి, సీనియర్ నేత సురువు రామాంజినేయులు, నరేష్, స్వామీజీ శిష్యబృందం పాల్గొన్నారు.

## పుట్టపర్తికి మంచి ఎమ్మెల్యే కావాలంటే పల్లె సింధూరరెడ్డిని గెలిపించండి

- మాజిమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్ మే 10 ప్రభాతవార్త


ప్రచారంలో మాట్లాడుతున్న మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి నియోజకవర్గంలో మంచి ఎమ్మెల్యే కావాలంటే పల్లె సింధూరరెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి మద్దతుగా ఆయన పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి, రాచువారిపల్లి, గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తు బాణాసంచా కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లి జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మన ఆస్తులకు రక్షణ ఉండదని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అవినీతి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మొన్న జరిగిన ఉద్యోగులందనికి మరియు వారి కుటుంబ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థి అయిన పల్లె సింధూరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన. బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విరక్తి మఠం పీటాధిపతి ఆశీర్వదాం తీసుకున్న అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, మే 10 ప్రభాతవార్త


ఆశీర్వాదం తీసుకుంటున్న దృశ్యం

పట్టణంలోని అమిలినేని క్యాంపు కార్యాలయంలో బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విరక్తి మఠం పీఠాధి పతి కళ్యాణస్వామి ఆశీస్సులను అమిలి నేని సురేంద్రబాబు పొందారు. వీర శైవ లింగాయతులు, అనంతరం కళ్యాణస్వామి సురేంద్రబాబుకి ఆశీర్వదించారు.

## ప్రజ్వల్‌పైన మరోకేసు నమోదు

బెంగళూరు,మే10,ప్రభాతవార్త ప్రతినిధి

మహిళ మిస్సింగ్ కేసులో హాసన్ జిల్లా పోలీసులు శుక్రవారం జరిపిన సోదాల్లో అక్కడి చెన్నరాయపట్టణ తాలూకా కన్నిగడ గ్రామంలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయఫారంలో ప్రజ్వల్ రేవణ్ణ ఒక మహిళపై అత్యాచారం చేశాడని ఆధారాలు లభించటంతో జిల్లాపోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ప్రజ్వల్ రేవణ్ణపైన మహిళ మిస్సింగ్ కేసులో భారతీయశిక్షాస్మృతిలోని 376(2)ఎన్ సెక్షన్, మరియు 354 బి,సి సెక్షన్లు, 506సెక్షన్ల ప్రకారం కేసు నమోదు అయ్యింది. పైన పేర్కొన్న సెక్షన్ల ప్రకారం నిందితుడికి కఠినమైన శిక్ష పడే వీలుంది. ఇప్పటికే ప్రజ్వల్ రేవణ్ణపైన మూడుకేసులు నమోదుకాగా తాజా కేసుతో ఈ సంఖ్య నాలుగుకు చేరుకుంది. ప్రజ్వల్ రేవణ్ణ గత నెల 26న హాసన్ ఎంపీ పోలింగ్ జరిగిన తరువాత విదేశాలకు పరారవ్వటంతో కర్ణాటక సర్కారు ప్రజ్వల్ రేవణ్ణ సెక్సు విడియోల కేసును సిట్ దర్యాప్తు చేయాలని సిట్‌ను నియమించింది.

# ఐపిఎల్‌లో బ్యాటర్ల హవా

## అత్యధిక స్కోర్లు బాదుడు

## బౌండరీలు కొట్టడంలో పోటీ

## స్వల్ప వికెట్ల తేడాతో గెలుస్తున్న టీమ్‌లు



**న్యూఢిల్లీ:** అభిమానుల్లో హైటెన్షన్ పెట్టిస్తున్న ఈ ఐపీఎల్ సీజనులో బ్యాటర్ల ఆధిపత్యం స్పష్టమవుతోంది. అత్యధిక స్కోర్లే లక్ష్యంగా బౌండరీలు కొట్టడంలో బ్యాటర్లు పోటీ పడుతున్నారు. దీని ఫలితమే ఈ సీజన్‌లో నమోదవుతున్న అత్యధిక స్కోర్లు, సెంచరీలు, ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం బ్యాటర్లు పవర్ ప్లేని తెలివిగా ఉపయోగించుకుంటున్నారు. ఫీల్డింగ్ రెస్ట్రిక్షన్‌లు సద్వినియోగం చేసుకుని భారీగా పరులుగు తీస్తున్నారు. ఛేదనలో అయితే తొలి ఆరు ఓవర్లలోనే భారీగా లక్ష్యాన్ని కరిగించేస్తున్నారు. అనంతరం సాఫీగా టార్గెట్‌ని ఛేదిస్తున్నారు. ఇలా ఐపీఎల్ హిస్టరీలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని అందుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. పోటా పోటీగా బ్యాటర్లు బౌంటరీలు కొడుతూ అత్యధిక స్కోర్లు చేస్తుండటంతో కేవలం 10 పరుగుల స్వల్ప ఆధిక్యతతో పలు జట్లు విజయం సాధిస్తున్నాయి. ఐపీఎల్-2024లో లక్నో సూపర్ జెయింట్స్‌తో పోటీ పడిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఇటీవల జరిగిన మ్యాచ్‌లో టీ 20 హిస్టరీలోనే ఎక్కువ బంతులు 62 మిగిలి ఉండగానే టార్గెట్ అందుకున్న టీమ్‌గా రికార్డు సృష్టించింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో 165 పరుగులు చేసింది. తదుపరి హైదరాబాద్ ఓపెనర్లు ట్రావిస్ హెడ్ 30 బంతుల్లో 89 పరుగులు, అభిషేక్ శర్మ 28 బంతుల్లో 75 పరుగులు చేసి సంచలన హిట్టింగ్‌తో 9.4 ఓవర్లలోనే 167 పరుగులు చేసి లక్ష్యాన్ని అందుకున్నారు. దీనికితోడు ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా హైదరాబాద్ గెలిచింది.


కాగా ఐపీఎల్-2012, సీజనులో 72 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 162 పరుగులు చేసింది. తదుపరి ముంబయి ఇండియన్స్ ఓపెనర్లు మాత్రమే 163 లక్ష్యాన్ని ఛేదిం చేశారు. సచిన్ 51 బంతుల్లో 58 పరుగులు, స్మిత్ 58 బంతులోన 87 పరుగులు చేయడంతో ముంబయి 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఐపీఎల్-2017లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ లయన్స్ 183 పరుగులు చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనర్లు కేవలం 14.5 ఓవర్లలోనే 184 పరులు బాదేశారు. లిన్ 41 బంతుల్లో 93 పరుగులు, గంభీర్ 48 బంతుల్లో 76 పరుగులతో చెలరేగడం వల్ల కోల్‌కతా అద్భుత విజయం అందుకుంది. కాగా వికెట్ నష్టపోకుండా ఛేజింగ్‌లో అత్యధిక భాగస్వామ్యం నెలకొల్పిన మ్యాచ్ కూడా ఇదే కావడం విశేషం. కాగా ఐపీఎల్-2020, 18వ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కింగ్స్11 పంజాబ్ (పంజాబ్ కింగ్స్) 178 పరుగులు చేసింది. అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ ఓపెనర్లు ఫాఫ్ డు ప్లేసిస్, షేన్ వాట్సన్ పవర్ ప్లేనే 60 పరుగులు చేశారు. 17.4 ఓవర్లలో 181 పరుగులు చేసి చెన్నైకి విజయం అందించారు. ఫాఫ్ 53 బంతుల్లో 87 పరుగులు, వాట్సన్ 53 బంతుల్లో 83 పరుగులు చేశాడు. ఇక ఐపీఎల్-2021లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 178 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఓపెనర్లు విరాట్ కోహ్లీ 47 బంతుల్లో 72 పరుగులు, దేవదత్ పడిక్కల్ 52 బంతుల్లో 101 పరుగులు చేసి 16.3 ఓవర్లలోనే 181 పరుగులు చేసి మ్యాచ్ గెలిచారు.



# ముంబై ఇండియన్స్‌కు షాక్

## మరో ఫ్రాంచైజీకి రోహిత్ జంప్!

**న్యూఢిల్లీ:** ముంబై ఇండియన్స్‌కు రోహిత్ శర్మ షాక్ ఇవ్వనున్నాడా? ఈ జట్టును వీడి తదుపరి సీజన్‌లో అతడు మరో ఫ్రాంచైజీకి జంప్ అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 టోర్నీ ముగిసిన తర్వాత ముంబై ఫ్రాంచైజీ నుండి తప్పుకోనేందుకు సిద్ధమవుతున్నట్లు చర్చ సాగుతోంది. హార్దిక్ కెప్టెన్సీతో అతడు గరంగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే మెగా వేలంలో రోహిత్ పాల్గొనే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. కెప్టెన్‌గా ఉన్న సమయంలో ముంబై ఇండియన్స్‌ను ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిపిన తనను కాదని, హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడంపై రోహిత్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు బలమైన వాదనలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా అతని కెప్టెన్సీ జట్టులోనూ విభేదాలు సృష్టించిందని, దీనికి తగినట్లుగా ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజనులో ముంబై ఇండియన్స్ మ్యాచులు గెలవకపోవడంతో పరిస్థితి మరింత దిగజార్చింది. డ్రెస్సింగ్ రూమ్‌లోనైతం పరిస్థితి ఏమీ బాగాలేదనే దానిపై రోహిత్, హార్దిక్ మధ్య ఎన్నో వాగ్వాదాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈసీజన్ తర్వాత ముంబై ఇండియన్స్‌ను వదలేయడంతో పాటు, వచ్చే మెగా వేలంలోనూ రోహిత్ శర్మ పాల్గొనాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది అందుకే అతను జట్టునుండి వైదొలగాలని బావిస్తున్నట్లు సమాచారం.



# పునియాకు మరో దెబ్బ

## కలగామిగిలిన పారిస్ ఒలింపిక్స్

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్, టోక్యో ఒలింపిక్ కాంస్య పతక విజేత భజరంగ్ పునియాపై మరో దెబ్బ తగిలింది. తాజాగా అంతర్జాతీయ రెజ్లింగ్ సంస్థ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యూడబ్ల్యూడబ్ల్యూ) కూడా పునియాపై సస్పెన్షన్ వేటు వేసింది. డోప్ పరీక్షకు నిరాకరించినందుకు ఇప్పటికే జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ (నాడా) తాత్కాలికంగా సస్పెండ్ చేసిన పునియాపై ఇప్పుడు అంతర్జాతీయ రెజ్లింగ్ సంస్థ కూడా చర్యలకు ఉపక్రమించింది. ఈ సస్పెన్షన్ ఈ ఏడాది డిసెంబరు 31 వరకూ అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. 2024 సంవత్సరం చివరి వరకూ అతడు ఎలాంటి పోటీల్లో పాల్గొన కూడదని పేర్కొంది. యూడబ్ల్యూడబ్ల్యూ నిర్ణయంతో పునియా ప్యారిస్ ఒలింపిక్స్‌లో పతకం గెలవాలనుకున్న కల కలగానే మిగిలిపోయే అవకాశాలు ఉన్నాయి. కాగా డోప్ టెస్ట్‌కు అవసరమైన బ్లడ్ శాంపిల్ ఇచ్చేందుకు నిరాకరించడాన్న కారణంగా పునియాను ఏప్రిల్ 23న జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ సస్పెండ్ చేసింది. ఈ సస్పెన్షన్‌పై అతడు స్పందిస్తూ తాను శాంపిల్ ఇవ్వడానికి నిరాకరించ లేదని, శాంపిల్ తీసుకునేందుకు డ్రగ్స్ నిరోధక సంస్థ అధికారులు గడువు ముగిసిన కిట్‌ను ఉపయోగించడంపై ప్రశ్నించినట్లు తెలిపాడు. దానికి సమాధానం ఇస్తే శాంపిల్ ఇచ్చేందుకు అభ్యంతరం లేదని అన్నాడు. ఇదే సమయంలో తాజాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) భజరంగ్ పునియాకు విదేశీ శిక్షణ నిమిత్తం 8.82 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో

# ముగిసిన మనిక పోరు



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్మాష్ గ్రాండ్ (డబ్ల్యూటిటి) టోర్నమెంట్‌లో భారత్ స్టార్ ప్యాడ్లర్ మనిక బత్రా పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన మహిళల సింగిల్స్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 39వ ర్యాంకు మనిక 11-7, 6-11, 4-11, 11-13, 2-11 తేడాతో జపాన్‌కు చెందిన ప్రపంచ 5వ ర్యాంకర్ హినా హాయట చేతిలో మనిక పరాభవం చవి చూసింది. రెండో రౌండ్‌లో వరల్డ్ నంబర్ 2 వాంగ్ మన్యును ఓడించిన మనిక ప్రి కార్వర్టర్స్‌లో మరో కఠిన ప్రత్యర్థి జర్మనీకి చెందిన నీనా మెతెల్ హామ్‌ను చిత్తు చేసి క్వార్టర్స్‌లోకి చేరింది. అయితే హినా హాయటతో జరిగిన పోరులో మాత్రం ఓటమి చెందింది. కాగా మనిక బత్రాకు 17,000 డాలర్లు (14 లక్షల 18 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 350 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 72,475.45 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,366.29-72,946.54 పాయింట్ల మధ్య సూచి కదలాడింది. చివరికి బిఎస్‌ఇ సెన్సెక్స్ 260 పాయింట్లు పెరిగి 72,664 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ కూడా 97 పాయింట్లు లాభపడి 2,055 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్‌ఇ 30 ఇండెక్స్‌లో ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్ సర్వ్, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి వంటి సంస్థలు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐఎన్, టెక్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, ఇన్ఫోసిస్, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీ మెటల్ 1.5శాతం, ఎఫ్‌ఎంసిజి, ఆటో, ఫార్మా ఒక శాతం చొప్పున పెరిగాయి. నిఫ్టీ రియాల్టీ 0.4శాతం, నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు 0.3 శాతం తగ్గాయి.



టాటా పవర్ కంపెనీ గత 12 నెలలో చేపట్టిన కార్యక్రమాలు, పెట్టుబడులు వచ్చే 12-18 నెలల్లో ఫలితాలను చూపుతాయని మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రవీర్ సిన్హా చెప్పారు. గత నాలుగు సంవత్సరాలలో కంపెనీ సామర్థ్యాన్ని పెంపొందించడానికి రూ.40వేల కోట్లు పెట్టుబడి పెట్టిందన్నారు. మరో రూ.20వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందన్నారు. ఇందులో దాదాపు సగం పునరుత్పాదక వ్యాపారంలో పెట్టుబడి ఉంటుందన్నారు. జనవరి-మార్చి త్రైమాసికంలో యేడాది ప్రాతిపదికన లాభం రెండింతలు పెరిగి రూ.3,010 కోట్లకు చేరిన తర్వాత మే 10న పంజాబ్ నేషనల్ బ్యాంకు షేర్లు 1.8శాతం పెరిగి రూ.124.3కి చేరాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది.

# గో డిజిట్ ఐపిఒ

**ముంబై, మే 10:** ఆన్‌లైన్ వేదికగా ఇన్సూరెన్స్ సేవలందించే స్టార్టప్ సంస్థ గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ తొలి పబ్లిక్ ఆఫర్ మే 15న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై, 17న ముగియనుంది. ఐపిఒ ద్వారా గరిష్ట ధర వద్ద రూ.2,615 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.258-272గా నిర్ణయించారు. యాంకర్ ఇన్వెస్టర్లు ఒక రోజు ముందుగానే బిడ్లుదాఖలుచేయొచ్చు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.1,125 కోట్ల తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రస్తుత షేర్ హోల్డర్ల వద్ద ఉన్న రూ.1,490 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ఐపిఒలో 75శాతం షేర్లను అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు, 15శాతం సంస్థాగతేతరఇన్వెస్టర్లకు, 10శాతం రిటైల్‌లో కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 55 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ కంపెనీలో విరుష్క దంపతులకు పెట్టుబడులు ఉన్నాయి. అయితే ఈ ఐపిఒలో వారు తమ వాటాలను విక్రయించం లేదు. మార్కెట్ నుంచి సమీకరించిన నిధులను సంస్థ మూలధనాన్ని పెంచుకునేందుకు, సాధా రణ కార్పొరేట్ అవసరాలను తీర్చుకునేందుకు వినియోగించనున్నట్లు తన ప్రాస్పెక్టస్‌లో కంపెనీ తెలిపింది. ఈ ఐపిఒకు ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా, యాక్సిస్ కేపిటల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నవామా వెల్త్ మేనేజ్‌మెంట్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. తొలుత 2022 ఆగస్టులో ఈ కంపెనీ ఐపిఒ కోసంసెబీకి దరఖాస్తు చేయగా, పునః దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దాంతో 2023 ఏప్రిల్‌లో మరోసారి దరఖాస్తు చేసుకోగా, ఈ యేడాది మార్చిలో గ్రీన్ సిగ్నల్ లభించింది.




## 'సింపుల్' ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, మే 10:** ఫిన్‌టెక్ కంపెనీ సింపుల్ వివిధ విభాగాల్లో వందలాది ఉద్యోగులను తొలగించింది. యూజర్ల చేరిక మందగించడం, నిర్వహణ వ్యయం పెరిగిపోవడం వంటి కారణాలతో 15శాతం దాదాపు 100 మందిని కంపెనీ వదిలించుకుంది. కోతల ప్రభావం ఎక్కువగా ఇంజినీరింగ్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్‌లో అత్యధిక జీతాలు అందుకునే ఉద్యోగులపై పడినట్లు తెలుస్తోంది. తాజా తొలగింపులకు ముందు, సింపుల్ దాదాపు 650 మంది ఉద్యోగులను నియమించుకుంది. ఇందులో ప్రధాన కార్యకలాపాలు, ఇంటర్న్‌లు, కాల్ సెంటర్ ఏజెంట్లుఉన్నారు. ఈ స్టార్టప్‌లో ఇవి వరుసగా రెండవ సంవత్సరం తొలగింపులు. 2023 మార్చిలో సింపుల్ దాదాపు 160-170 మంది ఉద్యోగులను తొలగించింది. తాజా రౌండ్ తొలగింపుల్లో కొంతమంది ఇటీవలే చేరిన ఉద్యోగులు కూడా ఉన్నారు. వారిలో కొందరు ఉద్యోగంలో చేరి ఒకటి లేదా ఒకటిన్నర నెలలు మాత్రమే కావడం విశేషం. కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ నిత్యానంద్ శర్మ తొలగింపులను ఉద్దేశించి ప్రసంగించారు. లేఆఫ్‌ల నిర్ణయానికి విచారం వ్యక్తం చేశారు. క్షమాపణలు కోరారు. అవుట్‌ప్లేస్‌మెంట్ సహాయంతో సహా ప్రభావితమైన వారికి మద్దతునిస్తామని హామీ ఇచ్చారు.




## ఐదువేల కోట్లకు చేరువగా బ్యాంక్ ఆఫ్ బరోడా లాభాలు!

**ముంబై, మే 10:** ప్రభుత్వరంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా నాలుగో త్రైమాసికంలో నికరలాభాలు 2.3 శాతం వృద్ధి నమోదు చేసాయి. బ్యాంకు 4886 కోట్ల రూపాయలు నికరలాభం ఆర్జించిందని, మార్కెట్ నిపుణుల అంచనాలను కూడా అధిగమించినట్లు బ్యాంకు ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. మార్కెట్ నిపుణులు తమ అంచనాల్లో బ్యాంకు లాభాలు 4533.64 కోట్లుగా ఉంటాయని అంచనా వేసారు. నికరలాభాలు క్రమానుగతంగా చూస్తే 6.7శాతంగా ఉంటాయని తేలింది. నిర్వహణ ఖర్చులు కొంతమేర పెరిగాయి. అదే సమయంలో నికర ఆదాయం కూడా 20.9 శాతం పెరిగింది. 4191.5 కోట్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. నికరవడ్డీ ఆదాయం 2.3శాతం పెరిగి వార్షికవృద్ధి ప్రాతిపదికన 11,792 కోట్ల రూపాయలుగా ఉందని వెల్లడించింది. నికరవడ్డీ మార్జిన్ కూడా 3.27 శాతం వద్ద స్థిరపడి 26 బేసిస్ పాయింట్లు గత ఏడాది కంటే పెరిగింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.92శాతంగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో 3.08శాతం ఉన్న ఎన్‌పిఎలు తగ్గాయి. నికర ఎన్పీఎలు 0.70శాతం నుంచి 0.68శాతానికి తగ్గినట్లు బ్యాంకు వెల్లడించింది. ఇక ఉద్యోగులపరంగా కూడా వ్యయాలు 20శాతం పెరిగి రూ.4546 కోట్లుగా ఉన్నాయి. ఉద్యోగులకు కుటుంబ పింఛన్ పథకం కింద రూ.1454.41 కోట్లుగా కేటాయించింది. ఇక బ్యాంకు దేశీయ డిపాజిట్లు 7.7శాతంగా పెరిగాయి. నాలుగో త్రైమాసికంలో రూ.11.28 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం దేశీయ స్థూల అడ్వాన్సులు 13శాతం పెరిగి రూ.8.98 లక్షల కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైల్ అడ్వాన్సులు 20.7శాతం పెరిగి రూ.2.14 లక్షల కోట్లుగా ఉన్నాయి. బ్యాంకు క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.31శాతంగా ఉంది. ఏడాది కాలంలోనే ఏడు బేసిస్‌పాయింట్లుపెరిగింది. బ్యాంకు కామన్ ఈక్విటీ టైర్‌వన్ రేషియోనుచూస్తే 12.54శాతంగా ఉంది.




# పిఎన్‌బి ఖాతాదారులకు అలర్ట్!

**ముంబై, మే 10:** ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) తన ఖాతాదారులకు కీలక ప్రకటన విడుదల చేసింది. కొన్ని సంవత్సరాలుగా యాక్టివ్‌గా లేని అకౌంట్లు ఈ నెలాఖరు వరకే పనిచేస్తాయని, ఆలోపు కెవైసి పూర్తిచేయని ఖాతాలను మూసేయనున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మే 31 నాటికి నో యువర్ కస్టమర్ (కెవైసి) ప్రక్రియ పూర్తి చేస్తే తప్ప, గత మూడేళ్ల నుంచి ఎలాంటి లావాదేవీ జరగని, బ్యాలెన్స్ లేని ఖాతాలను మూసేయనున్నారు. నిర్దేశించిన తేదీ తర్వాత సదరు ఖాతాదారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అకౌంట్లు రద్దు అవ్వనున్నాయి. ఏప్రిల్ 30 నాటికి మూడేళ్లుగా ఇన్‌యాక్టివ్‌గా ఉండి, జీరో బ్యాలెన్స్ ఉన్న ఖాతాలు మూసేయనున్నారు. ఇదే సమయంలో డీమ్యాట్ ఖాతాలు, లాకర్లు లేదా యాక్టివ్ స్టాండింగ్ సూచనలకు లింక్ చేసిన ఖాతాలు, 25యేళ్లలోపు స్టూడెంట్ ఖాతాలు, మైనర్ అకౌంట్లు, వివిధ పథకాలకు చెందిన ఖాతాలు, కోర్టు ఉత్తర్వులు, ఆదాయ పన్ను శాఖ, చట్టబద్ధమైన అధికారులు ఫ్రీజ్ చేసిన ఖాతాలకు మినహాయింపు ఉంటుంది. ఇన్‌యాక్టివ్‌గా ఉన్న ఖాతాలు కొనసాగాలంటే మే 31లోపు బ్యాంకు బ్రాంచులో కెవైసి డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. ఇన్‌యాక్టివ్ ఖాతాలు దుర్వినియోగం కాకుండా చూసేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు బ్యాంకు వెల్లడించింది.




## 219% పెరిగిన టాటామోటార్స్ లాభం

**ముంబై, మే 10:** టాటా మోటార్స్ నాలుగో త్రైమాసికంలో ఆదాయ వనరులు మూడురెట్లు పెరిగాయి. నాలుగో త్రైమాసికంలో వాయిదా వేసిన 9478 కోట్లతో పోలిస్తే మూడురెట్లు లాభాలు పెరిగాయి. ఆదాయవనరులు కూడా పెరిగాయి. నెక్సాన్ తయారీదారు నికరలాభం గత ఏడాదితో పోలిస్తే 219శాతం పెరిగి 17,529 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణుల అంచనాలను చూస్తే టాప్‌స్థాయిలో 1.21 లక్షల కోట్లు రాబడులు, లాభాల్లో అత్యంత కనిష్టంగా 6966.98 కోట్లుగా ఉంటాయని అంచనావేస్తే అంచనాలకు విరుద్ధంగా 17వేల కోట్లకుపైగా ఆర్జించింది. రాబడులు 13.5శాతం పెరిగి 1.2లక్షల కోట్లుగా ఉన్నాయి. మార్కెట్ అంచనాలు 1.21 లక్షల కోట్లుగానే ఉన్నాయి. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 32.8 శాతం పెరిగి 16,995 కోట్లుగా ఉన్నాయి. అంచనాలు 17,406.73 కోట్లు అనివేసినా స్వల్పంగా తగ్గాయి. ఇక వడ్డీ, తరుగుదల తీసివేయక ముందు 12.1శాతం మార్జిన్ నుంచి 14.2శాతంగా ఉంది. నికరలాభం కూడా 218.9శాతం పెరిగి 17,529 కోట్లుగా ఉంది. మార్కెట్ నిపుణులు మాత్రం 6966.98 కోట్లుగా అంచనా వేసారు. అంచనాలకు భిన్నంగా 17 వేల కోట్లకుపైగా లాభాలు నమోదయ్యాయి. నికరలాభాల్లో భారీ వృద్ధి నమోదు కావడంతో కంపెనీ బోర్డు డైరెక్టర్లు తుది డివిడెండ్‌ను సాధారణ రెండురూపాయల షేరుపై ఆరురూపాయలుడివిడెండ్ ప్రకటించారు. సాధారణ డివిడెండ్ మూడు రూపాయలు, ప్రత్యేకడివిడెండ్ రూ.మూడుగా ప్రకటించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.